ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

కర్నూలు fb.com/vaartha

Published from Kurnool, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

17-11-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 289 పేజీలు: 10+4 వెల: 8.00


ప్రభుత్వ ఉద్యోగాల్లో కోత తప్పదు: వివేక్ రామస్వామి

శిరోమణి అకాలీదళ్ చీఫ్ సుఖ్‌బీర్‌సింగ్ రాజీనామా 5లో

# మానవవనరులు పెరగాలి



శనివారం ఢిల్లీలో జరిగిన లీడర్‌షిప్ సమ్మిట్‌లో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు నాయుడు

## ఇంటికి కనీసం ఇద్దరు పిల్లలుండాలి..

## 'బ్రేక్ సైలెన్స్.. టాక్ ఎబౌట్ పాపులేషన్ మేనేజ్మెంట్' అనే నినాదం ఇస్తున్నా

## ఎన్డీయేతో ప్రయాణం సుదీర్ఘంగా సాగుతుంది

## ఢిల్లీలో సిఎం చంద్రబాబు

**విజయవాడ,నవంబరు 16,ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలో,రాష్ట్రంలో మానవనవరుల పునరుత్పాదన అధికం కావాల్సి ఉందని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు.ఇంటికి ఇద్దరు పిల్లలు తప్పని సరి అన్నారు.దేశరాజధాని ఢిల్లీలో జరుగుతున్న హిందూస్తాన్ టైమ్స్ లీడర్‌షిప్ సదస్సులో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ టెలికాం రంగంలో డీరెగ్యులేషన్ వల్ల పురోగతి ఉంటుందని రిపోర్ట్ ఇచ్చామని.. దాన్ని అమలు చేయడం వల్ల టెలికాం రంగం వృద్ధి చెందిందని తెలిపారు.దక్షిణాది జనాభా అంశంపై సీఎం మాట్లాడుతూ గతంలో నేను బ్రేక్ సైలెన్స్ టాక్ ఎబౌంట్ ఎయిడ్స్ అనే నినాదాన్ని ఇచ్చాను. ఇప్పుడు బ్రేక్ సైలెన్స్ టాక్ ఎబౌట్ పాపులేషన్ మేనేజ్మెంట్ అని పిలుపునిస్తున్నాను. ఇప్పుడు చైనా, జపాన్ సహా అనేక ప్రపంచ దేశాల్లో వయోధికులు ఎక్కువైపోయారు. ప్రస్తుతం దక్షిణాది రాష్ట్రాల్లో ఈ సమస్య ప్రారంభమైంది. ఫెర్టిలిటీ రేటు ఇక్కడ తగ్గిపోతోంది. సాధారణంగా ఇది 2.1కంటే ఎక్కువగా ఉంటే సమస్య ఉండదు. ప్రస్తుతం బోర్డర్ లైన్‌లో జననాల రేటు ఉంది. ఇది కాస్త తగ్గితే జపాన్, చైనా మాదిరి సమస్య మొదలవుతుంది. భారతదేశంలో 145 కోట్ల జనాభా ఉంది. పాపులేషన్ మేనేజ్మెంట్ చేస్తే ప్రపంచంలో మనల్ని కొట్టేవారే ఉండరు. మనం సరిగా ప్లాన్ చేస్తే 3040 కోట్ల మంది భారతీయులు ప్రపంచంలో అన్ని మూలలకు వెళ్లి పనులు చేస్తారు. భారతదేశానికి ఆదాయం తీసుకొస్తారు. బ్రిటీష్ వాళ్లు ఎలాగైతే భారత్‌కు వచ్చి పరిపాలించారో, మనం కూడా అలాగే ప్రపంచదేశాలకు వెళ్లి ఆ దేశాలను ఏలవచ్చు. ఒకప్పుడు ఇద్దరి కంటే ఎక్కువ మంది పిల్లలు ఉంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయకుండా నిబంధనలు పెట్టాను. ఇప్పుడు ఆ నిబంధన తొలగించాను. కనీసం ఇద్దరు పిల్లలు ఉంటే తప్ప పోటీకి అర్హత లేదని పెట్టాలి ఇప్పుడు అంటూ నవ్వుతూ చెప్పారు సీఎం. సోషల్ మీడియాలో వేధించే సైకోలను నియంత్రించాల్సిన అవసరం >>2



# రైతులకు మరిన్ని వ్యవసాయ కనెక్షన్లు

## మంత్రి గొట్టిపాటి రవికుమార్

**విజయవాడ, నవంబరు 16 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎన్డీయే అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో 40వేల విద్యుత్ కనెక్షన్లు ఇచ్చాం. శాసనసభ్యుల డిమాండ్ దృష్ట్యా మరిన్ని ఇస్తాం. ట్రాన్స్‌ఫార్మర్లు, మెటీరియల్‌కు టెండర్లు పిలిచాం. అవసరమైన చోట సబ్‌స్టేషన్లు నిర్మిస్తాం అని రాష్ట్ర విద్యుత్తుశాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ విద్యుత్ సుంకం బిల్లు-2024పై శాసనసభలో జరిగిన చర్చకు మంత్రి సమాధానమిచ్చారు. అనంతరం ఈ బిల్లును సబ ఆమోదించింది. అనంతరం మంత్రి రవికుమార్ అసెంబ్లీ మీడియా పాయింట్ దగ్గర మాట్లాడుతూ చంద్రబాబు 2019లో మిగులు విద్యుత్తుతో రాష్ట్రాన్ని జగన్‌కు అప్పగించారు. ఆ తర్వాత వైకాపా ప్రభుత్వం ఒక్క మెగావాట్ కూడా కొత్తగా ఉత్పత్తి చేయలేదు. ఆ ప్రభుత్వంపై నమ్మకం లేక పెట్టుబడిదారులంతా వెళ్లిపోయారు. ఒప్పందాలు రద్దు చేసుకోవాలంటూ వారిని మారణాయుధాలతో భయపెట్టారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. వ్యవసాయ విద్యుత్ స్తంభాల ఏర్పాటుకు అదనపు ఖర్చు కాకుండా చూస్తాం. ఫెర్రో ఎల్లాయిస్ పరిశ్రమకు రాయితీలిచ్చే అంశం పరిశీలనలో ఉంది. ఫైలు ముఖ్యమంత్రికి పంపాం అని మంత్రి వివరించారు. చర్చలో ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి మాట్లాడుతూ 2019లో జగన్ అధికారంలోకిరాగానే ప్రజల నడ్డివిరిచారు. అనేక సార్లు విద్యుత్‌ఛార్జీలు పెంచారు. అంతకు ముందు రూ.వెయ్యిబిల్లు చెల్లించేవారు >>2

# గరంగరంగా 'జీరో' అవర్



## ఎమ్మెల్యేల వ్యాఖ్యలు, విమర్శలతో వేడెక్కిన అసెంబ్లీ

## గత ప్రభుత్వంపై విరుచుకుపడిన పలువురు ఎమ్మెల్యేలు

## టిడ్కో ఇళ్లు శిథిలస్థితికి చేరాయని సభ్యుల విమర్శ



**విజయవాడ నవంబరు 16,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ అసెంబ్లీ సమావేశాలు శనివారం 5వ రోజు గరంగరంగానే సాగాయి.వివిధ బిల్లుపై చర్చలు, జీరో అవర్ తదితర సందర్భాల్లో ఎన్డీఏ కూటమి ఎంఎల్ఏలు గత ప్రభుత్వ విధానాలపై విరుచుకుని పడ్డారు. కొన్ని కీలక బిల్లులను ప్రభుత్వం ప్రవేశపెట్టింది. జీరో అవర్‌పై ఏపీ శాసనసభలో వాదోపవాదాలు జరిగాయి జీరో అవర్ డ్రైవర్ లేని కారులా తయారైందని తెదేపా ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. సమస్యలను మంత్రులెవరు రాసుకుంటున్నారో తెలియడం లేదని ఆరోపించారు. దీంతో సమస్యలను తాను రాసుకుంటున్నానని మంత్రి అచ్చెన్నాయుడు సమాధానమిచ్చారు. వాటిని పరిష్కరించిన తర్వాత సభ్యులకు సమాచారమిస్తామని చెప్పారు. మరోవైపు కూన రవి కుమార్ ఆఖరి వరుసలో కూర్చోవడం వల్ల ముందు జరిగేది తెలియడం లేదని స్పీకర్ అయ్యన్నపాత్రుడు చమక్కులు విసిరారు. సభ్యులు వివిధ అంశాలపై ప్రశ్నించేటప్పుడు సుదీర్ఘ ఉపన్యాసాలు అవసరం లేదని స్పీకరు చింతకాయల అయ్యన్న పాత్రుడు వ్యాఖ్యానించారు.సభలో జీరో అవర్‌పై సభ్యులు ప్రశ్నలేవదీసినప్పుడు స్పీకరు అయ్యన్నపాత్రుడు చాలా హుందాగా వ్యవహరించారు.సమావేశం ప్రారంభం కాగానే ఆయా నియోజకవర్గాల సమస్యలను జీరో అవర్‌లో ప్రస్తావిస్తే,వాటిని తెలుసుకుని మంత్రులు పరిష్కారానికి చర్యలు తీసుకుంటారని వెల్లడించారు. ఇటీవల మరణించిన మాజీ సభ్యులకు సంతాపం తెలిపారు. 2024-25 బడ్జెట్ డిమాండ్స్, గ్రాంట్స్‌పై మంత్రులు ఈరోజు వివరణ ఇచ్చారు.. ఆర్ అండ్ బి ఇండస్ట్రీస్, జల వనరులు, వ్యవసాయం, సివిల్ సప్లై, హౌసింగ్ శాఖల గ్రాంట్స్‌పై ఆయాశాఖల మంత్రులు వివరణ ఇచ్చారు. అనంతరం ప్రధానమంత్రి అవాస్ యోజన ద్వారా ఏపీ టిడ్కో ఆధ్వర్యంలో నిర్మించిన ఇళ్లపై సభలో చర్చ జరిగింది. మండపేట నియోజకవర్గాన్ని రాజమహేంద్రవరం కేంద్రంగా ఏర్పాటు అయిన తూర్పుగోదావరి జిల్లాలో విలీనం చేయాలని మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. శనివారం జీరో అవర్‌లో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో జిల్లాలు పునర్విభజన చేపట్టారన్నారు. అప్పట్లో మండపేటను అమలాపురం కేంద్రంగా ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఏర్పాటు చేశారన్నారు. దీంతో ప్రజలు దీనిపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేశారన్నారు. వైసీపీ, టీడీపీ, బీజేపీ, జనసేన, తదితర పార్టీలు కలిసి అమలాపురంలో విలీనాన్ని తీవ్రంగా వ్యతిరేకించారని చెప్పారు. తమను రాజమహేంద్రవరంలో విలీనం చేయాలంటూ పెద్ద ఎత్తున నిరసన ఆందోళనలు ఉద్యమాలు చేశారని అన్నారు. అప్పటి మండపేట వైసీపీ ఇంచార్జ్ స్వార్థంతో మండపేటను అమలాపురంలో కలిపారని ఆరోపించారు. అమలాపురంలో ఆయనకు ఆస్తులు ఉండడంతో ఈ నియోజకవర్గాన్ని ఆ జిల్లాలో విలీనం చేశారని విమర్శించారు. కాగా మండపేట నియోజవర్గం నుండి అమలాపురం వెళ్లాలంటే 70 కిలోమీటర్లు ప్రయాణం చేయాల్సి ఉంటుందన్నారు. రాజమహేంద్రవరం అయితే కేవలం 18 కిలోమీటర్లు చేరుకోవచ్చని తెలిపారు.జీవన >>2



# గుంతలులేని రోడ్లు సంక్రాంతికి రెడీ

## మంత్రి బిసి జనార్ధన రెడ్డి

**విజయవాడ,నవంబరు 16,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని ధ్వంసమైన రహదారులన్నింటికి సంబంధించి మరమ్మతులను త్వరితగతిన పూర్తి చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం నిధులు కేటాయిస్తోందని రాష్ట్ర రోడ్లు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి శాసనసభలో తెలిపారు. సీఎం చంద్రబాబు సూచనల మేరకు సంక్రాంతి నాటికి గుంతల రహిత రహదారులే లక్ష్యంగా మరమ్మతు పనులను వేగవంతం చేసేందుకు 3 జీవోలను సైతం విడుదల చేసినట్లు మంత్రి తెలిపారు. అదే సమయంలో వేగంగా రోడ్ల మరమ్మతులను పూర్తి చేయడానికి 7రోజుల వ్యవధిలో షార్ట్ టర్మ్ టెండర్లు కూడా ఆహ్వానిస్తోన్నట్లు ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. రాష్ట్రంలో రోడ్లను గుంతల రహిత రహదారులు మార్చడానికి, అదే విధంగా రాష్ట్ర హైవేలు, జిల్లా ప్రధాన రహదారుల వెంబడి పెరిగిన ముళ్ల కంపలను తొలగించడానికి మొత్తంగా రూ.210 కోట్లు ఇప్పటికే కేటాయించడం జరిగిందని మంత్రి తెలిపారు. దీనికి సంబంధించి ఇప్పటికే 1839పనులకు గానూ 198.84కోట్లు కేటాయించగా, >>2



# 3 దేశాల పర్యటనకు ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, నవంబరు 16:** మూడుదేశాల్లో ఐదు రోజుల పాటు వివిధ కార్యక్రమాలు,సదస్సుల్లో పాల్గొనేందుకు ప్రధాన మంత్రి నరేంద్రమోడీ శని వారం బయలుదేరి వెళ్లారు. నైజీరియా, బ్రెజిల్, గయానాల్లో మోడీ పర్యటనకు వెళుతున్న సంగతి తెలిసిందే. అలాగే బ్రెజిల్‌లో జరిగే జి20సదస్సులో కూడా ఆయన >>2

# ర్యాగింగ్‌కు బిటెక్ విద్యార్థి బలి

## పుట్టపర్తి సంస్కృతి ఇంజినీరింగ్ కాలేజీలో ఘటన

## చికిత్స పొందుతూ విద్యార్థి మృతి

## మృతదేహంతో హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ధర్నా



ప్రేమ సాయి (ఫైల్)

**హిందూపురం టౌన్, నవంబరు 16 ప్రభాతవార్త:** పుట్టపర్తిలోని సంస్కృతి ఇంజనీరింగ్ కాలేజీలో బీటెక్ సెకండియర్ చదువుతున్న ప్రేమ సాయి 20 ర్యాగింగ్ కు బలయ్యాడు ఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి హిందూపురం పట్టణానికి చెందిన ప్రేమ సాయి పుట్టపర్తి లోని సంస్కృతి ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ సెకండియర్ చదువుతున్నాడు ప్రేమ సాయికి కుడి చేతికి దెబ్బ తగిలింది ఈ క్రమంలో కళాశాలలో తోటి విద్యార్థులు ప్రేమ సాయిని హేళన చేసి మాట్లాడగా దానికి ప్రేమ సాయి ఇలా మాట్లాడకండి అంటూ వారించాడు ఆ విద్యార్థులు అలాగే హేళన చేసి మాట్లాడుతుండడంతో ప్రేమ సాయి ప్రిన్సిపల్కు ఫిర్యాదు చేశాడు ఈ క్రమంలో మాపై ప్రిన్సిపల్కు ఫిర్యాదు చేస్తావా అంటూ ముగ్గురు విద్యార్థులు ప్రేమ సాయిని కొట్టారు ఇరువురి మధ్య మరోసారి వాగ్వివాదం జరగడంతో రెండు రోజుల క్రితం ముగ్గురు విద్యార్థులు కలిసి ప్రేమ సాయిని దారుణంగా చితకబాదారు ఈ క్రమంలో ప్రిన్సిపాల్ కు వెళ్లి చెప్పగా నువ్వు హాస్టల్ కి వెళ్లి విశ్రాంతి తీసుకో అంటూ ప్రిన్సిపల్ సలహా ఇచ్చి పంపించేశాడు అయితే మూగదెబ్బలకు గురైన ప్రేమ సాయి నొప్పిని భరించలేక హిందూపురంలోని తల్లిదండ్రుల వద్దకు వచ్చేశాడు తల్లిదండ్రులు ఏమైందని ప్రేమ సాయిని ప్రశ్నించగా నాకు తలనొప్పిగా ఉందంటూ సమాధానం ఇచ్చాడు తల్లిదండ్రులు వెంటనే ఆసుపత్రికి తీసుకెళ్లగా వైద్యుడు దెబ్బలు తగిలాయి అంటూ చెప్పడంతో ప్రేమ సాయి అసలు విషయం బయటపెట్టాడు ఈ క్రమంలో చికిత్స పొందుతూ ప్రేమ సాయి మృతి శుక్రవారం మృతి చెందాడు అయితే విద్యార్థులు కొట్టిన దెబ్బలకే తమ కుమారుడు మృతి చెందాడు అని విద్యార్థి తల్లిదండ్రులు బంధువులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ శనివారం మృతదేహంతో హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రిలో ధర్నా నిర్వహించారు అనంతరం ప్రేమ సాయి తల్లిదండ్రులు ఆసుపత్రి వద్ద మీడియాతో మాట్లాడుతూ కళాశాల యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగానే కళా శాలలో గొడవ జరిగిందని వారు ఆపి ఉంటే పరిస్థితి ఇంతవరకు వచ్చేది కాదని మా కుమారుడి మృతికి కళాశాల యజమాన్యం పూర్తి బాధ్యత వహించాలని ఆరోపిస్తూ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండాలి అంటే కళాశాలపై వెంటనే సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ఉపాధ్యక్షుడు బాబావలి ఆధ్వర్యంలో ఆసుపత్రి వద్ద మృతదేహంతో ధర్నా నిర్వహించారు.

# వైఎస్సార్సీ రాష్ట్ర కోఆర్డినేటర్‌గా సజ్జల



**విజయవాడ,నవంబరు 16,ప్రభాతవార్తప్రతినిధి:** వైకాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్ గా సజ్జల రామకృష్ణారెడ్డిని నియమించారు. ఈ మేరకు జగన్ ఆదేశాలతో పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి ప్రకటన వెలువడింది. సజ్జల గత ప్రభుత్వంలో ప్రభుత్వ సలహా దారుగా వ్యవహరించారు.దాదాపు జగన్ తర్వాత పార్టీపై పట్టు ఉన్న నేతగా గుర్తిం పులోకి వచ్చారు.పార్టీ,ప్రభుత్వం తీసుక్నా వివాదాస్పద నిర్ణయాల వెనుక ఆయన ఉన్నారనే విమర్శలు ఎదుర్కొన్నారు. ఈ నేప థ్యంలో సార్వత్రిక ఎన్నికల్లో ఓటమి అనంతరం, వైకాంగ్రెస్ పార్టీ అధినేత జగన్ >>2

# తమిళనటి కస్తూరి అరెస్టు

## గచ్చిబౌలిలో అజ్ఞాతంలో ఉండగా నిర్బంధించిన చెన్నై పోలీసులు



**హైదరాబాద్, నవం బరు 16, ప్రభాతవార్త:** తెలుగుజాతి మహిళలపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసి, పోలీసు కేసుల్లో ఇరుక్కుని వారం రోజులుగా తప్పించుకు తిరుగుతున్న తమిళనటి కస్తూరి ఎట్టకేలకు అరెస్టయ్యింది. హైదరాబాద్‌లో ఆమెను శనివారం రాత్రి చెన్నై పోలీ సులు అరెస్టు చేశారు. గచ్చిబౌలిలో తన స్నేహితుల ఇంట్లో రహస్యంగా వుంటున్న ఆమె గురించి పక్కా సమాచారం అందుకున్న చెన్నై >>2



శనివారం హైదరాబాద్‌లోని ఎఐజి ఆసుపత్రిలో రామ్మూర్తి నాయుడు భౌతిక కాయం వద్ద నివాళులర్పిస్తున్న సిఎం చంద్రబాబు, ఎన్వీ రమణ తదితరులు

# సిఎం చంద్రబాబు సోదరుడు రామ్మూర్తి నాయుడు కన్నుమూత

## మహారాష్ట్ర పర్యటన రద్దు చేసుకొని హైదరాబాద్ వచ్చిన చంద్రబాబు

## ఆసుపత్రికి వచ్చి నివాళులర్పించిన చంద్రబాబు, మాజీ సిజెఐ ఎన్‌వి రమణ, బాలకృష్ణ, లోకేష్, రోహిత్ ప్రభృతులు

## నేడు నారావారిపల్లెలో రామ్మూర్తి అంత్యక్రియలు

**హైదరాబాద్ (గచ్చిబౌలి), నవంబరు 16 ప్రభాతవార్త:** ఎపి సిఎం నారా చంద్రబాబు నాయుడు సోదరుడు నారా రామ్మూర్తి నాయుడు అనారోగ్యంతో కన్నుమూశారు. గతకొంత కాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న రామ్మూర్తి నాయుడు ఈనెల 14వ తేదీన గుండెపోటుతో గచ్చిబౌలిలోని ఎఐజి ఆసుపత్రిలో చేరారు. ఆసుపత్రిలో వెంటిలేటర్ మీద ఉండి చికిత్స పొందుతున్న రామ్మూర్తి నాయుడుకు శనివారం ఉదయం తీవ్రస్థాయిలో గుండెపోటు రాగా, ఆయన్ను కాపాడేందుకు ఆసుపత్రి డాక్టర్లు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. శనివారం మధ్యాహ్నం 12.45 గంటల ప్రాంతంలో రామ్మూర్తి నాయుడు తుదిశ్వాస విడిచారు. తమ్ముడి మరణవార్త తెలిసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఢిల్లీ నుంచి నగరానికి చేరుకొని,నేరుగా సాయంత్రం ఎఐజి >>2

# వెంకన్న ఆస్తుల పరిరక్షణ కీలకం

## తొలి సమావేశంలోనే చర్చించి నిర్ణయం తీసుకునే దిశగా కార్యాచరణ



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ప్రపంచంలోనే అత్యంత సంపన్నవంతమైన దేవుడిగా ఖ్యాతిచెంది 5,100కోట్ల రూపాయలు వార్షిక బడ్జెట్ రూపొందించుకున్న హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మకర్తలమండలి దేవుని ఆస్తుల పరిరక్షణకు తొలి ప్రాధాన్యతగా అడుగులు వేయనున్నట్లు తెలుస్తోంది. ఇందుకోసం దేశ వ్యాప్తంగా ఏడుకొండల వేంకటేశ్వరస్వామికి భక్తులు తమ మొక్కుబడుల్లో భాగంగా కానుకల రూపంలో విరాళంగా ఇచ్చిన ఆస్తులతోబాటు టిటిడి పరిధిలో ఉన్న ఆస్తులు ఎక్కడెక్కడ ఉన్నాయి, ప్రస్తుతం వాటి పరిస్థితి అనే కోణంలో నూతన ధర్మకర్తలమండలి ఆరా తీయనుంది. ఈ ఆస్తులు ఏమేరకు ఉన్నాయనే దానిపై దృష్టి సారించనున్నారు. ఇప్పటికే తిరుమల తిరుపతి దేవస్థానంకు సంబంధించి వడ్డీకాసులవేంకటేశ్వరస్వామికి చెందిన ఆస్తులు అన్యాక్రాంతమైన స్థలాల్లో భవనాలు నిర్మించుకున్న వాటిని, రిజిస్ట్రేషన్ చేయించుకున్న వాటిపై ప్రత్యేక నివేదిక తయారుచేయనున్నారు. దేశంలోని అనేక రాష్ట్రాల్లో 90వేలకోట్ల రూపాయలపైగా 960కిపైగా ఆస్తులు ఉన్నాయి. ఇందులో స్థిరాస్తులు (భూములు)7,123 ఎకరాలు ఉన్నాయి. 18టన్నుల బంగారు ఆభరణాలు ఉన్నట్లు టిటిడి గణాంకాలు. కాశ్మీరీ నుంచి కన్యాకుమారి వరకు అనేక రాష్ట్రాల్లో భక్తులు తమ కాను కలుగా శ్రీవారికి ఆస్తులను రాసిచ్చారు. ఆంధ్రప్రదేశ్,తెలంగాణా, తమిళనాడు, కర్నాటక, కేరళ, మహారాష్ట్ర,ఒరిస్సా ఇలా పలు ప్రాంతాల్లో వెంకన్న ఆస్తులు కలిగివున్నాడు. ఆపదమొక్కులవాడు,అనాధరక్షకుడు, తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం నిత్యం దేశవిదేశాల నుంచి వస్తున్న భక్తులు లక్షమంది వరకు ఉంటుండగా కానుకల రూపంలో హుండీకి సమర్పిస్తున్న ఆదాయం సరాసరి 4కోట్ల రూపాయల వరకు చేకూరుతోంది.దేవదేవుడు కొలువైన కొండ క్రింద తిరుపతి నగరంలోనూ టిటిడి ఆస్తులు ఎక్కువగానే ఉన్నాయి. ఈ ఆస్తుల్లో కరకంబాడి మార్గంలోని ఉపాధ్యాయనగర్, గ్రాండ్‌వరల్డ్ పరిసరాల్లో, రేణిగుంట మార్గంలో కొరమేనుగుంట, ఆటోనగర్ పరిసరాల్లో 322 ఎకరాల వరకు స్థలాలు, టిటిడి పేరు చెబితేనే గుర్తుకు వచ్చే తిరుపతిలోనికేశవాయనగుంట, బైరాగిపట్టెడ,రైల్వేకాలనీ, అలిపిరి మార్గం, ఎంఆర్‌పల్లి, ఉల్లిపట్టెడ వంటి చోట్ల ఇలా ఉన్న స్థలాలు టిటిడివన్నట్లు సర్వే నంబర్లతో సహా టిటిడి ఎస్టేట్ విభాగం జిల్లాలోని సబ్ రిజిస్ట్రేషన్‌శాఖ కార్యాలయాల అధికారులకు మూడేళ్ల క్రిందటే నివేదికలు ఇచ్చారు. ఈ స్థలాలు అధికశాతం టిటిడివి కావడంతో వాటిని నిషేధిత జాబితాలో పొందుపర్చాలని రిజిస్ట్రేషన్ శాఖకు జాబితా అందించారు. ఇప్పటికే ఆయా ప్రాంతాల్లో చాలావరకు పలువురు ఇళ్ళు, అపార్టుమెంట్లు నిర్మించుకుని కాపురాలు ఉంటున్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు దేవాదాయశాఖకు చెందిన భూములను నిషేధిత జాబితాలో పొందుపర్చాలి. ఈ నిబంధన అనుసరించి ఆయా సర్వేనంబర్లను జాబితాలో పొందుపరచడం జరిగింది. కాగా దేవునికి సంబంధించి ఉన్న ఈ ఆస్తులను పూర్తిగా పరిరక్షించే విషయంలో జియోఫెన్సింగ్ కూడా చేపట్టినా పూర్తిస్థాయిలో జరగలేదనేది సమాచారం. 1974వ సంవత్సరం నుంచి 2014 సంవత్సరం మధ్య కాలంలో ఆయా సంవత్సరాల్లో అధికారంలో ఉన్న పలు రాష్ట్ర ప్రభుత్వాల హయాంలో టిటిడి దేశవ్యాప్తంగా 113 ఆస్తులను వదులుకున్నట్లు కూడా గతంలోనే గుర్తించారు. ప్రస్తుత టిటిడి నూతన బోర్డులో అవగాహన ఉన్న బోర్డు సభ్యులు కూడా ఉండటంతో దేవుని ఆస్తుల పరిరక్షణపై తొలి సమావేశంలో కీలక నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం.



శనివారం న్యూఢిల్లీలో హిందుస్థాన్ టైమ్స్‌లీడర్‌షిప్ సమ్మిట్‌కు హాజరైన ప్రధాని మోడీ

# గరంగరంగా 'జీరో' అవర్

>> సరళి, సాంస్కృతిక సామాజిక చారిత్రక సంబంధాలన్నీ రాజమహేంద్రవరం తోనే మండపేటకు ముడిపడి ఉన్నాయన్నారు. విద్యా, వైద్య ,ఆరోగ్య, వాణిజ్య అవసరాల కోసం అనునిత్యం మండపేట నియోజవర్గ ప్రజలు రాజమహేంద్రవరం వెళ్లి వస్తూ ఉంటారన్నారు. ఈ నేపథ్యంలో రాజమహేంద్రవరం కేంద్రంగా ఉన్న తూర్పుగోదావరి జిల్లాలో మండపేట నియోజకవర్గాన్ని విలీనం చేయాలని కోరారు. ప్రశ్నోత్తరాల్లో భాగంగా ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు మాట్లాడుతూ మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. 43 మంది జగన్ ప్రభుత్వంలో ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. పనులు చేసి డబ్బులు రాక పోతే అప్పులు చేసి, బ్యాంక్‌లు అప్పులు ఇవ్వక చనిపోయారన్నారు. ఈ భూమి మీద జగన్ అనే వ్యక్తి ఉన్నత కాలం ఈ రాష్ట్రం సర్వనాశనం అవుతుందంటూ వ్యాఖ్యలు చేశారు. 1983 నుండి నేను కాంట్రాక్టు చేస్తున్నాను. ఇంత దుర్మార్గమైన, రాక్షస రాష్ట్ర ప్రభుత్వం దగ్గర, జగన్ ప్రభుత్వం దగ్గర చేయలేదు. జగన్ పెట్టిన బాధలకు నేను అయితే 10 సార్లు సూసైడ్ చేసుకోవాలి. ఐదు సార్లు హార్ట్ ఎటాక్ వచ్చి బ్రతికిన వ్యక్తిని. ఈ జగన్ మోహన్ రెడ్డి ఎప్పుడు అసెంబ్లీకి వస్తాడా అని ఎదురు చూస్తున్న పిలిపించండి. 201924 వరకు రాక్షస పాలన జరిగింద్ధి అంటూ విష్ణుకుమార్ రాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. టిడ్కో హౌసింగ్‌పై లఘు చర్చను విష్ణుకుమార్ రాజు ప్రారంభించారు. జగన్ చేసిన దోపిడీకి సంబంధించిన అంశంపై.. వైసీపీ నేతలు తాను చెప్పేది వింటే సిగ్గుతో చస్తారన్నారు. ప్రధాని ప్రతి ఇంటికి లక్షన్నర సబ్సిడీ ఇస్తాము అని చెప్పాక.. ఏపీకి 7 లక్షల 1 వెయ్యి 400 ఇళ్లను కేంద్రం కేటాయించిందని తెలిపారు. 5లక్షలు ఇళ్లకు అడ్మినిస్ట్రేటివ్ సాంక్షన్ ఇవ్వడంతోపాటుప్రభుత్వం లక్షన్నర్ సబ్సిడీ ఇచ్చి టీడ్కో ద్వారా చేశారన్నారు. 5 లక్షలు ఇళ్లలో 4లక్షల 54 వేల 706 ఇల్లకు టెండర్‌లు పిలిచారన్నారు. 3 లక్షలు 13 వేలు ఇళ్ల గ్రాంట్ అయితే నా ఎస్సీలు, బీసీలు అని చెప్పిన జగన్ అధికారంలోకి వచ్చాక 2 లక్షల 38 వేల 360 ఇళ్ల క్యాన్సిల్‌చేశారని మండిపడ్డారు. ప్రభుత్వ మారాక కాంట్రాక్టర్‌లకు పేమెంట్‌లు ఆపేశారని విష్ణుకుమార్ రాజు సభలో పేర్కొన్నారు.

# గుంతలులేని రోడ్లు సంక్రాంతికి రెడీ

>> మిగిలిన రూ.11.16 కోట్లకు సంబంధించిన పనుల ప్రతిపాదనలు మరో దశలో కేటాయించనున్నారు. ఈ రూ. 198.84 కోట్లలో రాష్ట్ర హైవే పనులకు సంబంధించి రూ. 50.46 కోట్లు, జిల్లా ప్రధాన రహదారులకు సంబంధించి రూ.148.38 కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. మొత్తం 1839 పనుల్లో 687 మైనర్ మరమ్మతులు, 473 తీవ్రమైన గుంతలు, 679 ముళ్ల కంచెలకు సంబంధించిన పనులు ఉన్నాయన్నారు. ఈ పనులను 3 దశలలో చేపట్టడానికి ఇప్పటికే ప్రతిపాదించడం జరిగిందన్నారు. అలాగే జిల్లా ప్రధాన రహదారులు, మరియు రాష్ట్రహైవేలకు డిజాస్టర్ మేనేజ్ మెంట్ కింద రూ.140 కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. ఇందులో జిల్లా ప్రధాన రహదారులకు సంబంధించి 1766 కి.మీ గానూ 350 పనుల కోసం రూ.92.75 కోట్లు, రాష్ట్ర హైవేలకు సంబంధించి 796 కి.మీ గానూ 128 పనుల కోసం రూ. 47.25 కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. ఆగష్టు - సెప్టెంబర్ నెలల్లో వర్షాలు, వరదలవల్ల తీవ్రంగా ధ్వంసమైన రాష్ట్ర హైవేల్లో సీడీ వర్క్‌లు మరియు జిల్లా ప్రధాన రహదారులను శాశ్వత ప్రాతిపదికన తిరిగి పునర్ నిర్మించడానికి డిజాస్టర్ మేనేజ్ మెంట్ కింద రూ. 220.41 కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. ఇందులో రాష్ట్ర హైవేలకు సంబంధించి రూ. 102.30 కోట్లతో 75 పనులను జిల్లా ప్రధాన రోడ్లకు సంబంధించి 118.10కోట్లతో 145 పనులను చేపట్టనున్నట్లు తెలిపారు. అలాగే ఇప్పటికే ప్రభుత్వం కేటాయించిన రూ. 290 కోట్లలో.. మంజూరైన రూ.283 కోట్లతో ప్రస్తుతం 1650 పనులను ప్రారంభించగా, దానిలో దాదాపుగా 700కి.మీ మరమ్మతులు పూర్తి చేశామన్నారు.


THE GOVERNMENT OF BODOLAND
Results of 16/11/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:20
1st Prize Rs.100000/- 610700
2nd Prize Rs.7000/- 04031
3rd Prize Rs.3500/-
13182 14575 16548 29716 53416
57871 75121 80663 80704 92013
4th Prize Rs.200/-
0431 0620 2690 2957 3179
5326 6041 6557 6916 7935
5th Prize Rs.100/-
0980 1432 2331 3868 7267
7523 7997 8480 9710 9950
6th Prize Rs.50/-
0069 1674 3021 5088 6868 8062
0228 1780 3149 5134 6875 8064
0233 1800 3381 5195 6904 8205
0325 1927 3618 5290 6977 8239
0350 2004 3884 5550 7137 8382
0366 2093 4030 5823 7167 8400
0613 2099 4085 5842 7189 8447
0661 2448 4115 6005 7290 8562
0753 2531 4151 6074 7361 8826
0871 2551 4401 6116 7414 8962
0924 2572 4438 6282 7499 8969
1197 2669 4468 6391 7537 9034
1209 2674 4705 6424 7550 9200
1451 2741 4845 6468 7847 9814
1538 2748 4878 6632 7875 9845
1581 2853 4912 6796 7885
1652 2904 4969 6826 7953

SINGAM SERIES Dr No:20
1st Prize Rs.100000/- 291252
2nd Prize Rs.7000/- 51817
3rd Prize Rs.3500/-
03258 07188 17442 17802 20863
28809 32295 45601 51138 90940
4th Prize Rs.200/-
1163 3111 3279 3537 4504
4793 6995 7154 7862 9534
5th Prize Rs.100/-
1672 5010 6060 8423 8793
8897 9090 9429 9628 9693
6th Prize Rs.50/-
0228 1213 3081 4595 6215 8266
0584 1221 3135 4669 6247 8299
0613 1249 3215 5013 6313 8369
0711 1392 3238 5043 6604 8377
0732 1686 3247 5080 6693 8398
0772 1842 3281 5132 6811 8458
0798 2104 3371 5256 6843 8661
0938 2135 3507 5282 6951 9211
0976 2673 3555 5292 7100 9247
1012 2692 3629 5313 7335 9366
1047 2701 3656 5336 7443 9588
1051 2702 3958 5459 7450 9711
1095 2725 4097 5538 7511 9857
1141 2787 4309 5550 7533 9975
1164 2798 4365 5820 7800 9983
1181 2799 4433 6117 7825
1184 2908 4524 6138 8172

KUIL SERIES Dr No:20
1st Prize Rs.100000/- 831095
2nd Prize Rs.7000/- 43848
3rd Prize Rs.3500/-
17570 18342 19500 32764 38502
39456 59816 68866 82292 92147
4th Prize Rs.200/-
0174 0395 2784 4648 4711
6312 7551 8316 8430 9465

ROSA SERIES Dr No:20
1st Prize Rs.100000/- 972249
2nd Prize Rs.7000/- 28195
3rd Prize Rs.3500/-
14453 15894 17502 29935 33667
35806 42896 68221 80778 90979
4th Prize Rs.200/-
0392 1077 1599 2018 2309
3909 4568 6272 6905 9396

DEAR SERIES Dr No:20
1st Prize Rs.100000/- 335180
2nd Prize Rs.7000/- 72677

THANGAM SERIES Dr No:20
1st Prize Rs.100000/- 644577
2nd Prize Rs.7000/- 03367

THE GOVERNMENT OF BODOLAND
Results of 16/11/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:20
1st Prize Rs.100000/- 382938
2nd Prize Rs.7000/- 12287
3rd Prize Rs.3500/-
07183 09996 12278 12555 28772
34507 38574 55161 60989 61472
4th Prize Rs.200/-
1324 3029 3080 3397 4144
5134 6109 6936 7983 8465
5th Prize Rs.100/-
1509 2148 3387 4779 6017
6412 7464 8071 8098 9457
6th Prize Rs.50/-
0008 1869 3498 5597 7033 8282
0314 2054 3547 5869 7055 8331
0323 2129 3556 6046 7075 8345
0350 2134 3693 6128 7209 8451
0384 2428 3715 6136 7378 8468
0463 2572 3833 6167 7442 8505
0832 2599 3915 6192 7450 8565
0860 2607 4101 6224 7460 8624
0983 2676 4130 6331 7491 8627
1075 2754 4133 6456 7556 9083
1163 2794 4166 6512 7593 9196
1198 2913 4169 6774 7640 9429
1403 2977 4648 6836 7642 9520
1562 3179 5126 6885 7732 9553
1723 3182 5301 6947 8073 9919
1726 3218 5422 6961 8178
1727 3303 5453 7015 8189

NALLANERAM SERIES Dr No:20
1st Prize Rs.100000/- 955192
2nd Prize Rs.7000/- 15173
3rd Prize Rs.3500/-
07064 12433 14929 37096 40363
77131 78516 85148 85376 92268
4th Prize Rs.200/-
0512 0711 1282 5204 6832
6977 7260 7370 8028 8526
5th Prize Rs.100/-
0412 1339 1363 3085 4860
5159 5190 5615 9165 9738
6th Prize Rs.50/-
0031 1522 3264 4335 6762 8230
0178 1547 3280 4347 6776 8347
0221 1551 3438 4395 6792 8588
0322 1769 3456 4579 6801 8758
0393 1813 3475 4599 7008 8886
0534 1847 3511 5024 7310 8911
0601 2021 3592 5083 7444 9012
0637 2126 3595 5147 7515 9056
0665 2150 3645 5196 7553 9142
0762 2162 3740 5206 7608 9150
0815 2297 3761 5422 7633 9161
0985 2412 3800 5588 7657 9336
1093 2610 3842 5798 7731 9538
1164 3025 3855 6038 8087 9737
1196 3074 3896 6043 8091 9861
1433 3124 4135 6265 8145
1494 3127 4266 6552 8160

KUMARAN SERIES Dr No:20
1st Prize Rs.100000/- 265920
2nd Prize Rs.7000/- 53744
3rd Prize Rs.3500/-
01544 06261 09361 22632 41194
51488 51688 60626 61165 64231
4th Prize Rs.200/-
0865 1289 3553 4651 6267
7285 7380 7609 7621 9605

VISHNU SERIES Dr No:20
1st Prize Rs.100000/- 147725
2nd Prize Rs.7000/- 43225
3rd Prize Rs.3500/-
06959 08668 17939 31883 41198
48838 51424 67950 75573 78565
4th Prize Rs.200/-
1443 2052 2194 3084 3333
3984 5003 5229 7384 9809

SWARNALAXMI SERIES Dr No:20
1st Prize Rs.100000/- 735631
2nd Prize Rs.7000/- 46132

LION SERIES Dr No:20
1st Prize Rs.100000/- 434530
2nd Prize Rs.7000/- 56474


# మానవవనరులు పెరగాలి

>> ఎంతైనా ఉందన్నారు. వాట్సాప్ గవర్నెన్స్ అనే విధానాన్ని తీసు కొస్తున్నామని దేశంలోనే ఇది తొలిసారిగా అమలు చేస్తున్నామన్నారు. తద్వారా ప్రజా సేవలను చివరి వ్యక్తి వరకు అందించాలన్నది తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ యుగంలో సమాచారమే ఓ పెద్ద నిధి అని అన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డీప్ టెక్నాలజీలను ఉపయోగించి అన్ని రంగాల్లో పరిష్కారాలు వెతకొచ్చని తెలిపారు. ఒక స్మార్ట్ ఫోన్ చేతిలో ఉంటే ప్రపంచంలో ఏ మూల ఉన్నా మన పనులు చేసుకుంటూ పోవచ్చు అని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. .పెద్ద ఎత్తున ఉపాధి, ఉద్యోగ కల్పన జరగాలని. మానవ వనరుల అభివృద్ధి, నైపుణ్యాల అభివృద్ధి జరగాలన్నారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని 1వ తరగతి నుంచే ప్రణాళికను సిద్ధం చేసుకోవాలన్నారు. నీటికి భద్రత సృష్టించుకోవాల న్నారు. బీజేపీకి వాజ్ పేయి పునాదులు వేస్తే, నరేంద్రమోడి బలోపేతం చేశారన్నారు. మోడీ నేతృత్వంలో దేశం ఆర్థికంగా బలంగా తయారవుతుందన్నారు. రానున్న రోజుల్లో ప్రపంచంలో భారతదేశం రెండు, మూడు స్థానాల్లో ఉంటుందన్నారు. నరేంద్రమోడి మా లీడర్, ఆయన ఆధ్వర్యంలో ముందుకు వెళ్తాం. హర్యానా సీఎం ప్రమాణస్వీకారం చేసిన తర్వాత ప్రధాని ఆధ్వర్యంలో ఎన్డీయే కూటమి సీఎంల సమావేశం జరిగింది. నాలుగు గంటల పాటు జరిగిన సమావేశంలో 2029 ఎన్నికలకు ఏ విధంగా సమాయత్తం అవ్వాలనే విషయంపై మోడి అందరి అభిప్రాయాలు తీసుకున్నారు. ఏపీలో కూడా 2029 ఎన్నికలకు ఇప్పటి నుంచే సమాయత్తం అవుతున్నాం. ఆంధ్రప్రదేశ్‌లో గత ప్రభుత్వ పాలన పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత, అసంతృప్తి వచ్చింది. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకుండా పవన్ కళ్యాణ్ మూడు పార్టీలను కలిపారు. దాని ఫలితం ఇప్పుడు చూశాం. ఆంధ్రప్రదేశ్ ఫలితాలు ఏకపక్షంగా వీస్తాయని మేము ముందుగానే ఊహించాం. జాతీయ స్థాయిలో కూడా బీజేపీకి పూర్తి మెజారిటీ వస్తుందని అనుకున్నాం. కూటమిలో ఎటువంటి సమస్యలు లేవు, అందరం కలిసికట్టుగా ముందుకు సాగుతాం. మా కూటమి దీర్ఘకాలం కొనసాగుతుంద్ధి అని స్పష్టం చేశారు. ఏపీలో కూడా 2029 ఎన్నికలకు ఇప్పటి నుంచే సమాయత్తం అవుతున్నామని చంద్రబాబు చెప్పుకొచ్చారు. ఆంధ్రప్రదేశ్‌లో గత ప్రభుత్వ పాలన పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత, అసంతృప్తి వచ్చిందని వివరించారు. ప్రభుత్వ వ్యతిరేకఓటు చీలకుండా పవన్ కళ్యాణ్ మూడు పార్టీలను కలిపారన్నారు. దాని ఫలితమే కూటమి ప్రభుత్వం ఏర్పాటు అని చెప్పారు.

# రామ్మూర్తి నాయుడు కన్నుమూత

>> ఆసుపత్రికి వచ్చారు. రామ్మూర్తి నాయుడుకు భార్య ఇందిర, కుమారులు నారా రోహిత్, నారా గిరీష్‌లు ఉన్నారు. నారా రోహిత్ తెలుగు సినీ పరిశ్రమలో ప్రముఖ హీరోగా కొనసాగుతున్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తమ్ముడైన నారా రామ్మూర్తి నాయుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో టిడిపి అభ్యర్థిగా పోటీ చేసి 1994 నుంచి 1999 వరకు చంద్రగిరి ఎమ్మెల్యేగా పనిచేశారు. గతకొన్ని సంవత్సరాలుగా శ్వాసకోశ సమస్యలతో రామ్మూర్తి నాయుడు ఇబ్బందులు పడుతున్నారు. గతంలో పలుమార్లు ఆసుపత్రిలో చేరి వెంటిలేటర్ సపోర్టుతో చికిత్స తీసుకున్నారు. అనారోగ్య సమస్యలతో రాజకీయాలకు సైతం దూరంగా ఉన్న రామ్మూర్తి నాయుడుకు ఈనెల 14వ తేదీన గుండెపోటు రావడంతో కుటుంబసభ్యులు గచ్చిబౌలి ఏఐజీ ఆసుపత్రికి తరలించారు. శనివారం ఉదయంనుంచే రామ్మూర్తి నాయుడు పరిస్థితి విషమంగా ఉండగా, కుటుంబ సభ్యులు ఆసుపత్రికి చేరుకున్నారు. చివరికి డాక్టర్లు మధ్యాహ్నం ఆయన మృతిచెందినట్లు ప్రకటించారు. రామ్మూర్తి నాయుడు మరణవార్త తెలిసి ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేష్, రామ్మూర్తి నాయుడు కుమారుడు, సినీహీరో నారా రోహిత్‌లు ఆసుపత్రికి చేరుకొని డాక్టర్లతో సమావేశమయ్యారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న సిఎం నారా చంద్రబాబు నాయుడు తన తమ్ముడి మరణవార్త తెలుసుకొని మహారాష్ట్ర ఎన్నికల పర్యటనను రద్దు చేసుకొని హుటాహుటిన నగరానికి చేరుకున్నారు. శనివారం సాయంత్రం నేరుగా ఏఐజీ ఆసుపత్రికి వచ్చిన చంద్రబాబు నాయుడు తన తమ్ముడికి నివాళులర్పించారు. రామ్మూర్తి నాయుడు భౌతికఖాయాన్ని తమ సొంతగ్రామం నారావారిపల్లెకు తరలించేందుకు ఏర్పాట్లు చేపట్టారు. రామ్మూర్తి నాయుడు అంత్యక్రియలు ఆదివారం నారావారిపల్లెలో నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు ప్రకటించారు. ఏఐజీ ఆసుపత్రికి వచ్చిన వారిలో మాజీ సిజెఐ ఎన్వి రమణ, సినీనటుడు, ఎమ్మెల్యే బాలక్రిష్ణ, తెలంగాణ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుల తోపాటు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు ఉన్నారు.

**పరిపూర్ణ మనస్సుతో ప్రజలకు సేవ చేసిన నాయకుడు : చంద్రబాబు నాయుడు:** తమ సోదరుడి మృతి తమ కుటుంబంలో విషాదాన్ని నింపిందని, రామ్మూర్తి నాయుడు ఆత్మకు శాంతి కలుగాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన బాధను సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు. రామ్మూర్తి నాయుడు ప్రజా జీవితంలో పరిపూర్ణ మనస్సుతో సేవలు అందించాడని అన్నారు. మాజీ ఎమ్మెల్యే రామ్మూర్తి నాయుడు మృతిపై తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రామ్మూర్తి నాయుడు కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుడిని కోరుకుంటున్నట్లు తెలిపారు. తన చిన్నాన్న మృతి తీవ్ర విషాదాన్ని నింపిందని, రామ్మూర్తి నాయుడుతో తన చిన్ననాటి విషయాలను గుర్తు చేసుకుంటూ మంత్రి నారా లోకేష్ సంతాపం తెలిపారు. దుఖంలో ఉన్న తన చిన్నమ్మ, సోదరులు ధైర్యంగా ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

## మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి సంతాపం

**విజయవాడ,నవంబరు 16 ప్రభాతవార్త ప్రతినిధి:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోదరుడు, మాజీ ఎమ్మెల్యే నారా రామ్మూర్తి నాయుడు మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి. నారా రామ్మూర్తినాయుడు మృతి ఆయన కుటుంబంతో పాటు, చంద్రగిరి నియోజకవర్గ ప్రజలకు ,తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు తీరని లోటని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు మరో ధైర్యం ఇవ్వాలని దేవుని ప్రార్థిస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు.

## మంత్రి కందుల దుర్గేష్ సంతాపం

మాజీ ఎమ్మెల్యే నారా రామ్మూర్తి నాయుడు మరణంపై రాష్ట్ర పర్యాటక , సాంస్కృతిక సిని మాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్.తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసారు. రామ్మూర్తి నాయుడు మృతి బాధాకరమన్నారు. పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని మంత్రి పేర్కొన్నారు.

# కస్తూరి అరెస్టు

>> క్రైం బ్రాంచ్ పోలీసులు అరెస్టుచేసి చెన్నైకి తరలించారు. వివరాలు ఇలావున్నాయి. తెలుగు జాతి మహిళలు 300 సంవత్సరాల క్రితం తమిళనాడులో అంతఃపురంలో రాణుల వద్ద చెలికత్తెలుగా పనిచేసేందుకు వచ్చి అక్కడే స్థిరపడి, ఇప్పుడు తమిళనాడు తమదని అంటున్నారని కొన్ని రోజుల క్రితం కస్తూరి చెన్నైలో వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం తెలిసిందే. ఈ వ్యాఖ్యలు అటు తమిళనాడు ఇటు తెలుగు రాష్ట్రాల్లో దుమారం రేపాయి. దీనిపై భగ్గుమన్న తెలుగువారు, తెలుగు భాషాభిమానులు కస్తూరిపై అటు తమిళనాడు ఇటు ఎపిలో పలుచోట్ల పోలీసులకు ఫిర్యాదులు చేయడంతో కొన్నిచోట్ల కేసులు నమోదయ్యాయి. అయితే దీనిపై కస్తూరి క్షమాపణలు చెప్పినా వివాదం సద్దుమణగలేదు. ఆమెపై ఆందోళనకారుల కోపం చల్లారలేదు. దీంతో ఆమె తనపై నమోదైన కేసుల్లో ముందస్తు బెయిల్ ఇవ్వాలని మధురై కోర్టులో పిటిషన్ దాఖలు చేయగా కోర్టు దీనిని తిరస్కరించింది. దీని తరువాత కస్తూరి పోలీసుల అరెస్టు నుంచి తప్పించుకునేందుకు అజ్ఞాతంలో వెళ్లింది. ఇదే సమయంలో ఆమెను అరెస్టు చేసేందుకు చెన్నై క్రైం బ్రాంచ్ పోలీసులు అటు తమిళనాడు ఇటు ఎపిలో గాలింపు చేబట్టారు.

చివరగా ఆమె హైదరా బాద్‌లోని గచ్చిబౌలిలో వున్నట్లు సమాచారం అందడంతో చెన్నై క్రైం బ్రాంచ్ పోలీసు బృందం అక్కడికి వెళ్లి అరెస్టు చేసింది. ఈ సందర్భంగా గచ్చిబౌలిలో ఆమె వుంటున్న ప్రాంతంలో కొంత హైడ్రామా చోటు చేసుకుంది. అయితే స్థానిక పోలీసుల సహకారంతో చెన్నై పోలీసులు ఎలాంటి హంగామాకు తావివ్వకుండా చూసి కస్తూరిని తమ వెంట తీసుకుని చెన్నైకి తరలించారు.



శనివారం హైదరాబాద్‌లో రామ్మూర్తి నాయుడు కుమారులను ఓదార్చుతున్న సిఎం చంద్రబాబు నాయుడు

# 3దేశాల పర్యటనకు ప్రధాని మోడీ

>> ప్రత్యేక ఆహ్వానితునిగా వెళతారు. నైజీరియా అధ్యక్షుడు బోలా అహ్మద్ టినుబు ఆహ్వానంమేరకు మొట్టమొదటిసారిగా మోడీ ఆదేశంలో పర్యటిస్తున్నారు. అంతేకాకుండా ఆదేశ అత్యున్నత పురస్కారాన్ని కూడా అందుకుంటున్నారు. పశ్చిమాఫ్రికా ప్రాంతంలో భారత్‌కు కీలక భాగస్వామిగా ఉన్న నైజీరియాలోపర్యటనతో రెండుదేశాల బంధం మరింత పటిష్టం అవుతుందని శనివారం బయలుదేరేముందు ప్రధాని తన ఎక్స్ ఖాతాలో పోస్టుచేసారు. ప్రధానిమోడీ అక్కడే భారత సంతతితో కూడా ముఖాముఖి నిర్వహిస్తారు. జి20 సదస్సులో పాల్గొనేందుకు ప్రత్యేక ఆహ్వానితునిగా ప్రధాని బ్రెజిల్‌లో పర్యటిస్తారు. గత ఏడాది నిర్వహించిన జి20 సదస్సుతో భారత ప్రతిష్ట అంతర్జాతీయంగా ఇనుమడింపచేసింది. జి20 సదస్సుతోనే భారత్‌ప్రాధాన్యతలను కూడా ప్రపంచానికి చాటిచెప్పింది. ఈ ఏడాది బ్రెజిల్‌లో సజరిగే సదస్సులో కూడా భారత్ తన ప్రాధామ్యాలను వివరించనున్నట్లుతెలిపారు. ఒకేపుడమి, ఒకే కుటుంబం, ఒకే భవిష్యత్తు నినాదంతో భారత్ వ్యవ హరిస్తుందని ప్రధాని తన పోస్టులో వివరించారు. ఈసదస్సు సందర్భంగానే వివిధ దేశాల అధినేతలతో ప్రధాని ద్వైపాక్షిక భేటీ నిర్వహిస్తారు. ఆ తర్వాత గయానా దేశంలో పర్యటిస్తారు. ఆదేశ అధ్యక్షుడు మహ్మద్‌ఇర్ఫాన్‌ఆలీ ఆహ్వానంమేరకు మొట్టమొదటిసారి భారత ప్రధానమంత్రి పర్యటనకు వెళుతున్నట్లు విదేశాంగ శాఖప్రకటించింది. గడచిన 50 ఏళ్లలో భారత ప్రముఖులెవ్వరూ కూడా గయానాలో పర్యటించిన సందర్భాలులేవు. రెండుదేశాలమధ్య సంబంధాలు బలోపేతం అయ్యేందుకు ఇరుదేశాల సంస్కృతి, వారసత్వం విలువలను పరస్పరం మార్పిడిచేసుకునేందుకు ఈపర్యటన దోహదంచేస్తుందని అన్నారు.

ఈపర్యటనలోనే ప్రధానిమోడీ ఇతర కరీబియన్‌దేశాల ప్రముఖులను కలుసుకుంటారు. అక్కడే భారత్ కారికోమ్ రెండోసదస్సులో పాల్గొని ప్రసంగిస్తారు. ఈ బంధం కరీబియన్ దేశాలతో భారత్ సంబంధాలను మరింతశక్తివంతంచేస్తుందని ప్రధాని తన సోషల్‌మీడి ఆపోస్టులో పేర్కొన్నారు.

# రైతులకు మరిన్ని వ్యవసాయ కనెక్షన్లు

>> ఈ ఐదేళ్ల పాలనలో రూ.4 వేల చొప్పున కట్టాల్సిన దుస్థితికి తెచ్చారు. అవసరమైన మేర కొత్తగా 220 కేవీ సబ్‌స్టేషన్లు నిర్మించలేదు అని విమర్శించారు. భాజపా శాసనసభాపక్ష నేత విష్ణుకుమార్‌రాజు మాట్లాడుతూ జగన్ హయాంలో జరిగిందంతా విధ్వంసమే . 30 ఏళ్ల అమల్లో ఉండాల్సిన విద్యుత్ ఒప్పందాలను రద్దు చేసుకున్నారు. అంతమంది సలహాదారులుండి రాష్ట్రానికి నష్టం కలిగించే ఇలాంటి సలహాలు ఇచ్చినందున వాళ్ల పొందిన జీతాలన్నీ రికవరీ చేయాలి అన్నారు. జగన్ అమలుచేసిన విద్యుత్ విధానాలు పీపీఏల రద్దు వల్ల ప్రజలపై భారం పడడంతో పాటు పెట్టు బడిదారుల ముందు రాష్ట్రం చులకనైపోయిందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు విమర్శిం చారు. త్వరగా హరిత విద్యుత్‌కు మారల్సి ఉందని, ఇందుకు సీఎం చర్యలు తీసుకుంటు న్నారన్నారు. కడప ఎమ్మెల్యే మాధవీరెడ్డి మాట్లా డుతూ జగన్ హయాంలో ప్రజలు ఉంగరాలు, బంగారు నగలు అమ్ముకుని విద్యుత్ బిల్లులు కట్టారని వాపోయారు. వైకాపా ఓటమికి విద్యుత్ బిల్లుల భారమూ కీలక కారణమని విశ్లేషించారు.



శనివారం జస్టిస్ అమర్నాథ్ గౌడ్‌కు పురస్కారాన్ని అందజేస్తున్న తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

## త్రిపుర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అమర్నాథ్‌గౌడ్ అరుదైన రికార్డు

### అత్యధిక కేసులు పరిష్కరించి రికార్డ్ సృష్టించిన న్యాయమూర్తి

### తెలంగాణ గవర్నర్ చేతుల మీదుగా పురస్కారం అందుకున్న అమర్నాథ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు16:** త్రిపుర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అమర్నాథ్‌గౌడ్‌కు అరుదైన రికార్డు దక్కింది. న్యాయమూర్తిగా అత్యధిక సేవలు పరిష్కరించి జస్టిస్ అమర్‌నాథ్‌గౌడ్ రికార్డు సృష్టించారు. ఈ క్రమంలో తెలంగాణ గవర్నర్ చేతుల మీదుగా శనివారం ఆయన పురస్కారం అందుకున్నారు. మరోవైపు జస్టిస్ అమర్‌నాథ్‌గౌడ్‌కు యూకే వండర్ బుక్ ఆఫ్ రికార్డ్‌లో చోటు దక్కింది. 2017 నుంచి ఇప్పటి వరకు 92వేల కేసులు జస్టిస్ అమర్‌నాథ్‌గౌడ్ పరిష్కరించారు. హైదరాబాద్ వాసి అయిన జస్టిస్ అమర్నాథ్‌గౌడ్... న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తున్న సమయంలోనే 2017లో సుప్రీంకోర్టు కొలీజియం ఆయన్ను తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి నియమించింది. ఆ తర్వాత త్రిపుర హైకోర్టుకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా తన బెంచ్‌లో కేసులు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరిస్తానని జస్టిస్ అమర్నాథ్‌గౌడ్ తెలిపారు.

## రాష్ట్ర కోఆర్డినేటర్‌గా సజ్జల

>> పార్టీ నిర్మాణంలో మార్పులు చేర్పులు చేస్తున్నారు. తాజాగా వైకాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శులను కూడా నేడు నియమించారు. జగన్ ఆదేశాలతో రాష్ట్ర కార్యదర్శులుగా కిల్లి వెంకట గోపాల సత్యనారాయణ, బొడ్డేడ ప్రసాద్ లను నియమించారు. కిల్లి వెంకట గోపాల సత్యనారాయణ శ్రీకాకుళం జిల్లాకు చెందిన నేత, బొడ్డే ప్రసాద్ అనకాపల్లి జిల్లాకు చెందినవారు. ముఖ్యంగా, ఇటీవల ఒంగోలు నియోజకవర్గ సీనియర్ నేత బాలినేని శ్రీనివాసరెడ్డి వైకాంగ్రెస్‌కు రాజీనామా చేసి జనసేనలో చేరిన నేపథ్యంలో ఒంగోలు నియోజక వర్గానికి కూడా ఇన్చార్జిని నియమించారు. ఒంగోలు నియోజకవర్గ సమన్వయకర్తగా చుండూరు రవిని నియమిస్తూ జగన్ ఆదేశాలు ఇచ్చారు.

## చంద్రబాబుకు ఫోన్ చేసి పరామర్శించిన రాహుల్ గాంధీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, నవంబరు16:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తన తమ్ముడు నారా రామ్మూర్తినాయుడి మృతితో తీవ్ర విషాదంలో మునిగిపోయారు. ఈ నేపథ్యంలో చంద్రబాబుకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఫోన్ చేసి పరామర్శించారు.

## వారం - వర్జ్యం

తేది : 17-11-2024, ఆదివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, కృష్ణపక్షం,
విదియ రా.9.07
రోహిణి సా.5.22
వర్జ్యం:ఉ.10.04-11.32, 2)రా.10.36-12.06
దు.సా.4.06-4.51
శుభసమయం: ఉ.8.30-9.30, 2) సా.5.50-6.30
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం :** సోదరులను కలిసి కష్ట సుఖాలను పంచుకొంటారు. దూర ప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి.

**వృషభం :** ఆస్తి వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. సన్నిహితులతో తగాదాలు ఏర్పడవచ్చు.

**మిథునం:** భాగస్వామ్య వ్యాపారాలు ప్రారంభిస్తారు. వాహనాలు, స్థలాలు కొనుగోలుచేస్తారు.

**కర్కాటకం :** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వున్నా అవసరాలకు డబ్బు అందుతుంది.

**సింహం:** బంధువులతో అకారణంగా వివాదాలు ఏర్పడవచ్చు. మెలుకువ చాలా అవసరం.

**కన్య :** సోదరుల నుండి కీలక సమాచారం అందుకొంటారు. చర్చా గోష్ఠులలో చురుకుగా పాల్గొంటారు.

**తుల :** కుటుంబ సభ్యుల సాయంతో ముందుకు సాగుతారు. దీర్ఘకాలిక సమస్యలు ఎదురై చికాకులు పెడతాయి.

**వృశ్చికం:** సన్నిహితులను కలిసి కష్ట సుఖాలను పంచుకొంటారు. సంతానానికు నూతన విద్యావకాశాలు.

**ధనుస్సు:** మీ మాటల చాతుర్యంతో ఎదుటి వారిని ఆకట్టుకొని ముఖ్యమైన వ్యవహారాలలో విజయం సాధిస్తారు.

**మకరం:** ఆస్తి వివాదాలు తీరి లబ్ధిపొందుతారు. దీర్ఘకాలిక సమస్యలు తీరి ఊరట చెందుతారు.

**కుంభం:** బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు. పనులు సకాలంలో పూర్తిచేస్తారు.

**మీనం :** మిత్రుల నుండి విలువైన సమాచారం అందుకొంటారు. దూర ప్రాంతాల నుండి శుభ ఆహ్వానాలు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# పత్రికా స్వేచ్ఛను కాపాడటం అందరి బాధ్యత

**- పాత్రికేయ రంగం నిష్పక్షపాతంగా ఉండాలి**

**- మంత్రి దుర్గేష్**

**విజయవాడ నవంబర్ 16 ప్రభాతవార్త ప్రతినిధి:** సమాజ పురోగతికి సమాజ చైతన్యానికి పత్రికల ఆవశ్యకత ప్రధానమని జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర పర్యాటలక సాంస్కృతిక , సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. సమాజంలో రుగ్మతలను రూపుమాపడానికి పాత్రికేయులు చేసే కార్యక్రమాలు మార్గదర్శకమని పేర్కొన్నారు. పత్రికా స్వేచ్ఛను కాపాడే బాధ్యత అందరిపై ఉందని , ముఖ్యంగా రాజకీయ నాయకులపై ఉందని తెలిపారు. పత్రికలు పదికాలాలపాటు నిలబడితే తద్వారా చైతన్యం తీసుకొచ్చేందుకు అవకాశముంటుందన్నారు. మారుమూలన ఉన్న పాత్రికేయ మిత్రులు కూడా ఎన్నో సాహసోపేత కార్యక్రమాల ద్వారా ప్రజా జీవితాలను రంజింప చేస్తున్నారన్నారు. పత్రికా స్వేచ్ఛను కాపాడటం తమ విద్యుక్త ధర్మంగా భావిస్తున్నామన్నారు. పాత్రికేయ రంగం నిష్పక్షపాతంగా ముందుకు వెళ్లాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. పత్రొకొక్క టున్న పదివేల సైన్యంబు అన్నట్లు సామాజిక చైతన్యం కోసం, సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం తపిస్తూ నిష్పక్షపాతంగా పనిచేస్తున్న పాత్రికేయ మిత్రులందరికీ జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ శుభాకాంక్షలు తెలిపారు.

## సోనా కాలువలో మునిగి ఇద్దరు చిన్నారులు మృతి

**చిల్లకూరు, నవంబర్ 16, ప్రభాతవార్త** ఇద్దరు చిన్నారులు కాలువలో మునిగి మృతి చెందిన సంఘటన శనివారం తిరుపతి జిల్లా చిల్లకూరు మండల పరిధిలోని ఏరూరు గ్రామంలో చోటుచేసుకుంది. గిరిజనకాలనీకి చెందిన కుడుముల నాగేంద్ర, రావులమ్మ, కుందకూరు ఏడుకొండలు చెంచమ్మలు శనివారం పక్కనే ఉన్న నాయుడు సోనాకాలువ వద్దకు వెళ్లి బట్టలు ఉతుకుతున్న

క్రమంలో వారి వెంట వచ్చిన చిన్నారులు కుడుముల నాగేంద్రమ్మ (10), కుందకూరు చింతాలయ్య (11) ప్రమా దవశాత్తు సోనా కాలువలో మునిగి మృతి చెందారు. తల్లిదండ్రులు కన్నీటి పర్యంతమయ్యారు.

# జర్నలిజం, జర్నలిస్టులు పుస్తకాన్ని ఆవిష్కరించిన మంత్రి కొలుసు పార్థసారథి



జర్నలిజం,జర్నలిస్టులు పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి కొలుసు పార్థసారథి

విజయవాడ, నవంబరు16, ప్రభాతవార్తప్రతినిధి: సీనియర్ జర్నలిస్ట్ ఈపూరి రాజారత్నం రచించిన జర్నలిజం జర్నలిస్టులు (జర్నలిజం బేసిక్స్) ప్రత్యేక పుస్తకాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయంలోని తన కార్యాలయంలో శనివారం రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ఆవిష్కరించారు. జాతీయ పత్రిక దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర జర్నలిస్టులకు మంత్రి పార్థసారథి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లా డుతూ, సీనియర్ జర్న లిస్ట్ రాజారత్నం రచించిన జర్నలిజం జర్నలిస్టులు జర్నలిజం బేసిక్స్ పుస్తకం తనను ఎంతో ఆకట్టుకుందని అన్నారు. అదే విధంగా కొత్తగా జర్నలిజం లోకి ప్రవేశించే యువకులకు ఈ పుస్తకం ఒక దిక్సూచి వలె ఉంటుందని పేర్కొన్నారు. జర్నలిజంలో బేసిక్స్ నేను కూడా తెలుసుకోవటానికి ఇది దోహదపడుతుందని తెలిపారు. ప్రభుత్వంలో జరుగుతున్న మంచి చెడులను వివక్షతా రహితంగా ప్రభుత్వానికి తెలియజేయాల్సిన బాధ్యత జర్నలిస్టులపై ఉందని ఆయన పేర్కొన్నారు. ఎప్పుడైతే జర్నలిస్టు నిజాయితీతో, చిత్తశుద్ధితో ఉంటాడో అప్పుడే ప్రజాస్వామ్యం పది కాలాల పాటు మనగగలుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో పుస్తక రచయిత సీనియర్ జర్నలిస్ట్ ఈపూరి రాజారత్నం, జర్నలిస్టులు మెడకాయల మస్తాన్ రావు, బత్తుల లోకం చెప్పని నిజం ఎడిటర్ ఎస్.కె రఫీ, తెలుగుదేశం పార్టీ

మంగళగిరి మండల ప్రధాన కార్యదర్శి మల్లవరపు వెంకట్, ఈపూరిస్ టీవీ18 డైరెక్టర్ డాక్టర్ ఈపురి శేష గిరి, వినుకొండ నజరేత్ బాబు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణకు ఏక సభ్య కమిషన్‌ను స్వాగతిస్తున్నాం

**- ఎస్సీ వర్గీకరణ సమస్య పరిష్కారం అయ్యేవరకు ఉద్యోగ నోటిఫికేషన్లు వద్దని కోరాం**

**- ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ వెల్లడి**

**అనంతపురం, నవంబర్ 16, (ప్రభాతవార్త బ్యూరో)** ఆంధ్రప్రదేశ్లో ఎస్సీ వర్గీకరణ అంశం పరిష్కారం అయ్యేవరకు డీఎస్సీ తో పాటు ఎలాంటి ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వవద్దని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని అడిగాం. ఆ మేరకు రాష్ట్ర ప్రభుత్వం నిర్బంధంగా సానుకూలంగా స్పందించి ఎస్సీ వర్గీకరణ అంశం పూర్తయ్య వరకు ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వమని ప్రకటించిందని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ వెల్లడించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం నిర్ణయాన్ని అభినందిస్తున్నామన్నారు.. శనివారం మంద కృష్ణ మాదిగ విలేకరులతో మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ అంశం పరిష్కరించాలని పది రోజుల కిందట రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కలిసి విన్నవించ ామన్నారు. ఆ మేరకు ఎస్సీ వర్గీకరణ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఏక సభ్య కమిషన్ ని నియమించడంతోపాటు రెండు నెలల్లో నివేదిక సమర్పించాలని ఆదేశించింది అన్నారు. ఏకసభ్య కమిషన్ వేయడాన్ని ఎమ్మార్పీఎస్ స్వాగతిస్తోందని, సీఎం నిర్ణయాన్ని అభినంది స్తున్నామన్నారు.. గతంలో చంద్రబాబు నాయుడు సీఎం గా ఉన్నప్పుడు ఎస్సీ వర్గీకరణ చేయడం వల్ల ఎందరికో మాదిగ బిడ్డలకు న్యాయం జరిగిందని, ఉద్యోగాలు వచ్చాయని ఆయన గుర్తు చేశారు.

అందుకే మాదిగలు చంద్రబాబు నాయు డుకు కృతజ్ఞతా భావం తో ఉన్నారన్నారు. నెల రోజుల్లోనే ఏక సభ్య కమిషన్ నివేదిక ఇచ్చి ఎస్సీ వర్గీకరణ విషయంలో తగు చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కేంద్రంలో అధికారంలో ఉన్న ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలోని ప్రభుత్వం కూడా ఎస్సీ వర్గీకరణకు సానుకూలంగా ఉందని చెప్పారు. ఎస్సీ వర్గీకరణ విషయంలో మూడు దశాబ్దా లుగా ఎమ్మార్పీఎస్ పోరాటం చేస్తుందన్నారు. ఈ ఉద్యమంలో అమరులైన వారి త్యాగాలు,

పోరాటాల చేసిన ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు నాయకుల ఉద్యమ స్ఫూర్తి మరువలేనన్నారు.. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నేత దాస్ తదితరులు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ

# కరవు మండలాల రైతులకు నష్ట పరిహారం :మంత్రి అచ్చెన్నాయుడు



**విజయవాడ,నవంబరు 16,ప్రభాతవార్తప్రతినిధి:** రైతులకు వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు మంచి కబురు చెప్పారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ లో వర్షాలు లేక పంట నష్టపోయిన రైతులందరికీ రాష్ట్ర ప్రభుత్వం పరిహారం అందిస్తుందని తెలిపారు.అసెంబ్లీలో ఒక ప్రశ్నకు సమాధానంగా ఈ విషయం తెలిపారు. 5 జిల్లాల్లోని 54 మండలాలను కరవు మండలాలను ప్రభుత్వం ప్రకటించిందని గుర్తుచేశారు. 1.06 లక్షల హెక్టార్లలో పంట, 1.44 లక్షల మంది రైతులు నష్టపోయినట్లు ఇప్పటి వరకు తేలిందన్నారు. దీనికోసం రూ.159.20 కోట్లు నిధులు మంజూరు చేశామని, త్వరలోనే రైతుల ఖాతాలో నగదు జమ చేస్తామన్నారు. నష్టపోయిన రైతులందరికీ పరిహారం : ఈ నెల 28 తేదీ వరకు సమగ్ర అంచనాలు వేసి నష్టపోయిన రైతులందరికీ పరిహారం అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. కరవు పీడిత మండలాల అంశంపై శాసన మండలి సభ్యుల ప్రశ్నకు మంత్రి జవాబిచ్చారు. ఇప్పటికే రూ.33.3 కోట్ల ఖర్చుతో 1.92 లక్షల రైతులకు 47 వేల క్వింటాళ్ల విత్తానాలు 80 శాతం సబ్సిడీతో అందించినట్లు మంత్రి వెల్లడించారు. ఉమ్మడి కృష్ణా జిల్లాలో బుడమేరు వరదలో రైతులు నష్టపోగా 20 రోజుల్లోనే రూ.320 కోట్లు ను నష్టపోయిన రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. గతంలో ఎన్నడూ లేని రీతిలో 80 శాతం కౌలు రైతులకు నేరుగా ప్రభుత్వం పరిహారం ఇచ్చిందన్నారు. సరికొత్తగా అందుబాటులోకి వచ్చిన శాటిలైట్ సిస్టం సహా సాంకేతికతతో వర్షపాతం వివరాలను నమోదు చేస్తున్నట్లు మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.

# దోపిడీ దొంగలు అరెస్ట్ - చోరీ సొత్తు స్వాధీనం



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, నవంబర్ 16, ప్రభాతవార్త:** గోపాలపురం మండలం, సాగిపాడు గ్రామంలో ఓ ఇంట్లో చోరబడి ఇద్దరు మహిళలపై దాడి చేసి దోపిడీకి పాల్పడ్డ దొంగలను అరెస్ట్ చేసినట్లు దేవరపల్లి సిఐ బి. నాగేశ్వర్ నాయక్ శనివారం తెలిపారు. గోపాలపురం పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో సిఐ వివరాలు వెల్లడించారు. ఈనెల 2వ తేదీ రాత్రి సాగిపాడు గ్రామంలో బమిడిపాటి శ్రీనివాస్ ఇంట్లో ఆయన లేని సమయాన్ని అదునుగా చూసుకుని ముగ్గురు గుర్తు తెలియని దుండగులు ఫేస్ మాస్కులు, టోపీలు ధరించి అతని భార్య శారదను, ఆమె తల్లి సూర్యకాంతంలపై ఇనుప రాడ్లతో విచక్షణరహితంగా కొట్టి, ఆ ఇంట్లోని 40 కాసుల బంగారం, వెండి వస్తువులు, రూ.3.50 లక్షల నగదు దోచుకుపోయిన విషయం తెల్సిందే. ఈ కేసులో ప్రధాన నిందితుడైన కామవరపుకోట (మం), కొండగూడెంకు చెందిన అంతరాష్ట్ర దొంగ చీకట్ల సతీష్‌ను వేరే కేసులో జంగారెడ్డిగూడెం పోలీసులు రెండ్రోజుల క్రితమే అరెస్ట్ చేసి జైలుకు పంపారని సిఐ తెలిపారు అయితే రెండవ నిందితుడైన రాజమండ్రిలోని, బొమ్మూరుకు చెందిన షేక్ బాధుల్లా షరీఫ్‌ను, మూడవ ముద్దాయి గోపాలపురం మండలం, తొక్కిరెడ్డిగూడెంకు చెందిన నక్కా కిషోర్‌లను గుడ్డిగూడెం రోడ్డులో పట్టుకున్నామన్నారు. వారు దోచుకున్న 40 కాసుల బంగారం, వెండి వస్తువులు రూ.2.70 లక్షల నగదును స్వాధీన పర్చుకున్నామన్నారు. వీరిద్దర్ని రిమాండ్ నిమిత్తం కొవ్వూరు కోర్టుకు తరలించినట్లు తెలిపారు. కాగా ఈ దోపిడీ కేసులో ముద్దాయిలను అనతికాలంలోనే చాకచక్యంగా పట్టుకుని, వారి వద్ద నుంచి బంగారం, నగదు, వెండిని స్వాధీనం చేసిన ఎస్సై సతీష్‌ను, సిబ్బందిని సిఐ నాయక్ అభినందించారు.

# రిజర్వాయర్ల అభివృద్ధి పనులకు రూ.156.60 కోట్లు మంజూరు చేయాలి

**జలవనరుల మంత్రిని కోరిన రవాణా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**



మంత్రి నిమ్మలకు వినతి పత్రం అందిస్తున్న మంత్రి రాంప్రసాద్‌రెడ్డి

**విజయవాడ, నవంబర్ 16, ప్రభాతవార్తప్రతినిధి:** అన్నమయ్య జిల్లాలో రైతులు, ప్రజలకు లబ్ధి చేకూరేవిధంగా పీలేరు మండిపల్లె నాగిరెడ్డి శ్రీనివాసపురం రిజర్వాయర్, అడవిపల్లె రిజర్వాయర్‌లో హెచ్ఎన్ఎస్ఎస్ మెయిన్ కెనాల్ బ్యాలెన్స్ పనులను పూర్తి చేసేందుకు రూ.156.60 కోట్లు మంజూరు చేయాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి శనివారం విజయవాడలోని జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.. రాయచోటి నియోజకవర్గంలోని రాయచోటి, సంబేపల్లి, గాలివీడు, లక్కిరెడ్డిపల్లె, రామాపురం, చిన్నమండెం ఈ ఆరు మండలాలలో ఉన్న చెరువుల మరమ్మత్తు పనులు, తాగునీటి సమస్య ఇరిగేషన్ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు చేప ట్టాలని మంత్రిని కోరడం జరిగిందన్నారు. హెచ్ఎన్ఎస్ఎస్ ప్రధాన కాలువ పనులు పూర్తి చేసి అడవిపల్లె రిజర్వాయిర్‌కి నీళ్ల ఇవ్వాలన్నారు.

# గ్రూప్1 మెయిన్స్ అభ్యర్థుల ఎంపికలో 1:100 విధానం అనుసరించాల్సిందే: పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**విజయవాడ,నవంబరు 16,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గ్రూప్1 మెయిన్స్ అభ్యర్థుల ఎంపికలో 1:100 విధానం అనుసరించాల్సిందేనని ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలారెడ్డి డిమాండ్ చేశారు. గ్రూప్ 2, డిప్యూటీ ఈవో పోస్టుల ఎంపికలో అనుసరించిన 1:100 విధానాన్నే గ్రూప్1 విషయంలోనూ పాటించాలని షర్మిల కోరారు.

ఇదే విషయమై కొన్ని రోజులుగా అభ్యర్థులు ఆందోళనకు గురవుతున్నారని ఆమె వెల్లడించారు. గ్రూప్1 మెయిన్స్ అభ్యర్థుల ఎంపికపై షర్మిల మరోసారి సీఎం చంద్రబాబుకు విజ్ఞప్తి చేశారు. 81 పోస్టుల భర్తీకి మార్చి 17న ఏపీపీఎస్సీ గ్రూప్1 ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహించింది. ఈ పరీక్షకు మొత్తం 1,48,881 మంది దరఖాస్తు చేసుకోగా 4,496 మంది మెయిన్స్‌కు అర్హత సాధించారు. గ్రూప్2 తరహాలో గ్రూప్1 మెయిన్స్‌కు 1:100 నిష్పత్తిలో అభ్యర్థులను ఎంపిక చేయాలన్న డిమాండ్ ఉంది. ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆధ్వర్యంలో.. త్వరలో గ్రూప్1 మెయిన్స్ పరీక్షలు జరగోతున్నాయి. అయితే.. గ్రూప్2 తరహాలోనే 1:100 నిష్పత్తిలో మెయిన్స్‌కు ఎంపిక చేయాలని అభ్యర్థులు డిమాండ్ చేస్తున్నారు. వారికి ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిల అండగా నిలిచారు. అభ్యర్థుల తరఫున ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. 1:100 నిష్పత్తిలో అభ్యర్థులను ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. దీనికి సంబంధించి 6 ముఖ్యాంశాలు ఇలా ఉన్నాయి. 1.ముఖ్యమంత్రి చంద్రబాబుకు రాష్ట్రంలోని గ్రూప్1 అభ్యర్థుల పక్షాన మరోసారి విజ్ఞప్తి చేస్తున్నాం. గ్రూప్2, డిప్యూటీ ఈవో పోస్టుల ఎంపికలో అనుసరించిన 1:100 విధానాన్ని, గ్రూప్ 1 మెయిన్స్‌కి సైతం పరిగణనలోకి తీసుకోవాలని కోరుతున్నాం.

2.జీవో నంబర్ 5 ప్రకారం.. 1:100 నిష్పత్తిలో అభ్యర్థులను ఎంపిక చేసే అధికారం ఏపీపీఎస్సీకి ఉంది. ఆ అధికారాన్ని ఉపయోగించి 1:100 రేషియో ప్రకారం అవకాశం ఇవ్వమని అభ్యర్థులు అడగడంలో న్యాయం ఉంది. 3.89 పోస్టులకు మీరు ఇచ్చిన 1:50 రేషియో ద్వారా 4450 మంది మెయిన్స్‌కి అర్హత పొందారు. 1:100 రేషియో లెక్కన పిలిస్తే.. మరో 4450 మందికి అవకాశం దక్కుతుందని అభ్యర్థులు ఆశ పడుతున్నారు. 4.గ్రూప్2, గ్రూప్1 పరీక్షల మధ్య సమయం తక్కువగా ఉండటం, సిలబస్ మధ్య వ్యత్యాసం, కొత్త సిలబస్ అని చెప్పి పాత సిలబస్‌లోనే పరీక్షలు నిర్వహించడం లాంటి కారణాలతో నష్టపోయామని అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 5.ఎంతోకాలంగా ఎదురు చూస్తున్న గ్రూప్1 ఉద్యోగాలు మళ్లీ పోతే ఇప్పట్లో ఇక నోటిఫికేషన్ ఉండదని అభ్యర్థులు ఆందోళనలో ఉన్నారు. ఏపీపీఎస్సీ ఛైర్మన్ నీ కలిసి విజ్ఞప్తి చేసినా.. ప్రభుత్వానికి పట్టింపు లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

6.గ్రూప్1 మెయిన్స్ షెడ్యూల్ విడుదల కాకముందే.. అభ్యర్థుల విజ్ఞప్తులను పరిశీలించి, న్యాయం చేయాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం అని షర్మిల ట్వీట్ చేశారు. డిప్యూటీ కలెక్టర్ పోస్టులు9, ట్యాక్స్ అసిస్టెంట్ కమిషనర్18, డీఎస్పీ (సివిల్) 26, రీజనల్ ట్రాన్స్‌పోర్టు ఆఫీసర్6,

డిప్యూటీ రిజిస్ట్రార్ పోస్టులు5, జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ 4, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి 3, అసిస్టెంట్ ట్రెజరీ ఆఫీసర్/అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్స్ 3, అసిస్టెంట్ ఆడిట్ ఆఫీసర్ 2, జైళ్ల శాఖలో డిప్యూటీ సూపరింటెండెంట్ 1, జిల్లా బీసీ వెల్ఫేర్ ఆఫీసర్1, మున్సిపల్ కమిషనర్ గ్రేడ్ ॥ 1, ఎక్సైజ్ సూపరింటెండెంట్ 1, గ్రూప్1 ఖాళీలు ఉన్నాయి.

# ట్రోలర్స్‌పై కఠిన చర్యలు తీసుకోండి: స్పీకర్‌కు ఎమ్మెల్యే ఆదిరెడ్డివాసు విజ్ఞప్తి

**విజయవాడ నవంబర్ 16 ప్రభాతవార్త ప్రతినిధి:** రాజమహేంద్రవరం మాజీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవానీని సోషల్ మీడియాలో ట్రోల్ చేసి వేధించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రస్తుత ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు కోరారు. ఈ మేరకు అసెంబ్లీలో శూన్యగంట సమయంలో స్పీకర్ కు విజ్ఞప్తి చేశారు. అసెంబ్లీలో భవానీ అప్పట్లో మాట్లాడిన వ్యాఖ్యల్నే ట్రోల్ చేశారని, గత స్పీకర్‌కు విజ్ఞప్తి చేసినా స్పందించలేదన్నారు. ఇదే సమయంలో గత ఐదేళ్లలో దిశ చట్టం పేరిట జరిగిన దుర్వినియోగంపైనా విచారణ జరి పించాలని వాసు కోరారు. సోషల్ మీడియాలో అసభ్య కర పోస్టులు పెట్టేవారికి శిక్ష పడేలా చట్టాలను సవరించాలని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష కోరారు. శాసనసభలో జీరో అవర్‌లో మాట్లాడిన ఆమె అధికారంలో ఉండి కూడా సోషల్ మీడియా పోస్టుల వల్ల చాలా ఇబ్బంది పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం తెదేపా వాళ్లనే కాకుండా అన్ని పార్టీల నేతలనూ సోషల్ మీడియా సైకోలు ఇబ్బంది పెడుతున్నారని సభాపతి దృష్టికి తీసుకెళ్లారు.



ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు

# తిరుమల సమాచారం

## తిరుపతిలో అచ్యుతం, శ్రీపథం సముదాయాల నిర్మాణాలపై ఆరోపణలు



**తిరుమల,నవంబర్ 16 ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనార్థం తిరుమలకు దేశవిదేశాల నుండి ప్రతిరోజూ వస్తున్న భక్తుల సంఖ్య రెట్టింపవుతున్న నేపథ్యంలో తిరుపతిలో గతంలో ఉన్న గోవిందరాజ స్వామి సత్రాలు కూల్చివేసిన గత ధర్మకర్తల మండలి ఇప్పుడు కొత్తవి నిర్మాణంలో కాలయాపన జరుగుతోంది. ఇక్కడ సామాన్యభక్తులకు సౌకర్యంగా ఉన్న సత్రాలను పురాతనం పేరుతో గత ధర్మకర్తలమండలి కూల్చివేసి కొత్తవి నిర్మించాలని గత ఏడాది సెప్టెంబర్‌లో నిర్ణయించారు. అయితే ఈ పనులు ఇప్పటికీ నత్తనడకన సాగుతున్నాయి. ఈ నేపథ్యంలో గతంలో ఉన్న పురాతన గోవిందరాజస్వామి సత్రాలు 2,3 లను 2016లో 10కోట్ల రూపాయలు వ్యయం చేసి మరమ్మతులు చేపట్టారు. అయితే వీటి స్థానంలో 600కోట్ల రూపాయలతో అచ్యుతం, శ్రీపథం వసతిసముదాయాలు నిర్మించేందుకు 2023 సెప్టెంబర్‌లో అప్పటి టిటిడి బోర్డు ఆమోదించింది.

అధునాతనంగా అన్ని సౌకర్యాలతో ఈ వసతిసముదాయాలు నిర్మాణం జరిగితే రైల్వేస్టేషన్‌కు, ఆర్టీసి బస్టాండుకు యాత్రికులకు మరింత సౌలభ్యంగా ఉంటుందనేది వాదన. అయితే ప్రస్తుతం టిటిడి బోర్డు సభ్యుడు భానుప్రకాష్‌రెడ్డి శనివారం ఈ పనులు జరిగే ప్రాంతాన్ని పరిశీలించారు. గత బోర్డులో పెద్దలు కేవలం 10నుండి 15శాతం కమీషన్‌లకోసమే కక్కుర్తిపడి కాంట్రాక్టర్లకు అప్పగించారనే ఆరోపణ చేశారు. దీనిపై 18వతేదీ సోమవారం తిరుమలలో జరిగే ధర్మకర్తలమండలి తోలి సమావేశంలో చర్చిస్తామని తెలిపారు.

## వెంకన్న ఆశీస్సులతో అందరికి మంచిజరగాలి

**- శ్రీవారిసేవలో హైకోర్టు న్యాయమూర్తులు**



**తిరుమల,నవంబర్ 16ప్రభాత వార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వర స్వామి ఆశీస్సులతో తెలుగు ప్రజలకు శుభాలు కలగాలని స్వామివారిని ప్రార్థించినట్లు ఏపి, తెలంగాణా హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ ఎన్.హరినాథ్, జస్టిస్ బి.నగేశ్ తెలిపారు.కుటుంబంతో కలసి శనివారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో వెంకన్నను దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## వెంకన్న ఆశీస్సులు కలగాలి :ప్రముఖులు



**తిరుమల,నవంబర్ 16ప్రభాత వార్తప్రతినిధి:** తెలుగు ప్రజలకు మంచి జరగాలని, ఏడుకొండల వేంకటేశ్వర స్వామి ఆశీస్సులు ప్రజలపై మెండుగా ఉండాలని ఆకాంక్షించి నట్లు ప్రముఖులు తెలిపారు. శనివారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో వెంకన్నను టిడ్కో ఛైర్మన్ అజయకుమార్, డిఐజి ఆర్ఎన్ అమ్మిరెడ్డి, ఎంఎల్సి దువ్వాడ శ్రీనివాస్, సినీ సంగీత దర్శకుడు తమన్ వేర్వేరుగా దర్శించుకున్నారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## హిమగిరులుగా ఏడుకొండలు

**తిరుమల,నవంబర్ 16ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలంకొండల్లోని సప్తగిరులపై సహజంగానే భిన్న వాతావరణం కనిపిస్తుంది. వేసవికాలంలోనూ కొంత చల్లదనంతో ఉంటుంది. అలాంటిది గత పదిరోజుల క్రిందట ,ప్రస్తుతం వరుసగా మూడురోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో మారిన పూర్తి వాతావరణంలో సప్తగిరులు మంచుతో కప్పేస్తున్నాయి. శనివారం తెల్లవారుజామున 2గంటల నుండి ఉదయం 7గంటల వరకు, సాయంత్రం వేళకూడా తిరుమల ఆలయం, పరిసరాలు, జిఎన్‌సి టోల్‌గేట్, దేవుని ఆలయం పూర్తిగా మంచుతో కప్పేసింది. ఆలయంలోపల మహద్వారం ప్రవేశద్వారం, ధ్వజస్తంభం ఆవరణ పూర్తిగా మంచుతెరలు అలముకున్నాయి. భక్తులు దగ్గరగా వస్తేగానీ కనిపించలేని పరిస్థితి .మొత్తంమీద ఊటీ, కొడైకెనాల్, హార్సిలీహిల్స్‌లో చలికాలంలో మంచుతో కప్పేసినట్లు ఉందని పలువురు భక్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## తిరుమలలో కార్మికుల కుటీరాలు దగ్ధం



**తిరుమల,నవంబర్ 16ప్రభాత వార్తప్రతినిధి:** తిరుమ లలో భవన నిర్మాణ పనులకు కూలీలుగా ఉంటున్న వారికి తాత్కాలిక రేకుల షెడ్డుల్లో ఒకషెడ్డులో విద్యుత్‌షార్టుసర్క్యూట్ జరిగింది. శనివారం మద్యాహ్నం జరిగిన ఈ ప్రమాదంలో ఈ షెడ్డు పూర్తిగా కాలిపోయింది. ఆ సమయంలో అక్కడ కూలీలు ఎవరూ లేకపోవడంతో ప్రాణనష్టంగానీ, పెద్దప్రమాదం తప్పింది. సమాచారం అందుకున్న అగ్నిమాపక కేంద్ర సిబ్బంది, పోలీసులు అక్కడకు చేరుకుని మంటలను ఆదుపుచేశారు. కూలీల బట్టలు, ఇంటి వస్తువులు కాలిపోయాయి. పోలీసులు కేసు నమోదు చేశారు.

## చుక్కల ఛారిటబుల్ ట్రస్ట్ దివ్యాంగులకు 28న దర్శనం



**తిరుమల,నవంబర్ 16ప్రభాత వార్తప్రతినిధి:** అష్టోత్తర శత చుక్కల చారిటబుల్‌ట్రస్ట్ ఆధ్వర్యంలో తిరుమాలకు రానున్న దివ్యాంగులకు ఈనెల 28న స్వామివారి దర్శనం కల్పిస్తున్నట్లు సంస్థాపక ఛైర్మన్ డాక్టర్ వేణు చుక్కల తెలిపారు. దివ్యాంగుల దర్శన యాత్ర 26వతేదీ నుండి 30వరకు సాగుతుందని, ఇందులో బాగంగా తిరుచానూరు, తిరుమల శ్రీవారి దర్శనం చేయిస్తున్న టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు.

## జాతీయ పత్రికా దినోత్సవ శుభాకాంక్షలు..

**విజయవాడ నవంబర్ 16 ప్రభాతవార్త ప్రతినిధి:** పాత్రికేయులందరికీ జాతీయ పత్రికా దినోత్సవ శుభాకాంక్షలను అచ్చెన్నాయుడు తెలిపారు. సమాజంలో ప్రతి అంశాన్ని మన కళ్లకు కట్టినట్లు చూపించేందుకు ప్రజల సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లేందుకు అభివృద్ధి సంక్షేమం క్షేత్ర స్థాయికి తీసుకువెళ్లేందుకు అవినీతి, అక్రమాలపై యుద్ధం చేసేందుకు నిరంతరం కృషి చేస్తారన్నారు.

# గ్రామాభివృద్ధే సర్పంచ్‌ల పాలిట శాపం!

హనుమకొండ జిల్లా పరకాల మండలం హైబోట్‌పల్లి సర్పంచ్ కంచ కుమారస్వామి బలవన్మరణానికి పాల్పడ్డారు. ఆయన కట్టించిన శ్మశాన వాటికలో ఆయనదే తొలి దహన సంస్కరం. తొలి దహన సంస్కారం చేస్తున్న సమయంలో ఊరుఊరు కన్నీరు పెట్టుకుంది. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ సొంత జిల్లా సిద్ధిపేట జిల్లాలోని కోహెడ్ మండలం శ్రీరాములు పల్లిలో సర్పంచ్ మంజుల ఆత్మహత్యాయత్నం చేశారు. 2022 నవంబరులో వికారాబాద్ జిల్లా యాలాల మండలం తిమ్మాయిపల్లి సర్పంచ్ అపర్ణ సైతం ఆత్మహత్య చేసుకున్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా అవసుల కుంట సర్పంచ్ ఎల్లయ్య పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నారు. ఒక్క కుమారస్వామి కాదు, మంజుల, అపర్ణ, ఎల్లయ్య ఇలా రాష్ట్ర వ్యాప్తంగా చాలామంది సర్పంచ్‌లు ఆత్మహత్యయత్నం, బలవన్మరణాలకు పాల్పడారు. పెండింగ్ బిల్లులు సమయానికి రాకపోవడంతో నల్గొండ జిల్లా మునుగోడు సర్పంచ్ మిర్యాల వెంకన్న బిక్షాటన చేసి నిరసన తెలిపారు. ఇదే నల్గొండ జిల్లాలో బిల్లులు రాకపోవడంతో కార్యాలయానికి తాళాలు వేశారు. దేశానికి గ్రామాలే పట్టు కొమ్మలని మహాత్మగాంధీ అన్నారు. స్థానిక సంస్థలను బలోపేతం చేయాలన్న సంకల్పం తో రాజీవ్‌గాంధీ రాజ్యాంగ సవరణలు చేశారు. కానీ గ్రామాలలో పరిస్థితి మాత్రం మారడం లేదు. స్థానిక సంస్థలను బలోపే తం చేసేందుకు ప్రయత్నించి, కొంత మేర అభివృద్ధి చేసిన సర్పంచ్‌ల(ప్రస్తుతం మాజీ సర్పంచ్‌లు) పరిస్థితి కన్నీటిమయంగా మారా యి. గ్రామాలను అభివృద్ధి చేయడమే వారి పాలిట శాపంగామారి ఆత్మహత్యలు చేసుకునే దుస్థితికి తీసుకుని వచ్చింది. గ్రామాలను అభివృద్ధి చేయాలని ప్రభుత్వం ఆదేశించడం తో అప్పులు తెచ్చి మరీ అభివృద్ధి చేశారు. కానీ ప్రభుత్వం నుంచి నిధులు విడుదల చేయక పోవడంతో ఆత్మహత్యలే దిక్కుగా మారాయి.

**తిరుమలరావు**

గడిచిన ఐదారు సంవత్సరాలలో సుమారు 26 మందికిపైగా సర్పంచ్‌లు బలవన్మరణానికి పాల్పడ్డారు. ఇంత మంది సర్పంచ్‌లు ఆత్మహత్యలు చేసుకున్న ప్రభుత్వం మనసు మాత్రం కరగడం లేదు. కొందరు సొంత నిధులతో, మరికొం దరు అప్పులు తెచ్చి గ్రామాలను అభివృద్ధి చేశారు. అభివృద్ధి పనులు చేశాం, తమ నిధులను విడుదల చేయాలంటూ గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం నుంచి మొదలు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వరకు ఎంతో మంది ప్రజాప్రతినిధులను కలిసి మొరపెట్టుకున్న ఫలితం లేదు, గవర్నర్‌ను సైతం కలిసి వినతిపత్రం ఇచ్చారు. నిరసనలు తెలిపారు, రాస్తారోకోలు చేశారు, అరెస్టులు అయ్యారు. జాలి లేని ప్రభుత్వాలు ఒక్క రూపాయి నిధులను కూడా విడుదల చేయలేదు. మరోవైపు గ్రామాలలో ప్రత్యేకాధికారుల పాలన కొనసాగుతుంది. ప్రభుత్వం నుంచి నిధులు రాకపోవడంతో పరిస్థితులు అధ్వాన్నంగా మారాయి. మౌలిక సదుపాయాల మొదలు అభివృద్ధి పనులు ఎక్కడికక్కడే మారాయి. గ్రామాలలో అభివృద్ధి అన్నది శూన్యంగా మారింది. ఎన్నికలు జరిగితే తప్ప కేంద్రం నిధులు ఇచ్చేలా లేదు, ఎన్నికలు జరగాలంటే కులగణన పూర్తిచేయాల్సి ఉంటుంది. కులగణన పూర్తి చేయడంతో, రిజర్వేషన్లు ఖరారు తదితర అంశాలు ముడిపెట్టుకుని ఉన్నాయి. ఈ తతంగం పూర్తికావడానికి కనీసం మరో మూడు నాలుగు నెలల కాలం పట్టే అవకాశాలు ఉన్నాయి. ఈక్రమంలో మాజీ సర్పంచ్‌ల పరిస్థితి, గ్రామాల పరిస్థితి, గ్రామాలలో విధులు నిర్వహించే సిబ్బంది పరిస్థితి అగమ్యగోచరంగా మారింది.

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గ్రామపంచాయతీలను సర్పంచ్‌లు(ప్రస్తుతం మాజీ సర్పంచ్‌లు) అప్పులు చేసి అభివృద్ధి చేశారు. చేసిన అప్పులకు వడ్డీలు చెల్లించలేక ఇబ్బందులు పడుతున్నామని మాజీ సర్పంచ్‌లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 12,769 గ్రామపంచాయతీలకు ప్రభుత్వం సుమారు రూ.1600కోట్ల రూపాయల బకాయిలు ఉన్నాయి. వీటిని ప్రభుత్వం విడుదల చేయడంలో తీవ్ర జాప్యం చేస్తుంది. తక్షణమే ఆ బకాయిలను విడుదల చేయాలంటూ గత కొంతకాలం నుంచి మాజీ సర్పంచ్‌లు డిమాండ్ చేస్తున్నారు. 2019-2024 మధ్య కాలంలో సర్పంచ్‌లుగా కొనసాగిన వారి పరిస్థితి దారుణంగా ఉంది. రాష్ట్ర వ్యాప్తంగా సొంత గ్రామ పంచాయతీల పరిధిలో అప్పటి ప్రభుత్వ సూచనల మేరకు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. గ్రామపంచాయతీలలో వీధి దీపాల నిర్వహణ, అంతర్గత మురుగు కాలువల ఏర్పాటు, పల్లె ప్రకృతి వనాలు, రైతు




వేదికలు, వైకుంఠదామాలు, మన ఊరు-మన బడి, పల్లె ప్రగతి, మిషన్ భగీరథ లాంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల భాగస్వామ్యంతో చేపట్టారు. తెలంగాణ గ్రామపంచాయతీలను దేశంలో ఆదర్శంతమైన గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్దడంలో వారు కృషి ఎంతో చేశారు. అదేవిధంగా పారిశుద్ధ్య నిర్వహణలో విప్లవాత్మకమైన మార్పును ప్రవేశపెట్టి ప్రజలతో గ్రామపంచాయతీ సిబ్బందితో మమేకమై గ్రామాలను ఆరోగ్యవంతమైన గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్దారు. అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వం నుంచి సరైన సమయంలో నిధులు అందకపోయినా సొంత గ్రామాన్ని అభివృద్ధి చేయాలని, ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో సొంత డబ్బులు వెచ్చించి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. తాము చేపట్టిన పనులకు అయిన మొత్తాలను ప్రభుత్వం చెల్లించాలని సర్పంచ్‌లు ఎన్నోసార్లు విజ్ఞప్తులు చేశారు. కానీ ఫలితం లేదు. సర్పంచ్‌ల పదవి కాలం పూర్తయి పది నెలలు కావోస్తుంది. గతంలో అధికారంలో ఉన్నప్పుడు, పదవి కాలం పూర్తయిన తరువాత సైతం పెండింగ్ బిల్లులను చెల్లించాలని ఎన్నోసార్లు విజ్ఞప్తులు చేసినప్పటికీ ప్రభుత్వం నిధులను విడుదల చేయలేదు.

మరోవైపు రాష్ట్ర వ్యాప్తంగా గ్రామపంచాయతీలకు నిధులు ఇవ్వకపోవడంతో పరిస్థితి అధ్వాన్న స్థితికి చేరుకున్నాయి. నిధులు లేకపోవడంతో అభివృద్ధితో పాటు రోజువారి పనులు కూడా పెండింగ్ ఉన్నాయి. కనీసం పారిశుద్ధ్య పనులకు సంబంధించి సామాగ్రిని కొనుగోలు చేయలేని అధ్వాన్న స్థితిలో గ్రామాలు ఉన్నాయి. గ్రామలకు పన్నుల రూపంలో ఏవైనా నిధులు వస్తే తప్ప ముందుకు వెళ్లని పరిస్థితులు కనిపిస్తున్నాయి. బ్లీచింగ్ పౌడర్, చీపుర్లు, ఇతర సామాగ్రి కొనుగోలుకు నిధులు లేవు.నఈ విషయంలో ఉన్నత స్థాయి అధికారులను కోరినప్పటికీ ఆశించిన స్థాయిలో స్పందన రావడం లేదని కార్యదర్శులు వాపోతున్నారు. మరోవైపు లక్షలాది రూపాయలు వెచ్చించి కొనుగోలు చేసిన ట్రాక్టర్ల పరిస్థితి అధ్వాన్నంగా మారింది. ట్రాక్టర్లకు సంబంధించిన నిర్వహణ, సర్వీసింగ్, డీజిల్, కనీసం టైర్లలో గాలి నింపేందుకు డబ్బులు లేకపోవడంతో చాలా గ్రామాలలో ట్రాక్టర్లు శిథిలావస్థకు చేరాయి. గ్రామపంచాయతీలకు సొంత ఆదాయం చాలా తక్కువగా ఉంటుంది. అందుకే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అభివృద్ధి కోసం నిధుల కోసం ఎదురుచూస్తుంటారు. గడిచిన పది నెలలుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు రావడం లేదు. దీంతో ఏ పనికైనా నిధులు కావాలంటే తామే సొంతంగా వెచ్చించాల్సిన దుస్థితి ఏర్పడిందని స్థానిక అధికారులు అంటున్నారు. పాలనపరమైన బాధ్యతలు అన్ని తమమీదనే పడుతున్నాయన్నాని వాపోతున్నారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో పాటు మరమత్తు పనులు, ఇతర నిర్వహణ, బాధ్యత, సిబ్బంది జీతభత్యాలు, పన్నుల వసూళ్లు, ఆదాయం, వ్యయం, లావాదేవీలు, నెలవారి చెల్లింపులు ఇలా పలు విషయాలను గ్రామపంచాయతీ కార్యదర్శులు పర్యవేక్షించాల్సి వస్తోంది. మరోవైపు కార్యదర్శులకు కూడా జీతాలు అందడం లేదు.ప్రభుత్వం నిధులు విడుదల చేయక, పన్నుల రూపంలో కూడా నిధులు రాకపోవడంతో పంచాయతీలలో అభివృద్ధి కుంటుపడుతుంది. గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణ మరింత జాప్యం జరిగే అవకాశాలు ఉన్నాయి.. కానీ కులగణన తరువాతే ఎన్నికలు జరగనున్నాయి. ప్రస్తుత పరిస్థితుల్లో కులగణన పూర్తి చేసేందుకు కనీసం మూడు, నాలుగు నెలలు పట్టే అవకాశం ఉంది. ఈ క్రమంలో పంచాయతీ ఎన్నికలు వచ్చే యేడాదిలో నిర్వహించే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. కులగణనతో పాటు రిజర్వేషన్ల ప్రక్రియ, ఎన్నికల ప్రక్రియలు ఇవన్ని పూర్తికావాలంటే కనీసం మూడు నాలుగు నెలలు పట్టే అవకాశం ఉంది. మరోవైపు రాష్ట్ర వ్యాప్తంగా తాము అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశామని, పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సర్పంచ్‌ల సంఘం సచివాలయం ముట్టడి కార్యక్రమం ఉద్రిక్తతలకు సైతం దారితీసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో పోలీసులు చాలామందిని అరెస్టు చేసి పోలీసు స్టేషన్‌లకు తరలించారు. గాంధేయ మార్గంలో తలపెట్టిన నిరసన దీక్షను పోలీసులు అడ్డుతగిలి అక్రమ అరెస్టులు చేయడం సరికాద న్నారు. అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని సర్పంచ్‌లు పేర్కొన్నారు. కాగా సర్పంచ్‌లకు శాసనసభ్యులు మాజీ మంత్రి హరీష్‌రావుతో పాటు పలువురు నేతలు మద్దతు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాలతో పరిస్థితులు, మాజీ సర్పంచ్‌ల పరిస్తితి అగమ్యగోచరంగా తయారైంది.

# ఎండమావేనా!

మణిపూర్

**ఎ.వి.వి ప్రసాద్**

అల్లంత దూరంలో నీటి ఊటలున్నట్లు కనిపిస్తుంది. కానీ దగ్గరకు వెళ్లి చూస్తే అది భ్రమే అని తెలుస్తుంది. అక్కడ ఉన్నది ఇసుకమేట మాత్రమే అన్నది స్పష్టమవుతుంది. దానినే ఎండమావి అంటారు. ఇప్పుడు మణిపూర్‌లో కనిపిస్తున్నవి కూడా అటువంటి ఎండమావులే. అక్కడ శాంతి అనేది ఎండమావిగానే మారిపోయింది. దాదాపు 18 నెలల క్రితం రెండు తెగల మధ్య ముదిరిన జగడం మొత్తం రాష్ట్రాన్నే కాదు దేశాన్నే వణికిస్తోంది. ప్రశాంత పరిస్థితులు నెలకొంటున్నాయనుకొంటుండగా మళ్లీ తుపాకులు పేలుతాయి. బాంబులతో కొన్ని ప్రాంతాలు దద్దరిల్లుతాయి. కేంద్ర దళాలు హుటాహుటిన రంగప్రవేశం చేస్తాయి. ఎక్కడ చూసినా ఉద్రిక్తత తాండవిస్తుంది. అలాంటి భయానక వాతావరణంలో సాధారణ ప్రజలు ఎలా మనుగడ సాగిస్తారు? ఎన్నో వేల మంది అందుకే వలసపోతున్నారు. అటువంటి సాహసం చేయలేక ఉండిపోయినవారు ఏ తుపాకి గుండుకో బలైపోతున్నారు. 2023, మే నెలలో రెండువర్గాల మధ్య పెద్దఎత్తున దాడులు జరిగాయి. కుకీ, మైతీలు చాలా కాలం నుంచే తగవుపడుతున్నా, 18 నెలలుగా మాత్రం ఎక్కువయ్యాయి. దానితో కేంద్రం తన బలగాలను పెద్దఎత్తున మొహరించి పరిస్థితిని అదుపు చేయడానికి ప్రయత్నిస్తోంది. అయితే ఆ ప్రయత్నాలు ఎంతవరకు సఫలమయ్యాయో తెలియదుకాని మిలిటెంట్ వర్గాలు మాత్రం మరింత బలపడ్డాయి. ఆ రెండు వర్గాలు యథేచ్ఛగా ఒక దానినొకటి ఊచకోత కోస్తున్నాయి. తాజాగా రాష్ట్రంలోని జిరిబామ్ జిల్లాలో 11 మంది అనుమానాస్పద మిలిటెంట్లను భద్రతా దళాలు మట్టుపెట్టాయి. దానితో రాష్ట్రమంతా మళ్లీ సెగలు, పొగలు వ్యాపించాయి.

తొలుత బోరోబెక్రా పోలీసు స్టేషన్‌పై మిలిటెంట్లు దాడికి పాల్పడ్డారు. అనేక దుకాణాలకు నిప్పుపెట్టారు. దానితో భద్రతా దళాలు, కుకీ మిలిటెంట్ల మధ్య తారస్థాయిలో ఎదురు కాల్పులు జరిగాయి. ఈ ఘటనలో మొత్తం 11 మంది మిలిటెంట్లు హతమైనట్లు అధికారులు తెలిపారు. కొందరు సిఆర్‌పిఎఫ్ జవాన్లు కూడా గాయపడ్డారు. గత ఆదివారం (10,నవంబరు) మైతీ గ్రామాలపైన కుకీ మిలిటెంట్లు విరుచుకుపడంతో అయిదారు గ్రామాలకు చెందిన ప్రజలు తిరగబడ్డారు. అక్కడి కొండలపై నుంచి తుపాకులు, బాంబులు రవాణా కావడంతో తొలుత



మణిపూర్ హింస

కనిపెట్టలేకపోయినా తరువాత తెలుసుకొని భద్రతాదళాలు కూడా నాలుగు వైపుల నుంచి చుట్టుముట్టి మట్టుపెట్టాలని చూశాయి. గత సోమవారం నుంచి కొండ ప్రాంతాలలో ఉద్రిక్తతలు కూడా అధికమయ్యాయి.

కోతలకాలం కావడంతో పొలాల్లో పనిచేసుకుంటున్న తమతెగవారిని నిర్మూలించడానికి కుకీ వర్గాలు దాడులకు పాల్పడ్డాయని మైతీవర్గాలు ఆరోపించాయి. ఈ విధ్వంసకాండ ఆ తర్వాత మరో రెండు రోజులు కూడా కొనసాగింది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో శాంతిభద్రతల పునరుద్ధరణ కోసమంటూ సాయుధ దళాల చట్టాన్ని (ఎఎఫ్ఎస్పీయె) కేంద్రం మరోసారి ప్రయోగించింది. గతంలో కూడా ఈ చట్టాన్ని ఉపయోగించి, తర్వాత తీసివేసింది. దానికింద ప్రత్యేకంగా నియమితులైన భద్రతా సిబ్బంది అనేక రకాల అరాచకాలకు పాల్పడడం, మహిళలపై అత్యాచారాలకు పాల్పడడంతో కేంద్రం ఆ చట్టాన్ని తొలుత ఉపసంహరించుకొంది. అయితే తాజా ఘటనలు కారణంగా ఆరు పోలీసు స్టేషన్ల పరిధిలో గత గురువారం నుంచి మళ్లీ అమలు చేయడం ఆరంభించింది. రెండువేల మందిపైగా ప్రత్యేక భద్రతా సిబ్బంది ఆయా ప్రాంతాలలో కాపుకాస్తూ రాష్ట్రంలో శాంతి భద్రతల పునరుద్ధరణకు కృషి చేస్తున్నామంటున్నారు. కొండ ప్రాంతాలలోని కుకీలు తమకు ప్రత్యేక హక్కులు కావాలని చాలా సంవత్సరాల నుంచే డిమాండ్ చేస్తున్నారు. రకరకాల ఆందోళనలు చెలరేగినా, 2023 మే నెల నుంచి ఈ ఆందోళనలు హింసాత్మకమయ్యాయి. ఆ ఘటనల్లో దాదాపు 240 మంది మరణించగా, దాదాపు లక్ష మంది నిరాశ్రయులయ్యారీ చేయవలసి ఉంది. అశాంతి ముదిరితే అది విభజనకు దారితీసే ప్రమాదం తలెత్తుతుంది.

కొండ ప్రాంతాల్లో నివసించే కుకీలు, మైదాన ప్రాంతాల్లోని మైతీల మధ్య ఘర్షణలతో పాటు దక్షిణ ప్రాంతంలోని నాగాల సమస్య కూడా మణిపూర్‌ను అతలాకుతలం చేస్తోంది. ఉఖ్రుల్ ప్రాంతంలోని వందలాది మంది నాగాలు రెండు రోజుల క్రితం జరిపిన నిరసన ప్రదర్శనలే ఇందుకు ఉదాహరణ.

'శాంతిని పరిరక్షించండి' అంటూ ఉఖ్రుల్ ప్రాంతం లోని నాగాలు దేశం దృష్టిని ఆకర్షించే విధంగా భారీ ప్రదర్శనలు పెద్ద సంచలనమే సృష్టించాయి. భారత్ మయన్మార్ సరిహద్దులో కంచె వద్దనీ, ప్రత్యేక సాయుధ బలగాలను వెంటనే ఉపసంహరించాలనీ ఈ నాగా శాంతి దళం ప్రధానంగా డిమాండ్ చేస్తోంది. కేంద్రం, మణిపూర్ ప్రభుత్వం వెంటనే తగిన చర్యలు తీసుకొనకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరిస్తోంది. ఈ అంశంపై కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే దృష్టి సారించకపోతే మణిపూర్ మళ్లీ అగ్నిగుండంలా మారుతుంది.

# సింహాళ రాజ్యంలో కొత్తతరం రాక!

శ్రీలంక

**గన్ని మోహన్**


సాంప్రదాయంగా వస్తున్న పార్టీలతో విసిగిపోయిన ద్వీపకల్పదేశం ప్రజలు ఈసారి వామపక్ష భావజాలం మెండుగా ఉన్న నాయకుడిని ఎన్నుకున్నారు. భారత్‌కు కనుచూపుమేరలోనే ఉన్న ద్వీపదేశం శ్రీలంకలో జరిగిన అధ్యక్ష ఎన్నికలు ఆ దేశంలో పాలన మార్పిడిని తెచ్చిపెట్టాయి. తీవ్ర ఆర్థికసంక్షోభంతో రెండేళ్ల నుంచి అతలాకుతలం అయిన ఈ దేశంలో వంశపారంపర్యంగా వస్తున్న పార్టీల పాలనకు ప్రజలు విసిగిపోయారు. ఉవ్వెత్తున ఎగిసిపడిన ఉద్యమంలో ఆనాటి అధ్యక్షుడు రాజపక్షె దేశం వీడివెళ్లాల్సిన పరిస్థితి వచ్చింది. మంత్రులనుసైతం ప్రజలు వీధుల్లో పరుగులు పెట్టించారు. అలాంటి శ్రీలంక దేశంలోజరిగిన ఎన్నికల్లో ఇపుడు కొత్తశకం ప్రారంభం అయింది. దేశంలో స్థిరత్వం రావాలంటే ఒకే పార్టీ అధికారంలోకి రావడం అనివార్యం అయింది. ఈ వారంలోనే ముగిసిన పార్లమెంటు ఎన్నికల్లో మూడొంతుల మెజార్టీ సాధన తప్పనిసరి అయింది. అందువల్లనే ముందస్తు ఎన్నికలకు వచ్చిన అనురకుమారదిస్సనాయకే కూటమి నేషనల్‌పీపుల్స్ పవర్ 159కిపైగా సీట్లు గెలిచింది.ఎన్నికల్లో ఈ ఎన్పీపీ కూటమికి 62శాతం ఓట్లు పోల్ అయ్యాయి. తమిళులు అధికంగా ఉండే జాఫ్నా ప్రాంతంలోకూడా దిస్సనాయకే కూటమికే ఎక్కువ వచ్చాయి. దిస్సనాయకేకు ప్రత్యర్థిగా అధ్యక్ష ఎన్నికల్లో పోటీచేసిన సాజిత్‌ప్రేమదాస కూటమి మొత్తం ఓటమి పాలయింది. ప్రత్యర్థిపార్టీలుగా మారి పోయిన రణిల్ విక్రమ్‌సింఘే పార్టీ కేవలం మూడుస్థానాలకే పరిమితం అయింది. దిస్సనాయకే కూటమికి ఈ పార్లమెంటు ఎన్నికల్లో మూడింట రెండొంతులకుపైగా మెజార్టీ వచ్చింది. గతంలోపాలించిన రాజపక్ష కుటుంబం లోని ముఖ్యసభ్యులతోపాటు సగానికిపైగా పాత ఎంపిలు ఎన్నికల్లో పోటీయే చేయలేదు. మొత్తం 225 స్థానాల్లో 196 సీట్లకు ఎంపిలను ఎన్నుకోవాల్సి ఉంటే మిగిలిన స్థానాలు దామాషా ప్రాతినిధ్యం ప్రకారం ఏపార్టీకి ఎన్ని ఓట్లు వచ్చాయన్న ప్రాతిపదికన సీట్లు కేటాయిస్తారు. అధిక ద్రవ్యోల్బణం, ఆహారం, ఇంధన కొరత కారణంగా ఏర్పడిన రాజకీయ సంక్షోభంతో ప్రజలు రోడ్లపైకి వచ్చారు. రాజపక్ష పదవీచ్యుతి అనంతరం ఆయనస్థానంలో వచ్చిన రణిల్ విక్రమ్‌సింఘే తనకున్న పాలనాపరమైన అనుభవంతో అంతర్జాతీయ సంస్థలనుంచి నిధుల సాయం అందుకోగలిగారు. ఐఎంఎఫ్ నుంచి శ్రీలంకకు మూడు బిలియన్ డాలర్లు అంటే సుమారుగా 25 వేలకోట్ల రూపాయల బెయిలౌట్ ప్యాకేజి లభించింది. శ్రీలంకలో ఏర్పడిన పరిస్థితుల కారణంగా ఆదేశ ఆర్థిక



అనురకుమార దిస్సనాయకే

వ్యవస్థ పతనం అంచుకు చేరి పోయింది. ప్రస్తుతం 2.2శాతం మాత్రమే వృద్ధిలో ఉంది. దేశంలో పేదరికం కూడా పెరిగింది. 25.9శాతానికి పేదరికం పెరిగింది. ఇలాంటి విపత్కరపరిస్థితుల్లో అధ్యక్షపదవి చేపట్టిన దిస్సనాయకేను ప్రజలు మంచి మెజార్టీయే ఇచ్చారు. తక్కువ పన్నులు, వామపక్ష ఆర్థిక విధానాలకు మద్దతుగాజరిగినప్రచారం దిస్సనాయకేకు కలిసొచ్చింది. 50శాతం కంటే తక్కువ ఓట్లతో గెలిచి శ్రీలంకఅ ధ్యక్షుడుగా వచ్చిన మొదటి వ్యక్తి దిస్సనాయకే. జనతా విముక్తి పేరున పార్టీని స్థాపించి అనతికాలం లోనే పలుకుబడి పరపతి ఉన్న పార్టీగా మార్చివేసారు. రాజకీయ సంస్కృతిని మారుస్తానని, గత ప్రభుత్వాల అవినీతిపై చర్యలుంటాయని గెలిపించిన దేశం రుణం తీర్చుకుంటానంటూ ఎన్నికల్లో భారీ ప్రతిజ్ఞలే చేసిన దిస్సనాయకే ఇపుడు తన పార్టీని తిరుగులేని శక్తిగా మార్చేందుకు అహరహం శ్రమించారు. అందుకు తగినట్లుగానే మొత్తం 107 స్థానాల్లో గెలిచారు. మిగిలిన స్థానాల్లోకూడా దామాషా పద్దతిలో తమకే ఎక్కువ రాగలవని ఆయన ధీమా. శ్రీలంకను దశాబ్దాలుగా పాలించిన రాజపక్ష కుటుంబపాలనలో ప్రజలు ఆహార సంక్షోభాన్ని ఎదుర్కొన్నారు. ఉపాధిరంగం కుదేలయింది. అవినీతి రాజ్యమేలడంతోపాటు చైనాతో అంటకాగి అత్యంత ప్రతిష్టాత్మకమైన హంబన్‌తొట్టె అంతర్జాతీయ ఓడరేవును 99 ఏళ్లకు చైనాకు లీజుకిచ్చేసి అంతులేని అవినీతికి పాల్పడ్డారని అప్పట్లో రాజపక్ష కుటుంబంపై ప్రజలు ధ్వజమెత్తారు. సహనం చచ్చిన శ్రీలంక ప్రజానీకం ఒకదశలో అధ్యక్షభవనంపైకి దాడికూడా చేసారు. విదేశాలకు పరారయి అనంతరం తాత్కాలికప్రధాని అభయంతో మళ్లీ దేశానికి వచ్చిన రాజపక్ష కుటుంబం అంటేనే ప్రజలు ఏవగించుకునే పరిస్థితి వచ్చింది. చుక్కలనంటిన నిత్యావసరాల ధరలు, పెట్రోలు డీజిల్ కొరత ఒక్కపూట కూడా తిండికిలేని పరిస్థితులతో కొట్టుమిట్టాడిన శ్రీలంక ప్రజలు ప్రత్యామ్నాయాలను అన్వేషించి దిస్సనాయకే పార్టీని గెలిపించారు. గతపార్లమెంటులో కేవలం మూడేమూడుస్థానాలుసాధించిన జెవీపి ఇపుడు ఎన్పీపీ కూటమిలో కీలకంగా మారింది. దీనికితోడు శ్రీలంక ప్రధానిగా హరిణి అమరసూరియా పాలనపగ్గాలు చేపట్టి దేశాన్ని ఆర్థిక సంక్షోభంనుంచి బయటపడేయడంతోపాటు అప్పుల ఊబినుంచి సింహాళదేశాన్ని ప్రగతిపథం లోకి నడిపించగలరని ప్రజలు విశ్వసించారు. ముందు ధరలను అదుపుచేయడం, ప్రజల జీవనవ్యయాన్ని తగ్గించేదిశగా చర్యలుచే పట్ట డంతోపాటు ఉపాధికల్పన పెంచాలి. అన్నింటి కంటే ముఖ్యంగా ఇపుడు కొత్త పాలకులు అటు చైనాతోను ఇటు భారత్‌లోను అనుసరించే విదేశాంగవిధానం కూడా ఇపుడు ఎంతో ప్రాధాన్యతను సంతరించుకుంది. ఆకోవనుంచి చూస్తే ఇపుడు పిన్నవయస్కుడయిన అనురకుమార దిస్సనాయకే పాలన తీరుకొంత వామపక్ష సంస్కరణలతో ఉంటుందని నిస్సందేహంగా చెప్పుకోవచ్చు. ఎలాంటి భావ జాలం ఉన్నా విపత్కరపరిస్థితిలో వేలాడుతున్న సింహాళ దేశాన్ని మళ్లీ ప్రకాశింపచేయాల్సిన గురుతర బాధ్యత కొత్త పాలకులపైనే ఉంది.


# సాంకేతిక అక్షరాస్యత పెరిగితేనే సార్థకత



సుంకవల్లి సత్తిరాజు

నేటి ఆధునిక ప్రపంచంలో సాంకేతిక పరిజ్ఞానం వినూత్న పోకడలు సంతరించుకుంటున్నది. టెక్నాలజీలో సంభవిస్తున్న మార్పులకు అనుగణంగా ప్రతీ ఒక్కరూ అప్‌డేట్ కావలసిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. అక్షర జ్ఞానం లేని వారిని ఇప్పటివరకు నిరక్షరాస్యులుగా పరిగణిస్తున్నాం. అయితే సాంకేతిక పరిజ్ఞానం పెరిగి,ప్రపంచమంతా డిజిటలైజేషన్ వైపుపరుగులు తీస్తున్న వర్తమానంలో అక్షరాస్యతకు అర్థం మారింది. సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకుని, నిత్యజీవితంలో సంభవిస్తున్న మార్పులకు అనుగుణంగా విద్యను అభ్యసించడం, సాంకేతిక సాధనాల ద్వారా ఇతరులతో కమ్యూనికేషన్ సంబంధాలను నెలకొల్పుకుని, బ్రతుకు దెరువుకు మార్గాలను అన్వేషించుకుని, టెక్నాలజీ ఆధారిత మోసాల నుండి తమను తాము కాపాడుకోవడానికి ప్రయత్నించాలి. సాంకేతిక పరిజ్ఞానం లేని వారిని వర్తమానంలో నిరక్షరాస్యులుగా పరిగణించవలసిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. భవిష్యత్తులో టెక్నాలజీ మరింత కీలక భూమిక పోషించే అవకాశాలున్నాయి. సాంకేతిక విప్లవం విజ్ఞానాన్ని పెంపొందిస్తున్న మాట వాస్తవం. గతంలో మనకు ఏ చిన్నసలహా కావాలన్నా ఇతరులమీద ఆధారపడే వారం. మన అనుమానాలను నివృత్తి చేసే వారికోసం అష్టకష్టాలు పడేవారం. ఇప్పుడా పరిస్థితి లేదు. క్షణాల్లో మన సందేహాలను నివృత్తి చేసుకునేందుకు 'అంతర్జాలం' మంత్రదండంలా మన ముందు ప్రత్యక్షమోతున్నది. ఇందుగలడందు లేడను సందేహంబొలదన్నట్లుగా ....మన సందేహాలకు సమాధానాలిచ్చే సకల విజ్ఞాన సమాహారంలా "అంతర్జాలం" క్రియాశీల పాత్ర పోషిస్తున్నది. టి.విలు, మొబైల్ ఫోన్లు, కంప్యూటర్లు సాంకేతిక రంగంలో పెనుమార్పులకు నాంది పలికాయి. సాంకేతిక విప్లవం మానవ జీవితాన్నే మార్చేసింది.సాంకేతిక పరికరాల వలన నేటి ప్రపంచమే మన చేతిలో ఇమిడిపోయింది. సాంకేతిక సాధనాలు మన నిత్య జీవితంలో అంతర్భాగమైపోయాయి. అయితే సాంకేతిక విద్యను సరైన దారిలో నడిపించకపోతే లాభాలకంటే నష్టాలే అధికంగా ఉంటాయి. విద్యతో వివేకాన్ని పెంపొందించుకోవచ్చు అహంకారాన్ని అలవరచుకోవచ్చు. అలాగే సాంకేతిక విద్యా నైపుణ్యంతో నిర్మాణాత్మకమైన ఆలోచనలను పెంపొందించుకోవచ్చు టెక్నాలజీని విధ్వంసానికీ వినియోగించవచ్చు. మన ఆలోచనా విధానంలోనే సర్వం ఇమిడిఉన్నది. సద్వినియోగంతో అభివృద్ధిని పెంపొందించవచ్చుదుర్వినియోగంతో పతనాన్ని కొని తెచ్చుకోవచ్చు. తాను చెడిందే కాకుండా ఇతరులను చెడగొట్టడానికి కూడా సాంకేతిక విద్య నేడు అందుబాటులో ఉంది. నేటి యువత సాంకేతిక పరిజ్ఞానాన్ని సక్రమంగా ఉపయోగించుకోవడం లేదు. విజ్ఞానాన్ని వినాశనానికి ఉపయోగించడం దారుణం.

ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో సాంకేతిక పరిజ్ఞానం విరివిగా ఉపయోగపడుతున్నది. క్షణాలమీద పనులన్నీ జరిగిపోతున్నాయి. గతంలో తంతితపాలా ద్వారా సమాచారాన్ని అందించడానికి వారాలతరబడి ఎదురు చూసేవాళ్లం. ఇప్పుడు చరవాణి ఆ పరిస్థితిని తారుమారు చేసి, సత్వరమే మన సందేశాలను ఇతరులకు చేరవేసే సౌలభ్యం ఏర్పడింది. ప్రమాదాలకైనా, ప్రమోదాలకైనా చరవాణి వినియోగం తప్పనిసరైనది. ఇలాంటి సాంకేతిక విప్లవ పరిణామాలను యువత సరైన రీతిలో వినియోగించడం లేదు.సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి రావడంతో మానవ మేథస్సుకు పదును పెట్టడం తగ్గిపోయింది. ఆలోచనా విధానం మారిపోయింది. పుస్తకపఠనం తగ్గిపోయి, అంతర్జాల విన్యాసం పెరిగి పోయింది. వాట్సప్, ఫేస్బుక్, ఇన్ స్టా, ట్విట్టర్,ఎక్స్‌ల వాడకం పెరిగింది. మంచి కోసం ఉపయోగపడవలసిన సాంఘిక మాధ్యమాలు అసభ్యతకు, అశ్లీలతకు దారితీస్తున్నాయి. అన్ని రంగాలలోను ఈ సాంకేతిక విప్లవ పైశాచికత్వం కట్టలు తెంచుకుని కరాళనాట్యం చేస్తున్నది. విద్యాధికులు కూడా సాంఘిక మాధ్యమాలను దుర్వినియోగపరచడం సభ్యతకు తిలోదకాలివ్వడమే.ఇక విద్యార్థులలో మొబైల్ వాడకం విచ్చలవిడిగా పెరిగిపోయింది. కొంతమంది యువతకు పగలూ రాత్రీ అనే తేడా లేకుండా కూర్చున్నా, నిలుచున్నా,



నడుస్తున్నా మొబైల్ ఛాటింగే తప్ప మరో ధ్యాస లేదు. అనుక్షణం మొబైల్‌లోనే మునిగిపోయి, అదే జీవితమనే భ్రమలో బ్రతుకుతూ బద్ధకస్తులుగా, సోమరిపోతుల్లా మానసిక రోగుల్లా తయారౌతున్నారు.ఇలాంటి పరిస్థితుల్లో సాంకేతిక రంగంలో వస్తున్న వికృత పోకడలపై మంచీ చెడూ తార తమ్యం తెలిసేలా నేటి విద్యార్థులకు, యువతకు దిశానిర్దే శం చేయాలి. సాంకేతిక విద్య నిర్మాణాత్మకమైన కార్యక్ర మాలకే గాని నైతిక విలువల విధ్వంసానికి వినియోగించరా దనే సత్యాన్ని విశదీకరించాలి.నేటి సాంకేతిక ప్రపంచంలో అనైతికత విశృంఖల విహారం చేస్తున్న మాట యథార్థం. సామాజిక మాధ్యమాలు మనుషుల మధ్య దూరం తగ్గించినా మనసుల మధ్య దూరం పెంచేసాయి. మానవ సంబంధాలకు విఘాతం కలిగింది. విలువలు నశించాయి. ఎక్కడో విదేశాల్లో కూర్చుని సాంకేతిక పరిజ్ఞానం సాయంతో మోసాలకు పాల్పడుతూ, కోట్లు కూడ బెట్టి విలాసాల్లో మునిగి తేలుతున్న వారు కోకొల్లలు. 'కాదేదీ కవిత కనర్హం' అన్నట్లుగా మోసాలకు,అక్రమ ధనార్జనకు అన్ని మార్గాలను అవలంభిస్తున్నారు.అడ్డదార్లు తొక్కుతున్నారు. మొబైల్ ఫోన్ల ద్వారా ఓ.టి.పి లు అడగడం, లింక్ లను పంపించి క్లిక్ చేయమనడం ద్వారా డబ్బులు కాజేయడం వంటి ఆర్థిక నేరాలు జరుగుతున్నాయి. అపరిచిత వ్యక్తులు వాట్సాప్, ఫేస్ బుక్, ఇన్ స్టా గ్రాంల పలకరింపులతో దగ్గరై మోసాలకు పాల్పడుతున్నారు. నేటి కాలంలో యూట్యూబ్ ద్వారా, రీల్స్ ద్వారా చదువు లేని వారు సైతం లక్షల్లో డబ్బు సంపాదిస్తున్నారు. చదువుకున్న యువతకు ఉద్యోగ కల్పన కష్ట సాధ్యమైన తరుణంలో సోషల్ మీడియా సంపాదనకు ఒక వేదికగా మారింది. ఇందులో తప్పు పట్టవలసిన అవసరం లేదు. అయితే జుగుప్సాకరమైన కంటెంట్‌ను కొంతమంది సామాజిక మాధ్యమాల్లో చొప్పిస్తూ, సమాజానికి తీవ్రమైన అన్యాయం చేస్తున్నారు. మొబైల్ ఫోన్లు బాలలకు కూడా అందుబాటులోకి వచ్చిన తరుణంలో సోషల్ మీడియా వారిపై విస్తృత ప్రభావం చూపెడుతున్నది. మొబైల్ ఫోన్ల మాయాజాలంలో జనం తలమునకలై పరవశించి పోతున్నారు. మంచి చెడుల విచక్షణ నేటి యువత పట్టించుకోవడం లేదు. కేవలం డబ్బు సంపాదించడానికే చదువులన్న ధోరణి ప్రబలిపోయింది. నీతిని బోధించే చదువులు అంతరించి పోయాయి. టెక్నాలజీ పెరిగినా, దానిని సక్రమ పంథాలో వినియోగించాలన్న జ్ఞానం లోపించడం వలన, మోసంతో నైనా కోట్లు కూడబెట్టాలనే దురాశ ప్రబలడం వలన అత్యున్నత సాంకేతిక పరిజ్ఞానం సైబర్ నేరాలకు దారితీస్తున్నది. ఆర్థికపరమైన మోసాలకు పాల్పడడం, స్త్రీలను హింసించడం, బ్లాక్ మెయిలింగ్ కు పాల్పడడం వంటి చర్యల ద్వారా సాంకేతికత అనైతికతకు దారితీస్తున్నది. పుస్తకాలను చదవడం వదిలేసి "గూగూల్ సెర్చ్ ఇంజన్" పై ఆధారపడుతున్నారు. గ్రంథ పఠనం పై ఆసక్తి తగ్గి, సాంఘిక మాధ్యమాలపై అభిరుచి పెరిగి మానసికం గా అనేక కష్టాలు కొని తెచ్చు కుంటున్నారు. గణితంతో పని లేదు. గడియారాల అవసరం లేదు. కాలిక్యులేటర్లకు కూడా కాలం చెల్లింది. క్యాలెండర్లు,కాలిక్యులేటర్లు, సమయం, అలారం అన్నీ మొబైల్ ఫోన్లలో నిక్షిప్తం చేయబడ్డాయి. లక్షల జీతం ఆర్జిస్తున్న వారికి సైతం కనీస గణితం రాదు. ప్రతీ చిన్న విషయానికి మొబైల్ ఫోన్లు చూసే అలవాటు ఏర్పడింది. మెదడుకు చురుకుదనం లేదు. మేథస్సుకు పదును పెట్టే అవకాశం లేక మొద్దు బారిన మెదళ్ళు తయారౌతున్నాయి. యువతలో పెరిగిన మొబైల్ వ్యాపకం, సోషల్ మీడియా ప్రభావం నైతిక పతనం వైపు పరుగులు పెట్టిస్తున్నది. ప్రస్తుతం మనకు అందుబాటులో ఉన్న సాంకేతిక వ్యవస్థలను, మొబైల్ ఫోన్లను, నిర్మాణాత్మకంగా,సమాజ ప్రగతికి,వ్యక్తిగత అభివృద్ధికి, విద్యకు, ఉపాధికి, ఉన్నతమైన కెరీర్ నిర్మాణానికి సక్రమమైన పద్ధతిలో వినియోగించుకోవచ్చు. అలా కాకుండా దేశం, ప్రపంచం ఏమైనా ఫర్వా లేదు. తమ సరదాలు, తమ ఉన్మాద చేష్టలే తమకు ముఖ్యమని భావించి, ఇదే తరహా లో సామాజిక మాధ్యమాలను దుర్వినియోగ పరిస్తే ఇక సమాజంలో తావుండదు. మానవ జ్ఞానంపై కారుమబ్బులు కమ్ముకుంటే, సాంకేతికతను అనైతికత కార్యకలాపాల కోసం వినియోగిస్తే, భవిష్య పరిణామాలు తీవ్రంగా ఉంటాయి. ప్రపంచ దేశాలు ఈ విషయంలో తగిన జాగరూకత వహించాలి.

# ప్రభుత్వ ఉద్యోగాల్లో కోత తప్పదు

## వివేక్ రామస్వామి కీలక సంకేతాలు

### వైట్‌హౌస్ ప్రెస్ సెక్రటరీగా కరోలిన్ లెవిట్

**వాషింగ్టన్, నవంబరు 16:** అమెరికా అధ్యక్షుడుగా ఎన్నికైన రిపబ్లికన్ నాయకుడు డొనాల్డ్ ట్రంప్ తన కేబినెట్‌లో భారత సంతతికి చెందిన వివేక్ రామస్వామికి కీలకబాధ్యతలు కేటాయించారు. ఈక్రమంలోనే వివేక్ వ్యాఖ్యలు ఇపుడు చర్చనీయాంశం అయ్యాయి. అగ్రరాజ్య ప్రభుత్వ ఉద్యోగాల్లో భారీగా కోతలు విధించే అవకాశం ఉందని ఆయన అన్నారు. ఫ్లోరిడాలోని ట్రంప్ ఎస్టేట్ మారలాగోలో జరిగిన ఒక కార్యక్రమంలో వివేక్ రామస్వామి కూడా పాల్గొన్నారు. అక్కడే వివేక్ మాట్లాడుతూ లక్షలమంది ఫెడరల్ బ్యూరోక్రాట్లను బ్యూరోక్రసీనుంచి సామూహికంగా తొలగించే స్థాయిలో తనతోపాటు ఎలాన్ మస్క్ కూడా సిద్ధంగా ఉన్నామని, అలా ఈ దేశాన్ని పరిరక్షించాలనుకుంటున్నట్లు ఉద్యోగుల కోతలపై ముందే సంకేతాలిచ్చారు. ఎలాన్ మస్క్ గురించి తెలుసోలేదో కానీ ఆయన ఉలి తీసుకురాలేదు. రంపం తెచ్చారు. మేం దాన్ని బ్యూరోక్రసీకి వాడాలనుకుంటున్నామని నాలుగేళ్లలో మన దేశ ఆర్థిక పరిస్థితి దిగజారుతో పస్తోందని, మనం ఇపుడు పతనం అంచున ఉన్నామని ఆయన గుర్తుచేసారు. ఈపరిస్థితుల్లో మనం ఎంత మాత్రం కొనసాగకూడదని మందిరోజులు ముందున్నాయన్నారు. అమెరికాలో కొత్తదొమ్మ పొడుస్తోందని నిబద్ధత, కఠిన శ్రమతో దేశాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు మేం సిద్ధం అవుతున్నామన్నారు. జాతితో సంబంధం లేకుండా నైపుణ్యం కలిగిన వ్యక్తులకు ఉద్యోగాలు కల్పించాలన్నదే మా ఆశయమని రామస్వామి అన్నారు. అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించిన ట్రంప్ తన గెలుపుకోసం కృషిచేసిన వారిని కీలక పదవుల్లో నియమిస్తున్నారు. ఈక్రమంలోనే టెస్లా



అధిపతి ఎలాన్‌మస్క్ భారత సంతతికి చెందిన పారిశ్రామికవేత్త వివేక్‌రామస్వామిలకు తన కమిటీలో చోటు కల్పించారు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియన్సీ(డోజ్)కు సంయుక్త సారథులుగా నియమించారు. ప్రభుత్వ వ్యవస్థలో వీరు కీలక మార్పులు తీసుకురానున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఈ డోజ్ విభాగం కోసం ఉద్యోగుల నియామకాలు కూడా ప్రారంభించారు. ఈ అంశం సోషల్ మీడియాలో ఎక్కువ పోస్ట్ ఇపుడు వైరల్ అవుతోంది. మస్క్, వివేక్‌లు 80 గంటలు పనిచేసేవారు సైపై ఐక్యం ఉన్నవారు దరఖాస్తు చేసుకోవాలని పోస్టులో స్పష్టం చేయడం చర్చనీయాంశంగా మారింది.


ఇపుడు శ్వేతసౌధం మీడియా కార్యదర్శిగా పిన్నవయస్కురాలైన మహిళను నియమించారు. 27 ఏళ్ల కరోలిన్ లెవిట్‌ను నియమిస్తున్నట్లు ప్రకటించారు. వచ్చే ఏడాది జనవరి 20న ట్రంప్ అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేయగానే కరోలిన్ తన బాధ్యతలు చేపడతారు. అమెరికా చరిత్రలోనే ఈ బాధ్యతలు నిర్వర్తించనున్న అతిచిన్న వయస్కురాలుగా లెవిట్ ని తెలిసింది. ఎన్నికల సమయంలో ట్రంప్ ప్రచారానికి జాతీయ మీడియా కార్య దర్శిగా కరోలిన్ పనిచేసారు. అంతకుముందు ట్రంప్ హయాంలో వైట్‌హౌస్‌లో అసిస్టెంట్ ప్రెస్ సెక్రటరీగా కూడా పనిచేసారు.

# భారత్ అధికారులతో అర్ష్ దల్లా అరెస్టుపై చర్చలు

## కెనడా విదేశాంగ మంత్రి మెలానీ జోలీ



**ఒట్టావా, నవంబరు 16:** భారత ప్రభుత్వం టెర్రరిస్టుగా ప్రకటించిన ఖలిస్తానీ వేర్పాటువాది అర్షదీప్ సింగ్ అలియాస్ అర్ష్ దల్లాను కెనడా పోలీసులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. అతడిని తమకు అప్పగించాలని ఇటీవల కెనడాను భారత్ కోరింది. ఈ విషయంపై కెనడా విదేశాంగ మంత్రి మెలానీ జోలీ స్పందిస్తూ అతడిని అప్పగించే విషయమై భారత విదేశాంగ మంత్రి జైశంకర్‌తో చర్చిస్తున్నట్లు పేర్కొన్నారు. శుక్రవారం పెరూలోని లిమాలో జరిగిన ఆసియా-పసిఫిక్ ఆర్థిక సహకార వార్షిక శిఖరాగ్ర సమావేశంలో మెలానీ జోలీ మాట్లాడుతూ ప్రస్తుతం అర్ష్ దల్లా కేసులో విచారణ జరుగుతోందని కాబట్టి ఆ విషయమై ఎటువంటి వ్యాఖ్యలు చేయదలుచుకోలేదని అన్నారు. అతడికి సంబంధించి ఏవైనా విచారణలు చేయాల్సి ఉంటే భారత దౌత్యవేత్తలతో చర్చలు జరుపుతామని తెలిపారు. అక్టోబరు 27, 28 తేదీల్లో మిల్టన్ పట్టణంలో కాల్పులు జరిగిన ఘటనలో సింగ్ ప్రమేయం ఉన్నట్లు గుర్తించిన కెనడా ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలు, పోలీసులు అతడిని అరెస్టు చేశారు. పంజాబ్‌లోని మోగా జిల్లాకు చెందిన దల్లాపై భారత్‌లో హత్య, వేధింపులు, అపహరణ సహా పలు కేసులు ఉన్నాయి. గతేడాది జనవరిలో భారత ప్రభుత్వం అతడిని ఉగ్రవాదిగా ప్రకటించింది. పెద్ద మొత్తంలో డ్రగ్స్, ఆయుధాల స్మగ్లింగ్‌లో ఇతడి పాత్ర ఉందని కేంద్ర హోంమంత్రిత్వశాఖ కూడా తెలిపింది. దల్లాకు సంబంధించిన పలు కేసులను జాతీయవిచారణ సంస్థ దర్యాప్తు చేస్తోంది. ఖలిస్తానీ ఉగ్రవాది, గుర్తుతెలియని వారి కాల్పుల్లో హతమైన నిజ్జర్‌కు దల్లా సన్నిహితుడు.




# తమిళనాడులో పెరుగుతున్న శీతాకాలం వైరస్‌లు

**చెన్నై, నవంబరు 16:** శీతాకాలం ప్రవేశించి ఉష్ణోగ్రతలు తగ్గుతూ చలిపెరగడంతో వైరస్ కేసులు కూడా అదేస్థాయిలో పెరుగుతున్నాయి. 75శాతానికి పైగా ఇన్ఫ్లుయెంజా కేసులు పెరుగుతున్నట్లు వైద్య అధికారులు గుర్తించారు. తమిళనాడులోని 38 జిల్లాల్లో 326 మందిపై పరిశీలననిర్వహిస్తే ఇన్ఫ్లుయెంజా ఎహెచ్‌1ఎన్‌1, ఎహెచ్3ఎన్2 ఇన్ఫ్లుయెంజా బితో సహా పదిరకాల వైరస్‌లను గుర్తించారు. ఎక్కువగా జలుబు దగ్గు శ్వాసకోశ ఇబ్బందులు ఎదురవుతున్నాయి. 75.4శాతం మందికి జలుబు సోకిందని, ఇందుకు వైరస్‌లే కారణమని 44శాతం మందికి ఇన్ఫ్లుయెంజా వైరస్‌లు సోకినట్లు వైద్య అధికారులు తెలిపారు. అంటువ్యాధుల రేటు అంత భారీ స్థాయిలో లేకపోవడంతో ఆసుపత్రుల్లో ఇన్‌పేషెంట్లుగా కాకుండా ఓపిడి విభాగంలోనే చికిత్సలు అందిస్తున్నారు. రోగులు కూడా ఔట్‌పేషెంట్ చికిత్సకే మొగ్గుచూపిస్తున్నారు. వర్షాకాలంలో ఈవైరస్ ఎక్కువగా వ్యాపిస్తుందని భయపడేంత నష్టం లేదని ప్రజారోగ్యశాఖ స్పష్టం చేసింది.

# గత పాలకుల పాలసీలు ఓటుబ్యాంకు రాజకీయాల కోసమే

## ప్రధాని నరేంద్రమోడీ ధ్వజం

**న్యూఢిల్లీ, నవంబరు 16:** ఓటుబ్యాంకు రాజకీయాలకోసమే గత ప్రభుత్వాలు పాలసీలు తెచ్చాయని తాము అధికారంలోకి వచ్చాకే ప్రభుత్వంపైప్రజల నమ్మకాన్ని పునరుద్ధరించామని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. శనివారం జరిగిన ఒక సదస్సులోప్రధాని మాట్లాడుతూ ఉగ్రవాదం తదితర అంశాలను తమ ప్రభుత్వం ఎలా ప్రతిఘటిస్తున్నదీ వివరించారు. సదస్సు ప్రాంగణంలో ప్రదర్శించిన 26/11 ముంబయి పేలుళ్ల కథనాలను మోడీ వీక్షించారు. తర్వాత మాట్లాడుతూ ఆ సమయంలోభారత ప్రజలు సురక్షితంగా లేరని చెప్పేందుకు కొందరు ఉగ్రవాదాన్ని ఉపయోగించేవారని, కానీకాలం మారిందని, ఇపుడు ఉగ్రవాదులు వారి సొంత గడ్డపైనే అభద్రతాభావంతో ఉంటున్నారని, భయం భయంగా బతుకుతున్నారని, ఇక వారు మనల్ని ఎప్పటికీ భయపెట్టలేరని చెప్పిన మోడీ అదే సమయంలో విపక్షాలపై విమర్శల దాడిచేసారు. ఇపుడు ప్రపంచంలోని చాలా దేశాల్లో ఎన్నికల తర్వాత ప్రభుత్వాలు మారుతున్నాయని కానీఈ దేశ ప్రజలు మమ్మల్ని నమ్మి మూడోసారి అవకాశం ఇచ్చారని, గత ప్రభుత్వాలు ఓటుబ్యాంకు రాజకీయాలకోసం పాలసీలను తీసుకొచ్చాయని, ఆపరిస్థితిని మేం పోగొట్టామని ప్రభుత్వంపై ప్రజల విశ్వాసాన్ని పునరుద్ధరించామని, మా విధానాలతోప్రజలను ఆశావహ దృక్పథంవైపు నడిపిస్తున్నట్లు చెప్పారు. ప్రజలచేత



ప్రజలకొరకు, ప్రజలే అనే మంత్రంతో మా ప్రభుత్వం ముందుకు సాగుతోందని, ప్రజల కోసం ఎక్కువగా ఖర్చుచేయాలని వారి కోసం ఎక్కువగా పొదుపుచేయాలనేదే మా విధానం అని మోడీ అన్నారు.

# డొనాల్డ్ ట్రంప్‌ను హతమార్చే యోచన లేదు

## అమెరికాకు ఇరాన్ సందేశం

**టెహ్రాన్, నవంబరు 16:** అమెరికా అధ్యక్ష ఎన్నికల సమయంలో రిపబ్లికన్ నేత డొనాల్డ్ ట్రంప్‌పై వరుస హత్యాయత్నాలు తీవ్ర కలకలం రేపాయి. దీని వెనుక ఇరాన్ హస్తం ఉన్నట్లు అప్పట్లో ఆరోపణలు రావడంతో అగ్రరాజ్యం గట్టిగా హెచ్చరించింది. ఈ క్రమంలోనే టెహ్రాన్ స్పందిస్తూ.. తమకు అలాంటి ఉద్దేశం లేదని చెప్పింది. ఈ మేరకు బైడెన్ సర్కారుకు సందేశం పంపినట్లు తాజాగా న్యూయార్క్ టైమ్స్ కథనం వెల్లడించింది. అధ్యక్ష ఎన్నికల ప్రచారంలో ట్రంప్‌పై రెండుసార్లు హత్యాయత్నాలు జరిగాయి. దంతో అప్పట్లో ఆయన ప్రచార బృందం ఓ ప్రకటన విడుదల చేసింది. 'యుఎస్‌లో అస్థిరత, గందరగోళాన్ని సృష్టించాలని ఇరాన్ ప్రయత్నిస్తుంది. మాజీ అధ్యక్షుడు ట్రంప్‌నకు కచ్చితమైన ముప్పు ఉన్నట్లు ఇంటెలిజెన్స్ కార్యాలయం హెచ్చరించింది' అని అందులో పేర్కొంది. ట్రంప్ హయాంలో 2020లో జరిగిన ఇరాన్ మేజర్ జనరల్ ఖాసీం సులేమానీ హత్యకు ప్రతీకారంగానే టెహ్రాన్ ఈ కుట్రలకు పాల్పడుతున్నట్లు కథనాలు వెలువడ్డాయి. ఈ క్రమంలోనే ఈ యేడాది సెప్టెంబరులో బైడెన్ ప్రభుత్వం టెహ్రాన్‌కు గట్టి హెచ్చరికలు చేసింది. ట్రంప్‌నకు హానీ తలపెట్టాలని



చూస్తే దాన్ని యుద్ధాన్ని ప్రేరేపించే చర్యగా పరిగణించాల్సి వస్తుందని హెచ్చరించింది. దీనికి ఇరాన్ స్పందిస్తూ అక్టోబరులో తమ వివరణ పంపించినట్లు తాజా కథనం వెల్లడించింది. 'సులేమానీ హత్య నేరపూరిత చర్యే. అయితే దీనిపై మేం అంతర్జాతీయ న్యాయ మార్గాల్లోనే పోరాటం చేస్తాం.అంతేగానీ, హింస్మాతక ఘటనతో ప్రతీకారం తీర్చుకోవాలనుకోవట్లేదు. ట్రంప్‌ను హత్య చేసే ఉద్దేశం మాకు లేదు' అని ఇరాన్ తమ సందేశంలో పేర్కొన్నట్లు తెలు స్తోంది. ఈ మెసేజ్‌ను ఇరాన్ అధికారులు కూడా ధ్రువీకరించినట్లు సదరు కథనం తెలిపింది. దీనిపై అగ్రరాజ్య అధికారులు ఇంకా స్పందించనప్పటికీ టెహ్రాన్ సుప్రీంలీడర్ అయతుల్లా అలీ ఖమేనీ నుంచే ఈ సందేశం వచ్చినట్లు సమాచారం.

# మంత్రులు,ఎమ్మెల్యేల ఇళ్లపై జనం దాడి

## కిడ్నాప్‌లు, హత్యలపై ధ్వజమెత్తిన మణిపూర్ ప్రజలు



**ఇంఫాల్, నవంబరు 16:** కిడ్నాప్‌కు గురయిన మహిళలు, పిల్లల హత్యలపై పెల్లుబికిన నిరసనతో మంత్రులు, ఎమ్మెల్యేల ఇళ్లపై జనం దాడులు చేసారు. న్యాయంకోసం డిమాండ్‌చేసారు. కుకీ, మైయిటీ జాతుల వైరంలో రగులుతున్న మణిపూర్‌లో మళ్లీ హింస ప్రజ్వరిల్లింది. గతవారం జిరిబామ్‌లోని బోకోబెరాలో కుకీ మిలిటెంట్లు దాడిచేసారు. కొందరు మహిళలు, పిల్లల్ని కిడ్నాప్ చేసారు. ఈ సందర్భంగా భద్రతా దళాలతో జరిగిన ఎన్‌కౌంటర్‌లో పదిమంది కుకీ మిలిటెంట్లు చనిపోయారు. కిడ్నాప్ అయిన ఒకే కుటుంబానికి చెందిన మహిళలు, పిల్లలతోసహా ఆరుగురిని కుకీ మిలిటెంట్లు దారుణంగా హత్యచేసారు. ముగ్గురి మృతదేహాలు శుక్రవారం రాత్రి నదిసమీపంలో కనిపించాయి. మృతుల్లో ఒక మహిళ ఒకచిన్నారి ఉన్నారు. దీనితో మైయిటీ వర్గానికి చెందిన ప్రజలు రాజధాని ఇంఫాల్‌లో శనివారం భారీ నిరసన చేపట్టారు. తమ వర్గం హత్యలపై న్యాయ విచారణచేయాలని డిమాండ్ చేసారు. ఇద్దరు మంత్రులు, ముగ్గురు ఎమ్మెల్యేల ఇళ్లపై దాడులు చేసారు. ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ మంత్రి సపమ్ రంజన్ నివాసంపై గుంపు దాడికి పాల్పడింది. పశ్చిమ ఇంఫాల్ జిల్లాలోని సగోల్ బండ్‌ప్రాంతంలో సీఎం ఎన్ బీరేన్‌సింగ్ అల్లుడు బిజెపి ఎమ్మెల్యే ఆర్కే ఇమో నివాసం ముందు కూడా ఆందోళనకారులు నిరసన తెలిపారు. హత్యలపై ప్రభుత్వం స్పందించాలని నిందితులను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేసారు. అలాగే కైషామ్‌థాంగ్ నియోజకవర్గం స్వతంత్ర ఎమ్మెల్యే సపం నిషికాంత సింగ్‌ను కలిసేందుకు ఆయన నివాసానికి నిరసనకారులు చేరుకున్నారు. అయితే రాష్ట్రంలో ఆయన లేరని చెప్పడంతో ఆ ఎమ్మెల్యేకు చెందిన పత్రికా కార్యాలయం భవనంపై దాడిచేసారు. ఈ నిరసనల క్రమంలో మణిపూర్‌లోని కొన్ని జిల్లాల్లో నిరవధిక నిషేధిత ఆంక్షలు ప్రకటించారు. ఇంఫాల్ వెస్ట్, ఈస్ట్,బిష్ణుపూర్, తౌబాల్, కక్చింగ్, కాంగ్‌పోక్పి, చుర్‌చంద్‌పూర్‌లో రెండురోజులపాటు, మొబైల్ ఇంటర్నెట్ సేవలు బంద్ చేసారు.

# మస్క్‌కు రష్యాతో ఉన్న సంబంధాలపై విచారణ చేపట్టాలి

## డెమొక్రటిక్ సెనేటర్ల డిమాండ్

**వాషింగ్టన్, నవంబర్ 16:** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈ విజయంకోసం స్పేస్‌ఎక్స్ అధినేత ఎలాన్ మస్క్ తీవ్రంగా కృషి చేశారు. దీంతో ఆయనకు ట్రంప్ కీలక బాధ్యతలు అప్పగించారు. మస్క్‌తో పాటు భారత సంతతికి చెందిన పారిశ్రామికవేత్త వివేక్ రామస్వామిలను డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియెన్సీ సంయుక్త సారథులుగా నియమించారు. మరోవైపు మస్క్‌పై డెమోక్రటిక్ నేతలు గుర్రుగా ఉన్నారు. రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో ఆయన బంధంపై సమీక్ష చేపట్టాలని ఇద్దరు డెమోక్రటిక్ సెనెటర్లు బైడెన్ అడ్మినిస్ట్రేషన్‌ను డిమాండ్ చేశారు. రష్యన్ అధికారులను మస్క్ గత రెండేళ్లుగా కలుస్తున్నారని నివేదికలను ఉటంకిస్తూ వీటిపై సమీక్ష చేపట్టాలని సెనెటర్లు జీన్ షాహీన్, జాక్ రీడ్ జస్టిస్ డిపార్ట్‌మెంట్, పెంటగాన్ సంస్థలకు లేఖ రాశారు. ఈ ఇద్దరు సెనెటర్లు ఆర్మ్‌డ్ సర్వీసెస్ కమిటీకి నేతృత్వం వహిస్తున్నారు. ఈ సంబంధాలు జాతీయ భద్రతకు ముప్పు అని వారు పేర్కొన్నారు. స్పేస్ ఎక్స్‌కు, ప్రభుత్వానికి మధ్య జరిగిన ఒప్పందాలపై దర్యాప్తు చేపట్టాలని కోరారు. బిలియన్ డాలర్ల మేర మస్క్ లబ్ధి



పొందారని ఈ వ్యవహారం ఆయన విశ్వసనీయతపై తీవ్రమైన ప్రశ్నలు లేవనెత్తుతోందని వారు లేఖలో పేర్కొన్నారు. రష్యా ప్రభుత్వ అధికారులకు, సెక్యూరిటీ క్లియరెన్స్ ఉన్న ఏ వ్యక్తికి మధ్య సంబంధాలైనా అమెరికా భద్రతను ప్రమాదంలో పడేసే అవకాశం ఉందని వారు పేర్కొన్నారు. మాస్కోతో మస్క్ సంబంధాలపై గత నెల వాల్‌స్ట్రీట్ జర్నల్ కథనాలు ప్రచురించిన అనంతరం చాలామంది డెమోక్రటిక్ నేతలు ఈ వ్యవహారంపై విచారణ చేపట్టాలని బహిరంగంగా కోరుతున్నారు. అయితే దీనిపై దర్యాప్తు చేపట్టాలని అధికారులకు లేఖరాయడం ఇదే తొలిసారి. ఈ వ్యవహారంపై ఇటు స్పేస్ ఎక్స్‌గానీ, అటు పెంటగాన్ గానీ స్పందించలేదు. అయితే ఈఆరోపణలు ఎవరు చేస్తున్నారో తాను కనిపెడతానని ఎక్స్ వేదికగా మస్క్ స్పందించారు.

# శిరోమణి అకాలిదళ్ చీఫ్ పదవికి సుఖ్‌బీర్‌సింగ్ రాజీనామా



**చండీఘడ్, నవంబరు 16:** శిరోమణి అకాలి దళ్‌పార్టీ అధ్యక్షపదవికి సుఖ్‌బీర్‌సింగ్ బాదల్ రాజీనామాచేసారు. ఆ పార్టీప్రతినిధి డాక్టర్ దల్జీత్‌సింగ్ చీమా ఈ విషయాన్ని ప్రకటించారు. ఇటీవలే సిక్కుమత పెద్దలు సుఖ్‌బీర్‌ను ధనకాయ్‌గా డిక్లేర్‌చేసారు. ఆకేసులో ఆయనకు శిక్షపడాల్సి ఉంది. సిక్కుమత సూత్రాలను ఉల్లంఘించినవారిని ధనకాయ్‌గా పిలుస్తారు. ఆకేసులో దోషిగా తేలితే ఆ మతాచారం ప్రకారం శిక్షలువేస్తారు. ఇటీవలే సుఖ్‌బీర్ కుడిపాదానికి ఇటీవల సర్జరీ కూడా జరిగింది. పార్టీ వర్కింగ్ కమిటీకి సుఖ్‌బీర్‌సింగ్ రాజీనామాను అందించినట్లు సీనియర్ నాయకుడు దల్జీత్‌సింగ్ తెలిపారు. దీనితో కొత్త అధ్యక్షుడి ఎన్నికకు రూటు క్లియర్ అయిందని అన్నారు. తన నాయకత్వంపై నమ్మకం ఉంచిన పార్టీ నాయకులు, కార్యకర్తలకు సుఖ్‌బీర్ ధన్యవాదాలు తెలిపారు. శిరోమణి అకాలిదళ్ ఒక ప్రజాస్వామిక పార్టీ అని పార్టీ రాజ్యాంగం ప్రకారం అధ్యక్షపదవికి ప్రతి ఐదేళ్లకు ఒకసారి ఎన్నికలు జరుగుతాయని పార్టీచీఫ్ దల్జీత్ తెలిపారు. చివరిసారిగా 2019 డిసెంబరు 14న ఎన్నికలు జరిగాయని, వచ్చేనెల డిసెంబరు 14తో ఐదేళ్ల కాలపరిమితి ముగుస్తుందన్నారు. ప్రజాస్వామ్య ప్రక్రియలోనే అధ్యక్షుడు రాజీనామాచేసారని, నవంబరు 18న వర్కింగ్ కమిటీ సమావేశం అయి రాజీనామాపై పరిశీలనచేసి ఎన్నికలపై ప్రకటన చేస్తుందన్నారు. ఎన్నికల్లో ఎవరైనా పోటీచేయవచ్చుని సభ తుదినిర్ణయం తీసుకుంటుందని ఎవరికి మెజార్టీ ఉంటే వారు అధ్యక్షుడిగా ఎన్నికవుతారని చెప్పారు. పంజాబ్‌లో కీలక అంశాలను పరిష్కరించడంలోనూ రాజకీయ సవాళ్లను ఎదుర్కొనడంలోను సాద్ పార్టీ విమర్శలపాలవుతోంది. ఈక్రమంలో బాదల్‌రాజీనామా కీలక పరిణామంగా చెపుతున్నారు. పార్టీ పునరుజ్జీవనానికి ప్రాధాన్యతా క్రమాలను మరోసారి హైలైట్‌చేస్తూ పటిష్టం కావడానికి ఇదొక అవకాశమని చెపుతున్నారు.

# విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌వల్లే ఆస్పత్రిలో అగ్నిప్రమాదం

## 10మంది శిశువుల మృతిపై పలువురు ప్రముఖుల తీవ్రవిచారం

**లక్నో, నవంబరు 16:** ఉత్తరప్రదేశ్‌లోని ఝాన్సీ జిల్లా మహారాణి లక్ష్మీబాయి వైద్యకళాశాల ఆసుపత్రిలో జరిగిన ఘోర ప్రమాదం కలకలం రేపింది. ఈ ఘటనలో అభంశుభం తెలియని 10 మంది చిన్నారులు మృత్యువాత పడ్డారన్న వార్త కోట్లాది హృదయాలను కలచివేసింది. విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ వల్లే ఈ ప్రమాదం జరిగిందని ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చారు. ఈ విషాదం వేళ ఆసుపత్రి వర్గాలు వ్యవహరించిన తీరు విమర్శలకు తావిచ్చింది. డిప్యూటీ సిఎం బ్రజేశ్ పాఠక్ రాకకు ముందు ఆసుపత్రి ఆవరణను శుభ్రం చేసి సున్నం చల్లడంపై కాంగ్రెస్ పార్టీ అధికార బిజెపిపై విమర్శలు గుప్పించింది. సంబంధిత వీడియోను ఎక్స్‌లో పోస్ట్ చేసింది. అగ్నిప్రమాదంలో చిన్నారులు మృత్యువాత పడి బాధిత కుటుంబాలు గుండెలవిసేలా రోదిస్తుంటే డిప్యూటీ సిఎం రాక



కోసం సాదరస్వాగతం పలికేందుకు రోడ్లు శుభ్రం చేసి, సున్నం చల్లు తున్నారు అంటూ కాంగ్రెస్ సంబంధిత వీడియోను పోస్ట్‌చేసింది. అప్పటి వరకు మురికి కూపంలా ఉన్న ఆసుపత్రి ఆవరణను డిప్యూటీ సిఎం రాక వేళ శుభ్రం చేశారని స్థానికులు పేర్కొన్నారు. విషాదం వేళ ప్రభుత్వం వ్యవహరించిన తీరు ఇదీ అంటూ మండిపడింది. చిన్నారుల మరణం కంటే తన ఇమేజ్‌ను కాపాడుకోవడానికి ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యం ఇస్తోందని మండిపడింది, యుపిలోని ప్రభుత్వ ఆసుపత్రులు అవినీతికి, నిర్లక్ష్యానికి నిలయాలుగా మారాయని మరో విపక్ష పార్టీ సమాజ్‌వాది ఆరోపించింది. చిన్నారులను రక్షించడానికి ఆసుపత్రిలో ఎలాంటి ఏర్పాట్లు లేవని ఆరోపించింది. ప్రజలు చనిపోతున్నా ఆ పార్టీకి ఏమీ పట్టదంటూ పార్టీ అధికార ప్రతినిధి జుహీసింగ్ విమర్శించారు. ఈ ఘటనపై యుపి సిఎం యోగి ఆదిత్యనాథ్ విచారణకు ఆదేశించారు. ఆసుపత్రి పర్యటనకు విఐపి ఏర్పాట్లు చేయడంపై విమర్శలు వెల్లువెత్తిన వేళ డిప్యూటీ సిఎం బ్రజేష్ పాఠక్ స్పందించారు. తాను ఆసుపత్రికి వెళ్లేటప్పటికి ఆ ఏర్పాట్లు చేశారని, దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. సంబంధిత ఏర్పాటు చేసిన వారిని తక్షణమే గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా మెజిస్ట్రేట్‌ను ఆదేశించామన్నారు.

# ఢిల్లీలో ప్రారంభించిన దేశంలోనే తొలి మహిళా బస్ డిపో



**న్యూఢిల్లీ, నవంబరు16:** దేశంలోని తొలి మహిళా బస్‌డిపోను రాష్ట్ర రవాణా మంత్రి కైలాష్ గహ్లోత్ ఢిల్లీలో ప్రారంభించారు. ఢిల్లీలోని సరోజిని నగర్‌లో పూర్తిస్థాయి మహిళా సిబ్బందితో కూడిన ఈ డిపోకు సఖి డిపో అని పేరు పెట్టినట్లుగా పేర్కొన్నారు. ఇందులో డిపో మేనేజర్, డ్రైవర్లు, కండక్టర్లు ఇలా సిబ్బంది అంతా మహిళలే. దీనికోసం మొత్తం 225 మంది సిబ్బందిని కేటాయించామని ఆయన తెలిపారు. అన్ని రంగాలలో ముందుకు వెళుతున్న మహిళలు రవాణా రంగంలోనూ తమ హక్కులను పొందాలనే ఉద్దేశంతో ఈ డిపోను ప్రారంభించినట్లు మంత్రి పేర్కొన్నారు. ఇప్పటికే చాలామంది మహిళలు బస్ కండక్టర్లుగా, ఇతర సిబ్బందిగా తమ సేవలు అందిస్తున్నారని ఇకపై డ్రైవర్లుగాను తమ ప్రతిభను చాటుకుంటారని అన్నారు. దేశంలో ఇది ఒక కొత్త ట్రెండ్‌ను సెట్ చేస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. కాగా దేశంలోని తొలి మహిళా బస్ డిపోను ప్రారంభించడం మంచిదే. అయినా ప్రస్తుతం రవాణా రంగంలో పనిచేస్తున్న తమకు సరైన సౌకర్యాలు లేవని మహిళా ఉద్యోగులు మంత్రి ఎదుట నిరసన చేపట్టారు. ఫిక్స్‌డ్ జీతం, పర్మినెంట్ ఉద్యోగాలకు మంత్రి హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. విధులకు హాజరు కావాలంటే ఉదయం 6 గంటలకే ఇళ్ల నుంచి బయల్దేరి కిలోమీటర్ల మేర ప్రయాణం చేయాలని అయినా ఒక్కోసారి సమాయానికి పనిప్రదేశానికి చేరుకోలేక ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. మహిళా ఉద్యోగులతో మాట్లాడిన మంత్రి కైలాస్ గహ్లోత్ వారి డిమాండ్లు నెరవేరుస్తామని, మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు.

# ఢిల్లీలో 90కిలోల కొకైన్ స్వాధీనం

## అంతర్జాతీయ మార్కెట్‌లో విలువ రూ.900 కోట్లు



**న్యూఢిల్లీ, నవంబరు 16:** దేశరాజధాని నగరంలోనే నార్కోటిక్స్ అధికారులు 80 కిలోల కొకైన్‌ను స్వాధీనంచేసుకున్నారు. బహిరంగ మార్కెట్‌లో ఈ కొకైన్‌విలువ రూ.900 కోట్లుగా ఉంటుందని అంచనా వేసారు. ఎన్సిబి గుజరాత్ ఎటిఎస్ అధికారులు అదేరోజు 7800 కిలోల మెథాంఫెటమైన్‌ను స్వాధీనంచేసుకున్న సంగతి తెలిసిందే. గుజరాత్ దాడుల్లో ఎనిమిది మంది ఇరాన్ జాతీయులను అరెస్టుచేసారు. ఢిల్లీలోని నాంగ్లోయి, జనక్‌పురి ప్రాంతాల్లో దాడులు జరిపిన నార్కోటిక్స్ అధికారులు ఇద్దరిని అరెస్టు చేసారు. ఒక కొరియర్ కార్యాలయనుంచి ఈ కన్‌సైన్‌మెంట్‌ను స్వాధీనంచేసుకున్నారు. వాస్తవానికి ఈ మొత్తం ఆస్ట్రేలియాకు పంపించాల్సి ఉంది. ఈ కొకైన్‌వెనుక భారీ అంతర్జాతీయ మాఫియా హస్తం ఉందని నార్కోటిక్స్ అధికారులు చెపుతున్నారు. ఢిల్లీ, సోనిపట్‌కు చెందిన ఇద్దరినీ అదుపులోకి తీసుకుని ప్రస్తుతం విచారణచేస్తున్నారు. దేశరాజధానిలో డ్రగ్స్ పట్టుకోవడం కొత్తేమీకాదు. అక్టోబరు2వ తేదీ పోలీసులు 560 కిలోల కొకైన్‌ను, 40 కిలోల హైడ్రోపోనిక్ మారిజువానాను స్వాధీనం చేసుకున్నారు. బహిరంగ మార్కెట్‌లో ఈ మొత్తం విలువ 5620 కోట్లవరకూ ఉంటుంది. దక్షిణ ఢిల్లీలోని మహిపాల్పూర్‌లో ఉన్న ఒక గోదామునుంచి ఈ మొత్తం స్వాధీనం చేసుకున్నారు. ఈ డ్రగ్స్ కేసులో కింగ్‌పిన్ అయిన తుషార్ గోయల్‌ను అరెస్టుచేసారు. ఢిల్లీ కాంగ్రెస్ ఆర్టీఐ సెల్‌కు ఛైర్మన్‌గా కొనసాగు తున్నాడు. ఈ వివాదం రానురాను రాజకీయ రంగు కూడా పులుముకుంది. ప్రధాని నరేంద్ర మోడీ కాంగ్రెస్ పార్టీపై విమర్శల దాడిచేసారు. డ్రగ్స్ కేసులో కాంగ్రెస్ నేతలున్నారని, ఈ సొమ్మును ఎన్నికల కోసం వినియోగిస్తోందని మోడీ ఆరోపించిన సంగతి తెలిసిందే.

# ఇండిగో విమానానికి తృటిలో తప్పిన ప్రమాదం

## రన్‌వేపై ట్రాక్టర్ మొరాయించడంతో 40 నిమిషాల పాటు గాలిలోనే విమానం

**పాట్నా, నవంబరు 16:** పాట్నాలోని జయప్రకాశ్ నారాయణ విమానాశ్రయంలో ఇండిగో విమానానికి తృటిలో ప్రమాదం తప్పింది. రన్‌వేపై ట్రాక్టర్ మొరాయించడంతో ల్యాండ్ అవ్వాల్సిన ఇండిగోవిమానం దాదాపు 40 నిమిషాల పాటు గాల్లోనే చక్కర్లు కొట్టింది. విమానాశ్రయ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం జయప్రకాశ్ నారాయణ్ అంతర్జాతీయ విమానాశ్రయం రన్‌వేపై ట్రాక్టర్‌తో గడ్డి కోస్తుండగా అది మొరాయించింది. ట్రాక్టర్ బురదలో కూరుకుపోవడంతో దానిని అక్కడి నుంచి క్లియర్ చేయడానికి సిబ్బంది 20 నిమిషాలపాటు శ్రమించారు. ఆ సమయంలో కోల్‌కతా నుంచి పాట్నా



వెళ్లే విమానం ల్యాండ్ కావాల్సి ఉంది. అయితే రన్‌వేకు సమీపంలో ట్రాక్టర్ ఉండడంతో విమానం 40 నిమిషాల పాటు గాల్లోనే చక్కర్లు కొట్టింది. దీనివల్ల ల్యాండింగ్ ఆలస్యమైంది. దీనిపై విమానాశ్రయం అధికారులు స్పందిస్తూ ప్రయాణికులకు కలిగిన అలస్యానికి, అసౌకర్యానికి క్షమాపణలు తెలియచేశారు.

# విజయన్ పార్టీకి పోటెత్తిన సభ్యత్వాలు

**చెన్నై, నవంబరు 16:** తమిళ చలన చిత్ర నటుడు తమిళగ వెట్రికళగం అధినేత విజయ్ పార్టీ స్థాపించి తొలి మహానాడు విజయవంతంగా ముగిసి నెలరోజులు కూడా పూర్తికాకుండానే టివికె పార్టీలో సభ్యత్వాలుజోరందుకున్నాయి. నిర్వాహకుల అంచనాలను పటాపంచలుచేస్తూ సభ్యత్వం కోటికి చేరుకుంది. 2026 అసెంబ్లీ ఎన్నికలపై దృష్టిసారిస్తూ టివికెనేత విజయ్ తొలి మహానాడును విక్రమ్‌వాడిలోనిర్వహించి పార్టీ సిద్ధాంతాలుప్రకటించారు. అక్టోబరు 27న మహానాడు జరిగే సమయానికి ఆ పార్టీలో సుమారు 75 లక్షలకుపైగా సభ్యత్వాలున్నాయి. మహా నాడు ఏర్పాట్ల వల్ల సభ్యత్వ నమోదును కొన్నిరోజులపాటు నిలిపివేసారు. మహానాడు ముగిసిన కొద్ది రోజుల తర్వాత మళ్లీ ఆన్‌లైన్‌లో సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించగా ఆపార్టీ నేతలు కూడా ఊహించనివిధంగా లక్షల సంఖ్యలో దరఖాస్తులు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో మూడురోజుల క్రితం ఒకే సమయంలో లక్షలాదిమంది ఆన్‌లైన్‌లో సభ్యత్వం కోసం దరఖాస్తు చేయడంతో పార్టీయాప్ సర్వర్ క్రాక్ అయి స్తంభించిపోయింది. తర్వాత సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లతో సర్వర్ చక్కదిద్దడంతోమళ్లీ సభ్యత్వం ముమ్మరంగా సాగింది.

# శ్రీబాగ్ ఒప్పందాన్ని అమలు చేయండి

## - రాయలసీమ జిల్లా నుంచి సంస్థలను తరలించడం ఆపండి : ఉద్యమకారుల నిరసన



అనంతపురంలో స్వాతంత్ర్య సమరయోధుడు పప్పూరు రామాచార్యులు విగ్రహం ఎదుట నిరసన చేస్తున్న ఉద్యమకారులు

**అనంతపురం, నవంబర్ 16 ప్రభాతవార్త బ్యూరో** శ్రీబాగ్ ఒప్పందం (1937, నవంబర్ 16) జరిగిన రోజు కాబట్టి ప్రతి నవంబర్ 16న రాయలసీమ ప్రాంత హక్కు దినోత్సవం జరుపుకోవడం రాయలసీమ ప్రాంత ఉద్యమకారులకు ఆనవాయితీగా వస్తోంది అని వక్తలు అభిప్రాయ పడ్డారు. అనంతపురం జిల్లా కేంద్రం లోని కోర్టు రోడ్డులో ఉన్న స్వాతంత్ర్య సమర యోధులు పప్పూరు రామాచార్యులు విగ్రహం వద్ద శనివారం రాయలసీమ జలసాధన సమితి, రాయలసీమ యునైటెడ్ ఫోర్స్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాయలసీమ ఉద్యమకారులు పెద్ద ఎత్తున తమ హక్కుల సాధన కోసం తుంగభద్ర సమాంతర కాలువ నిర్మాణం, హంద్రీనీవా కాలువ వెడల్పు, గుండ్రేవుల వేదవతి ప్రాజెక్టులను నిర్మించడం, కృష్ణనదిపై తీగెల వంతెన నిర్మాణం బదులుగా బ్రిడ్జి కం బ్యారేజీ వెంటనే నిర్మించాలని, రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని నిర్మించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం రాయలసీమ ప్రాంతం నుంచి తరలించే ప్రయత్నిస్తున్న లోకాయుక్త, హెచ్ఆర్‌సి, కర్నూలు నేషనల్ లా యూనివర్సిటీ, కడపలోని అనంత ప్రగతి గ్రామీణ బ్యాంక్ హెచ్ ఆఫీస్ బిల్డింగ్‌ను, కొప్పర్తికి కేంద్రం కేటాయించిన టెక్నాలజీ సెంటర్‌ను అమరావతికి తరలించడాన్ని రాయలసీమ ప్రాంత ఉద్యమకారులైన తిప్పిరెడ్డి నాగార్జునరెడ్డి, రామ్‌కుమార్‌లు తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ కార్యక్రమంలో ఓపిడిఆర్ జిల్లా నేత రామ్‌కుమార్, రాయలసీమ యునైటెడ్ ఫోర్స్ అధ్యక్షుడు తిప్పిరెడ్డి నాగార్జునరెడ్డి, లాయర్ ప్రకాష్, రాయలసీమ ఉద్యమకళాకారులు సిగిలిరేవు రామాంజినేయులు, ఇతర మిత్రులు ఇండ్ల ప్రభాకర్‌రెడ్డి, అల్తాఫ్, నాగేంద్ర, పుట్లూరు బాస్కర్‌రెడ్డి, నూర్ మహ్మద్ పాల్గొన్నారు.

# ఆలయం అద్భుతం.. అభివృద్ధి మాటేమిటి?

## శ్రీకాళహస్తిలో ఎమ్మెల్యేతో శృంగేరి పీఠాధిపతి మాటా మంతి



శ్రీకాళహస్తిలో శృంగేరి పీఠాధిపతి విధుశేఖర భారతీ స్వామికి వివరిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

**శ్రీకాళహస్తి,నవంబర్ 16 ప్రభాతవార్త** సుమారు 12 సంవత్సరాల తరువాత శృంగేరీ పీఠానికి సంబంధించిన పీఠాదిపతుల సామాజిక సంస్కరణ పాదయాత్ర ప్రారంభం అయ్యింది. శనివారరం శృంగేరీ పీఠం ఉత్తరాధికారి విధుశేఖర భారతీ స్వామి దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన స్వయంభువు స్వామిని దర్శించుకున్నారు. ఆలయానికి వచ్చిన సందర్భంగా ఆయనకు జీవనది స్వర్ణముఖి నది వద్ద స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి ఆలయ ఇఓ టి.బాపిరెడ్డి సారధ్యంలో స్వాగతం పలికారు. వేదపండితులు, అర్చకులు స్థానికులు ఘనస్వాగతం పలికారు.ఆలయంలోని కంచుగడప నుంచి ప్రవేశించిన విధుశేఖర్ భారతీస్వామి స్థానిక శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డితో మాటా మంతి సాగించారు. ఆలయం సౌందర్యంను గమనించిన శృంగేరీ పీఠాధిపతి విధుశేఖర సరస్వతి మాట్లాడుతూ ఆలయం నిర్మాణం అత్యధ్భుతం అన్నారు.ఇలాంటి ఆలయాలు ఉత్తరభారతంలో లేదన్నారు. అయితే ఇక్కడ అభివృద్ధి కూడా గణనీయంగా ఉన్నట్లు అని పిస్తుందన్నారు. ఆలయంలో పరిపాలనను గురించి అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా సుదీర్‌రెడ్డి స్వామి అడిగిన పలు ప్రశ్నలకు సమాధానం చెబుతూ తన తండ్రి మొదట శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్‌గా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారన్నారు. తాను ఆలయం అభివృద్ధికి భక్తుల సదుపాయాలకు సంబంధించి పలు ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నట్లు స్వామిజీకి వివరించారు.ఆలయంలో సంప్రదాయాలు బాగున్నాయని ఆచార వ్యవహారాలు చక్కగా ఉన్నాయని శృంగేరీ పీఠాధిపతి అభినందించారు.

**స్వామిజికి ఘనస్వాగతం:** శ్రీకాళహస్తి దివ్యక్షేత్రానికి శృంగేరీ పీఠాధిపతి రాక సందర్భంగా పట్టణంలోని తేరువీధిలో నిత్యకళ్యాణం పచ్చతోరణంలా ముస్తాబు చేసారు. మామిడి తోరణాలు, అరటి చెట్లతో శోభాయమానంగా తీర్చి దిద్దారు. స్వర్ణముఖి నది వద్ద ఆయనకు స్వాగతం ఏర్పాటు చేసారు. అక్కడ నుంచి దేవస్థానం సమాచార కేంద్రం మీదుగా తేరువీది బిక్షాల గాలిగోపురం లోంచి రంగుల గోపురం మీదుగా పాతాళ వినాయకుని దర్శించుకొని కంచుగడప వద్దకు వచ్చారు. ఆయన రాక సందర్భంగా ఓం కార నాదంతో కాషాయ జెండాలతో ముస్తాబు చేసారు.కాగా ఆయనకు పూర్ణకుంభంతో వేదపండితులు, ఆలయాది కారులు, రాజకీయ నాయకులు స్వాగతం పలికారు.స్వామిజీ దర్శనం కోసం భక్తులు తహ తహ లాడారు.

పలుమార్లు భక్తులు స్వామి ప్రసన్నం కోసం తోసులాట చోటు చేసుకుంది.

**అంతరాలయ దర్శనం:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి విచ్చేసిన శృంగేరీ పీఠాధిపతి భక్తి శ్రద్ధలతో స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనం చేసుకున్నారు. కాగా స్వామి శిఖర దర్శనం చేసుకున్నారు. గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద వేదపండితులతో సత్కరించారు.ఆలయ ఇఓ బాపిరెడ్డి,శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి దంపతులు శేష వస్త్రాలను స్వామి అమ్మవార్ల చిత్రపటాలను అందించారు. స్వాగతం పలికిన వారిలో ఆలయ డెప్యూటీ ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, టెంపుల్ ఇన్స్పెక్టర్లు హరియాదవ్, ఎఇఓలు లోకేష్ రెడ్డి, శ్రీహరి, హేమమాలిని, ఇఇ మురళీధర్‌రెడ్డి, డిఇఇ శ్రీనివాసులురెడ్డి, ఎసి కస్తూరి, శానిటరీ ఇన్స్పెక్టర్ కృష్ణారెడ్డి తదితరులు రాజకీయ రంగినేని చెంచయ్యనాయుడు, కంఠారమేష్,బి.రేణుకాదేవి,వాకచర్ల గురప్పశెట్టి తదితర నాయకులున్నారు.

# దుర్గమ్మ శక్తితోనే పరమేశ్వరుని కర్తవ్య నిర్వహణ

## - దుర్గమ్మ అనుగ్రహంతోనే అర్జునుడికి విజయం

## - కనకదుర్గానందలహరి ప్రవచనామృతంలో బ్రహ్మశ్రీ గరికపాటి నరసింహారావు




శ్రీరంగశాయి కీర్తనకు కూచిపూడి నృత్యశైలితో అలరిస్తున్న కళాకారిణి



నిత్యాన్నదానానికి విరాళమిచ్చిన దాతలకు దుర్గమ్మ చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

**ఇంద్రకీలాద్రి, నవంబర్ 16, ప్రభాత'వార్త' :** అమ్మలగన్నమ్మ బెజవాడ దుర్గమ్మవారి అనుగ్రహంతోనే పరమేశ్వరుడు కర్తవ్య నిర్వహణ చేస్తుంటాడని, శ్రీ మహాభారతంలో అర్జునుడి విజయం వరించడానికి దుర్గమ్మవారి అనుగ్రహమే కారణమని బ్రహ్మశ్రీ గరికపాటి నరసింహారావు వెల్లడించారు. శనివారం విజయవాడ కెబిఎన్ కళాశాలలో శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఎస్‌కెపివివి హిందూహైస్కూల్ కమిటీ సంయుక్త నిర్వహణలో జరిగిన శ్రీ కనకదుర్గాలహరి ప్రవచనామృత కార్యక్రమం ఆద్యంతం దుర్గమ్మ వైభవాన్ని చాటింది. అపర శంకరులు జగద్గురువు ఆదిశంకరాచార్య విరచిత కనకదుర్గాలహరి శ్లోకాలను ఆశువుగా వల్లిస్తూ వాటి అర్థాన్ని సరళభాషలో భక్తులకందించారు. దుర్గ నామస్మరణతో కష్టాలన్నీ పటాపంచలవుతాయని వివరించారు. సృష్టిలోని ప్రతి అణువులోనూ దుర్గమ్మవారి శక్తి దాగివుందని ప్రవచించారు. శక్తిచైతన్యాన్ని గుర్తించే ఆత్మచైతన్యాన్ని సాధించడమే శ్రీ అమ్మవారి ఉపాసనలో దాగివున్న మర్మమని సూక్ష్మీకరించారు. శ్రీ అమ్మవారి సౌందర్యమే శాశ్వతమని మిగిలినవన్నీ అశాశ్వతాలేనన్నారు. శ్రీ అమ్మవారికి చేసే భక్తితో మనం చేసే పూజలన్నీ సమాజహితమే పరమార్ధం కావాలని సూచించారు. ఈ ప్రవచన కార్యక్రమం ఆదివారం కూడా కొనసాగుతుందని ఈ సందర్భంగా ఇఓ తెలిపారు. ముందుగా ఈ ప్రవచానమృత కార్యక్రమానికి బ్రహ్మశ్రీ గరికపాటి నరసింహారావు, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఓ కెఎస్ రామారావు, ఎస్‌కెపివివి హిందూ హైస్కూల్ కమిటీ అధ్యక్షుడు టి శేషయ్య, కెబిఎన్ కళాశాల కార్యదర్శి టి శ్రీనివాసు లు జ్యోతి ప్రజ్వలన చేశారు. ప్రవచన కార్యక్రమం అనంతరం గరికపాటి నరసింహారావును ఘనంగా సత్కరించారు. దుర్గమ్మవారి ఆలయంలో వేదోక్తంగా శనివారం కార్తీకమాస పూజలు నిర్వహించారు. ప్రదోషకాలంలో ఆకాశదీపాన్ని వెలిగించారు. మధ్యాహ్నం 3.30గంటల నుండి సాయంత్రం 7 వరకు సహస్ర లింగార్చన, ఉదయం 8 గంటలనుండి 11 వరకు కారక పారాయణ, శివపంచాక్షరి, లక్ష్మిగణపతి జపములు, ప్రదోషకాలంలో మహానివేదనలు నిర్వహించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు అభిషేకాది క్రతువులతో పూజాదికాలు అందుకున్న అనంతరం శ్రీస్వామి అమ్మవార్లు సాయం సంధ్యాకాలంలో నిర్వహించిన ఊంజల్‌సేవలో సహస్ర దీపాల శోభతో భక్తులను అనుగ్రహించారు. ఈ సందర్భంగా ఇఓ కెఎస్ రామారావు మాట్లాడుతూ బిల్వార్చన సేవను ఈనెల 18, 25, 26, 29 తేదీల్లో బిల్వార్చన నిర్వహిస్తామన్నారు. సహస్ర లింగార్చన రు.500 టికెట్టు, రుద్రహోమం రు.1వెయ్యి, ఊంజల్‌సేవ రు.500 టికెట్టు ఒకరోజుకు భక్తులు చెల్లించి పాల్గొనవచ్చున్నారు. అలాగే నెలరోజులకు గాను సహస్రలింగార్చనకు రు,5,116లు, ప్రత్యేక బిల్వార్చనకు రు.2వేలు, ఊంజల్‌సేవ దీపారాధనకు రు.50 (ఒక టికెట్టు)కు భక్తులు చెల్లించి పాల్గొనవచ్చు అని ఇఓ కెఎస్ రామారావు ప్రకటించారు.

# బిహెచ్ఇఎల్ ఫ్యాక్టరీ, దుగరాజపట్నం ఓడరేవు పనులను వెంటనే ప్రారంభించాలి

## కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ చింతా మోహన్

**వెంకటగిరి, నవంబర్ 16, (ప్రభాతవార్త)** మన్నవరం గ్రామం వద్ద బీహెచ్ఈఎల్ ఫ్యాక్టరీ, దుగరాజపట్నం ఓడరేవు పనులను వెంటనే ప్రారంభించాలని మాజీ కేంద్ర మంత్రి డాక్టర్ చింతా మోహన్ తెలిపారు. వెంకటగిరి పట్టణం పోలేరమ్మ గుడి కూడలి వద్ద బీహెచ్ఈఎల్, దుగరాజపట్నం ఓడ పనులను ప్రారంభించాలని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10 సంవత్సరాల క్రితం కాంగ్రెస్ పార్టీ, అప్పటి ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్, రాహుల్ గాంధీ నేతృత్వంలో రాష్ట్రపతి ఆమోద ముద్రతో ప్రారంభించినట్లు తెలిపారు. అయితే వీటి పనులను అర్థాంతరంగా ఎన్డీఏ ప్రభుత్వం ఆపినట్లు తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు బిహెచ్ఇఎల్ ఫ్యాక్టరీ పనులను మొదలు పెట్టించకపోగా పోగా పోలవరం అమరావతి కృష్ణా నీళ్ల పెన్నకు తెప్పిస్తానని ఏవేవో చెబుతు కాలయాపన చేస్తున్నట్లు విమర్శించారు. బీహెచ్ఈఎల్ ఫ్యాక్టరీని గుజరాత్‌కు బిజెపి తెలుగుదేశం ప్రభుత్వాలు తీసుకెళ్లినట్లు విమర్శించారు. బీహెచ్ఈఎల్ ఫ్యాక్టరీ పనులు పూర్తయితే నిరుద్యోగ సమస్య తీరుతుందని తెలిపారు. నిరుద్యోగులు ఉద్యోగాలు లేక ఆకలితో అలమటిస్తున్నట్లు తెలిపారు. పేద చిన్న రైతు కుటుంబంలో పుట్టిన సీఎం చంద్రబాబు నాయుడు ఈ ప్రాంత ప్రజలను పట్టించుకోవడంలేదని విమర్శించారు. ఈ ఫ్యాక్టరీ పనులను వెంటనే ప్రారంభించాలని కోరారు. ముందుగా పట్టణంలో కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.




## శివరాత్రికి సన్నాహాలు:

### మైక్రో విధానాలతో సదుపాయాలు

# పాలకమండలిలో విఐపిలకు అవకాశం

**శ్రీకాళహస్తి,నవంబర్ 16 ప్రభాతవార్త** శ్రీకాళహసీశ్వరాలయంలో నిర్వహించే మహాశివరాత్రి బ్రహోత్సవాల నిర్వహణపై స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి అధికారులు, ఆలయ అర్చకులు, వేదపండితులతో శనివారం సమావేశం హాలులో సమీక్షించారు. శివరాత్రికి సంబంధించి గత ఐదేళ్ళలో జరిగిన విధానాలు, చేసిన ఖర్చులకు సంబంధించి ఒక్కొక్క అంశానికి సంబంధించి చర్చించారు. ఆలయ ప్రాధన్యత, ప్రాశస్త్యంను మిక్కిలి ఇనుమడింపజేయుటకు ఆర్థికంగా ఆలయాన్ని మరింత బలోపేతం చేయటానికి సంబంధించిన చర్చలు జరిపినట్లు సమావేశానంతరం శాసన సభ్యుడు సుధీర్‌రెడ్డి, ఇఓ టి.బాపిరెడ్డి,డెప్యూటీ ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, ఇఇ మురళీధర్‌రెడ్డి ప్రధానార్చకులు సంబంధం గురుకుల్స్ వివరించారు. ఆలయ సమావేశం హాలులో అధికారులతో సమీక్షించిన శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేసి వివరాలను తెలిపారు.

# స్టేట్ ఫైబర్ నెట్ లిమిటెడ్ చైర్మన్‌గా జీవీ రెడ్డి



**విజయవాడ.నవంబరు 16,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ స్టేట్ ఫైబర్ నెట్ లిమిటెడ్ చైర్మన్ గా జీవీ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. విజయవాడలోని ఎన్టీఆర్ అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ 3వ అంతస్థు లో ఏపీఎస్ఎఫ్ఎల్ కార్యాలయంలో ం బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం చైర్మన్ మాట్లాడుతూ ఏపీ స్టేట్ ఫైబర్ నెట్ లిమిటెడ్ కనెక్షన్లను రెండేళ్ల కాలంలో యాభై లక్షలకు పెంచుతామన్నారు. నాకు చైర్మన్ గా అవకాశం కల్పించిన పెద్దలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు అదేవిధంగా ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్, పార్లమెంట్ సభ్యులు దగ్గుపాటి పురంధేశ్వరి లకు నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. 2014లో ఆనాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎపి ఫైబర్ నెట్ ను ప్రారంభించారన్నారు. ఇది సర్వీస్ ప్రొవైడర్ కేబుల్ నెట్ వర్క్ అని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మానస పుత్రిక ఏపీఎస్ఎఫ్ఎల్ అని అన్నారు. ఇప్పటి వరకు ఆరు లక్షల కేబుల్ కనెక్ష న్లు మాత్రమే ఉన్నాయన్నారు. వీలైనంత వరకు క్వాలిటీ సర్వీస్ లు ఇచ్చి ప్రజల ఆదరణ పొందుతామన్నారు. ప్రైవేట్ కంపెనీ సర్వీస్ ప్రొవైడర్లకు పోటీగా ప్రజలకు సర్వీస్ లు అందిస్తామన్నారు. గత ప్రభుత్వం లో ఏం జరిగింది, ఏం చేశారనే అంశాల పై త్వరలోనే ఆధారాలతో మాట్లాడతానన్నారు. ఎపి ఫైబర్ నెట్ ను ప్రజలకు చేరువ చేయడంలో తమ వంతు కృషి చేస్తామన్నారు. ఇంటర్ నెట్, ఫోన్, కేబుల్ పూర్తి క్వాలిటీ తో అందిస్తామన్నారు. నేడు వర్క్ ఫ్రమ్ హోమ్ అనేది సహజంగా మారి పోయిన తరుణంలో నెట్ కనెక్షన్ అందరికీ ఆవశ్యకమైందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఒక్కరికీ ఈ సేవలు అందాల్సి న అవసరం ఉందన్నారు.

2014 లో ప్రారంభ సమయంలో బాగా కనెక్షన్లు తీసుకున్నారన్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల చాలా మంది ప్రైవేటు సంస్థ లకు కనెక్షన్ల కోసం మళ్లారన్నారు. మళ్లీ పూర్తి క్వాలిటీ తో ప్రసారాలు ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. యాభై లక్షల కనెక్షన్లు రెండేళ్లలో పూర్తి చేస్తామన్నారు. గత ప్రభుత్వం లో అక్రమాల పై అధ్యయనం చేసిన తరువాత స్పందిస్తానన్నారు.

ప్రజలకు నాణ్యమైన ప్రసారాలు అందచడం పైనే ప్రస్తుతం మా ఆలోచనలు, ప్రణాళికలు ఉన్నాయన్నారు. చైర్మన్ ను అభినందించిన వారిలో రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి, గాలి భానుప్రకాష్, బీఎన్ విజయ్ కుమార్, నల్లమిల్లి రామకృష్ణా రెడ్డి, కందుల నారాయణ రెడ్డి, కొండ్రు మరళీ మోహన్, 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్, మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, నాయకులు కొమ్మారెడ్డి పట్టాభిరామ్, పాతూరి నాగభూషణం తదితరలు ఉన్నారు.

# మూడుముక్కలాటతో అమరావతికి ఎలాంటి పెట్టుబడి పెట్టే సంస్థలు రాలేదు

## - మీడియాతో మంత్రులు పి,నారాయణ, పి. కేశవ్



**విజయవాడ,నవంబరు 16,ప్రభాతవార్తప్రతినిధి:** ?గత ప్రభుత్వ క్షుద్రరాజకీయాలు, మూడు ముక్కలాటతో అమరావతికి ఎలాంటి పెట్టుబడి పెట్టే సంస్థలు రాలేదని మంత్రులు నారాయణ,పయ్యావుల కేశవ్‌మీడియాతో అన్నారు.కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత అమరావతికి వచ్చేందుకు సంస్థలు ఆసక్తిగతంలో భూకేటాయింపులు చేసిన సంస్థలతో సంప్రదింపులు జరపాలని సీఆర్డీయేకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.అమరావతికి పెట్టుబడులు రాబట్టే అంశంపైమంత్రివర్గ ఉపసంఘం నిర్ణయాలుసమావేశం నిర్వహించి కొన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నామనని తెలిపారు.గత ప్రభుత్వం ఆడిన మూడుముక్కలాట తో అమరావతిలో భూములు పొందిన సంస్థలు నిర్మాణాలు ప్రారంభించేందుకు ముందుకు రాలేదన్నారు మంత్రి పొంగూరు నారాయణ మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వంలో అమరావతిలో భూములు కేటాయించిన వివిధ సంస్థలతో సంప్రదింపులు జరపా లని సీఆర్డీఏ అధికారులను ఆదేశించినట్లు మంత్రి తెలిపారు..సచివాలయంలోని రెండో బ్లాక్ లో మంత్రివర్గ ఉపసంఘం సమావేశం జరిగింది. రాజధానిలో భూకేటాయింపులకు సంబంధించి ఆరుగురు మంత్రులు, అధికారులతో మంత్రివర్గ ఉపసంఘం ప్రభుత్వం..ఈ ఉపసంఘం మొదటి సమావేశం సచివాలయంలో ఏర్పాటుచేసింది,ఈ సమావేశం నిన్న జరిగింది. ఇందులో అనేకంశాలపై చర్చించామన్నారు.. రాజధానిలో 201419 మధ్య కాలంలో సుమారు 130 సంస్థలకు సీఆర్డీఏ భూకేటాయింపులు చేసింది..ఏయే సంస్థలకు ఎక్కడెక్కడ ఎంతెంత భూకేటాయింపులు చేసారనే దానిపై కేబినెట్ సబ్ కమిటీ చర్చించినట్లు మంత్రి తెలిపారు...గతంలో భూములు కేటాయించిన సంస్థలతో చర్చించాలని సీఆర్డీయే అధికారులను ఆదేశించామన్నారు.గత ప్రభుత్వ మూడుముక్కలాటతో భూములు పొందిన సంస్థలు నిర్మాణానికి ముందుకు రాలేదన్నారు...అయితే కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత తిరిగి వారికి నమ్మకం వచ్చిందన్నారు.

## పోలీసు బ్యాడ్జీల్లో మార్పులు..

### ఉత్తర్వులు జారీ

**హైదరాబాద్, నవంబరు 16, ప్రభాతవార్త:** రాష్ట్ర పోలీసు శాఖ బ్యాడ్జీల్లో మార్పులు చేస్తూ సర్కారు కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు హోం శాఖ ప్రత్యేక కార్యదర్శి రవి గుప్తా ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వం ఇటీవలే పోలీసు బ్యాడ్జీల్లో వున్న టీఎస్ పేరును టీజీగా మారుస్తూ నిర్ణయం తీసుకోవడం తెలిసిందే. ఇందులో భాగంగానే పోలీసు బ్యాడ్జీల్లోనూ మార్పులు తేవాలని నిర్ణయించింది. బ్యాడ్జీలు ఎలా ఉండాలో కూడా సూ చిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. పోలీసు శాఖలో ఎస్ఐలు, ఇన్‌స్పెక్టర్లు విధిగా ధరించే టీఎస్‌పి (తెలంగాణ స్టేట్ పోలీస్) బ్యాడ్జీల స్థానంలో ఇకముందు టీజిపి (తెలంగాణ పోలీస్) బ్యాడ్జీలుంటాయి. టీఎస్ఎస్‌పి (తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక పోలీసు బలగం) స్థానంలో టీజీఎస్పీ (తెలంగాణ ప్రత్యేక పోలీసు బలగం), డిఎస్‌పిలు, అదనపు ఎస్పీలు వాడే బ్యాడ్జీలు టీ ఎస్పీఎస్ స్థానంలో టీజీపీఎస్‌గా వుంటాయి.

ప్రస్తుతము న్న బ్యాడ్జీలను వెంటనే మార్చేందుకు పోలీసు శాఖ సన్నాహాలు చేసింది. గతంలో ఉమ్మడి ఎపి నుంచి విడిపోయి తెలంగాణ ఏర్పాటయ్యాక రాష్ట్ర పోలీసులు ఎపిపి స్థానంలో టిఎస్‌పితో పాటు ఇప్పుడున్న బ్యాడ్జీలను ధరించగా ఇకముందు కొత్తగా తయారైన బ్యాడ్జీలను ధరించాల్సి వుంటుంది.

# సామాజిక న్యాయం, లౌకిక విలువలు పెంచేది కాంగ్రెస్ మాత్రమే

## 400 యేళ్ల సిక్కు గురుద్వారాలో మంత్రి ఉత్తమ్‌కుమార్ పూజలు

**హైదరాబాద్, నవంబరు 16, ప్రభాతవార్త:** దేశంలో సామాజికన్యాయం, లౌకిక విలువలు పొందించి మనిషిని మనిషిగా చూసే సమసమాజ నిర్మాణం చేసేది కాంగ్రెస్ మాత్రమేనని తెలంగాణ నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. శనివారం నాందేడ్ లోని 400 యేళ్ల క్రితం నిర్మించిన సిక్కు గురు ద్వారాలో ఆయన పూజలు నిర్వహించారు. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చందనం రంగు తలపాగ, కండువా భుజంపై వేసుకొని మహారాజ రంజిత్‌సింగ్ నిర్మించిన దేవాలయంలో ప్రార్థన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇక్కడే సిక్కుల చివరి గురువు ఇక్కడే జీవితాంతం నివాసం ఉండే వాడని ఆయన నడయాడిన నేలపై తిరగడం అదృష్టంగా భావిస్తు న్నానని అన్నారు. మహారాష్ట్రలో ప్రస్తుతం జరిగే ఎన్నికలు కేవలం మహారాష్ట్రకు మాత్రమే కాదు ఆర్థిక రాజధాని ముంబాయికి కొత్త పాలకులు ఎన్నుకొనే పవిత్ర కార్యక్రమమని అందుకే దేశం మొత్తం ఆసక్తితో దీనిని చూస్తున్నారని ఆయన అన్నారు. ప్రజలు అభివృద్ధి సంక్షేమం కోసం ఓటు వేస్తారో లేక విద్వేషం నింపి సమాజాన్ని దేశాన్ని ఆర్థికంగా ఎదుగకుండా చేసే శక్తులకు ఓట్లు వేస్తారో ఆలోచించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీకి సుమారు 203 సీట్లు గెలిచే అవకాశం ఉందని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి జోస్యం చెప్పారు. గుజరాత్‌కు మహారాష్ట్రా పరిశ్రమలను తరలించినా ఇక్కడి బిజెపి కూటమి ప్రభుత్వం అడ్డుకోలేదని ఒక వేళ ఇక్కడ బిజెపియేతర పాలకులు ఉంటే మీ నుంచి పరిశ్రమలు గుజరాత్‌కు తరలిపోయేవా అని ప్రశ్నించారు. తెలంగాణలో వ్యవసాయం అభివృద్ధికి రెండులక్షల రూపాయలు రుణాలు మాఫీచేశామని, ప్రతి మహిళకు ఉచితంగా బస్సు ప్రయాణం, రూ.500 గ్యాస్ ఇస్తున్నామని అంతేకాదు నవోదయ వంటి మేలికరకం ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు ఏర్పాటు చేశామని తెలిపారు. మహారాష్ట్రపై కాంగ్రెస్ దార్శనికతను ఎత్తిచూపుతూ పార్టీ ఐదు హామీలను ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వివరించారు.

# పార్ట్‌టైం ఉద్యోగం పేరిట హైదరాబాదీకి టోకరా

## సైబర్ క్రైం పోలీసులకు చిక్కిన ఇద్దరు మోసగాళ్లు

**హైదరాబాద్, నవంబరు 16, ప్రభాతవార్త:** పార్ట్ టైం ఉద్యోగం పేరిట హైదరాబాద్‌కు చెందిన ఓ వ్యక్తికి లక్షా 61 వేల 378 రూపాయలు టోకరా వేసిన ఇద్దరు చీట ర్లను సైబర్ క్రైం పోలీసులు అరెస్టు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను సైబర్ క్రైం డిసిపి ధార కవిత శనివారం నాడు మీడియాకు వెల్లడించారు. హైదరాబాద్‌కు చెందిన ఓ వ్యక్తి సెల్‌ఫోన్‌కు మూడు నెలల క్రితం తెలంగాణ ఐడి పేరిట ఒక మెసేజ్ వచ్చింది. ఇందులో పార్ట్ టైం ఉద్యోగాలు వున్నాయని వుంది. ఆసక్తి వున్న వా రు సంప్రదించాలని కోరారు. దీంతో ఈ వ్యక్తి ఫోన్‌లో మెసేజ్ పంపిన వ్యక్తులతో మాట్లాడాడు. అనంతరం వారు చెప్పినట్లుగా మొదట కొంత మేర పెట్టుబడులు పెట్టా డు. ఇందులో కొంతమేర లాభాలు రావడంతో బాధితుడికి నమ్మకం కలిగి మోసగాళ్లు చెప్పినట్లుగానే లక్షా 61 వేల 378 రూపాయలు వారి ఖాతాలో జమాచేశాడు. దీ ని తరువాత మరింత పెట్టుబడులు పెట్టాలని సదరు మోసగాళ్లు కోరారు. అయితే తనకు లాభాలు చూపాలని బాధితుడు కోరగా ఫోన్‌లో డిస్‌ప్లేలో చూపారు. అయితే వీటిని డ్రా చేసుకునే అవకాశం ఇవ్వలేదు. దీంతో తాను మోసపోయానని గ్రహించిన బాధితుడు దీనిపై సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీనిపై కేసు నమోదు చేసి విచారణ చేబట్టిన సైబర్ క్రైం పోలీసులు ఈ మోసానికి పాల్పడ్డ వ్యక్తులు మహారాష్ట్రలోని అహ్మద్‌నగర్ జిల్లా కొప్పరగాంకు చెందిన కృష్ణ బాబన్ రావు పవార్ (43), రమాకాంత్ జీవన్ ధన్వాడే (30)గా తేలింది. వీరి కోసం ఆరా తీయగా అప్పటికే పారిపోయారు. అయితే వీరిపై నిఘా వుంచగా ఈ నెల 15వ తేదీన నగరం లోని గచ్చిబౌలికి ఇద్దరు వచ్చి స్థానిక బ్యాంకులో ఖాతాలు తెరిచేందుకు ప్రయత్నిస్తుండగా పక్కా సమాచారంతో పట్టుకున్నారు. ఇద్దరిని విచారించగా తమ నేరాన్ని అం గీకరించారు. వీరి వద్ద నుంచి ఒక లాప్‌టాప్‌తో పాటు 10 సెల్‌ఫోన్లు, తొమ్మిది డెబిట్ కార్డులు, 11 చెక్ బుక్కులు, షెల్ కంపెనీలకు చెందిన మూడు స్టాంపులు లభ్య మయ్యాయి. నిందితులను అరెస్టు చేసి రిమాండుకు తరలించారు. కాగా ఈ తరహా మోసాల పట్ల అన్ని వర్గాల వారు అప్రమత్తంగా వుండాలని డిసిపి కవిత కోరారు.

## మూసీ పునరుజ్జీవాన్ని అడ్డుకొనేందుకే బిజెపి బస్తీ నిద్ర

### కిషన్‌రెడ్డి.. గుజరాత్ మోడల్ తరహాలో అభివృద్ధి చేసుకోవద్దా?!: ఎంపి కిరణ్‌కుమార్‌రెడ్డి

**హైదరాబాద్, నవంబరు 16, ప్రభాతవార్త:** ప్రభుత్వం చేసే అభివృద్ధి కార్యక్రమాలను అడ్డుకోవడమే లక్ష్యంగా బిజెపి చేస్తున్న కుట్రలో భాగంగానే మూసీ పునర్జీవం అడ్డుకోవడానికి బిజెపి బస్తీనిద్ర అంటూ చౌకబారు ఎత్తుగడలు వేస్తున్నదని భువనగిరి ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి విమర్శించారు. మూసీ ప్రక్షాళన రాజకీయం చేయకుండా గంగానది, సబర్మతినది, ప్రక్షాళన కోసం ప్రధాని మోడీ సహకరించిన రీతిలో హైదరాబాద్‌లోని మూసీ నదికి కూడా సహకరించాలని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిని ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి మీడియా ప్రకటనలో కోరారు. హైదరాబాద్ నడిబొడ్డున మూసి నది ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. మిమ్మల్ని ఓట్లేసి గెలిపించిన ప్రజల కోసం పనిచేయాలని ఆయన కోరారు. దక్షిణభారత దేశంను కూడా గుజరాత్ మోడల్‌లో మనం అభివృద్ధిచేసుకోనేందుకు రాజకీయాలకు అతీతంగా పనిచేయాలని ఆయన అన్నారు. ప్రధాని సబర్మతి రివర్‌ఫ్రంట్, గంగానదిపై ఫ్రంట్ సహకరించినమీరు కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న మూసీ ప్రక్షాళన అడ్డుకోనే లక్ష్యంగా వెళ్లడం తప్పని ఆయన అన్నారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి చిత్తశుద్ధి వుంటే మూసీ పరి వాహకప్రాంతంలో పడుకొని వారితో భోజనాలుచేసి యోగక్షేమాలు తెలుసు కోవడంలో తప్పులేదని అన్నారు. బిజెపి అధ్యక్షుడు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి నిద్రపేరుతో రాజకీయాలు చేయడం ఆయన స్థాయికితగదని హితవు చెప్పారు.

## టెట్-2 దరఖాస్తులకు 22 వరకు ఎడిట్ ఆప్షన్

**హైదరాబాద్, నవంబరు 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్)-2024 రెండో విడతకి దరఖాస్తుల ప్రక్రియ కొనసాగు తోంది. టెట్-2కి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకి ఈ నెల 22 వరకు దరఖాస్తుల్లో దొర్లిన తప్పులను సరిచేసుకోవడానికి ఎడిట్ ఆప్షన్ సౌకర్యం కల్పించారు. ఎడిట్ ఆప్షన్‌ను ఈ నెల 16 నుంచి 22 వరకు కల్పించినట్లు పాఠశాల విద్యా డైరెక్టర్, టెట్ ఛైర్మన్ ఈవీ నరసింహారెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు ఆన్‌లైన్‌లో సమర్పించిన దరఖాస్తుల్లో దొర్లిన డాటా తప్పులను సరిచేసుకోవాలని సూచించారు. ఏమైనా టెక్నికల్ సమస్యలు తలెత్తితే 7032901383 నంబర్‌కి గానీ లేదా 9000756178 నంబర్‌లో ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సంప్రదించాలని సూచించారు. టెట్‌కి భారీగా దరఖాస్తులు వస్తున్నాయి. ఇప్పటి వరకు 1,26,052 దరఖా స్తులు వచ్చినట్టు టెట్ అధికారులు తెలిపారు. శనివారం సాయంత్రం వరకు టీజీ టెట్-2024-2కి వచ్చిన దరఖాస్తుల్లో పేపర్-1కి 39,741 దరఖాస్తులు రాగా పేపర్-2కి 75,712 దరఖాస్తులు వచ్చాయి. ఇక రెండింటికి 10,599 దరఖాస్తులు వచ్చాయి. ఈ నెల 20 వరకు టెట్-2కి దరఖాస్తు చేసుకోవడానికి గడువు ఉంది.

## వైరా నదిపై చెక్‌డ్యామ్‌కు నిధులు మంజూరు

**హైదరాబాద్, నవంబరు 16, ప్రభాతవార్త:** వైరా నదిపై మధిర మండలం సిరిపురం వద్ద నిర్మించతలపెట్టిన చెక్ డ్యామ్‌కు నిర్మాణవ్యయం రూ.6,85,20,000కు పెంచుతూ తెలంగాణ ప్రభుత్వం 314జివోను శనివారం జారీచేసింది. ఫిబ్రవరి మొదట చెక్ డ్యామ్ నిర్మాణం కోసం రూ.471లక్షలతో పరిపాలన అనుమతులు మంజూరు చేశారు. సెంట్రల్ డిజైన్ ఆర్గనైజేషన్ సిఇ సూచన మేరకు ఈ ప్రాజెక్టు వ్యయంను పునర్‌మూల్యాంకనం చేశారు.

## టెన్త్ పరీక్ష ఫీజు గడువు 28 వరకు పొడిగింపు

### అపరాధ రుసుంతో డిసెంబరు 30 వరకు అవకాశం

**హైదరాబాద్, నవంబరు 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలో 10వ తరగతి పరీక్ష ఫీజును ఆన్‌లైన్‌లో చెల్లించడానికి అవకాశం కల్పించిన నేపథ్యంలో.. గడువును కాస్త పెంచాలరు. ఈ నెల 18 వరకు ఉన్న గడువును కాస్త.. ఈ నెల 28 వరకు పొడిగించినట్టు ప్రభుత్వ పరీక్షల సంచాలకులు ఏ కృష్ణారావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలోని 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకి మార్చిలో జరిగే వార్షిక పరీక్షలకి సంబంధించిన ఫీజును ఈ నెల 18 వరకు ఎటువంటి అపరాధ రుసుం లేకుండా చెల్లించడానికి అవకాశం కల్పించారు. అయితే గడువును కాస్త ఇప్పుడు ఈ నెల 28 వరకు పొడిగించారు. అపరాధ రుసుం రూ. 50తో డిసెంబర్ 10 వరకు, రూ. 200 అపరాధ రుసుంతో డిసెంబర్ 19 వరకు.. అలాగే అపరాధ రుసుం రూ. 500తో డిసెంబర్ 30 వరకు అవకాశం కల్పించినట్టు కృష్ణారావు ఒక ప్రకటనలో తెలిపారు. రెగ్యులర్ విద్యార్థులకి అన్ని పరీక్షలకు రూ. 125గా ఫీజును నిర్ణయించారు. మూడు అంతకంటే తక్కువ సబ్జెక్టులకి రూ. 110, మూడు అంతకంటే ఎక్కువ సబ్జెక్టులకి రూ. 125గా నిర్ణయించారు. ఒకేషనల్ విద్యార్థులకి రెగ్యులర్ ఫీజుతోపాటు అదనంగా రూ. 60 చెల్లించాలని పేర్కొన్నారు. అయితే ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థుల తల్లిదండ్రుల వార్షికాదాయం గ్రామాల్లోని వారికి రూ. 20వేల లోపుగా.. పట్టణాలు, నగరాల్లోని వారికి రూ. 24వేల లోపు ఉన్న వారికి పరీక్ష ఫీజును మినహాయించనున్నారు.

## నేడు సత్యం రామలింగరాజు బాధితుల పబ్లిక్ హియరింగ్

**హైదరాబాద్, నవంబరు 16, ప్రభాతవార్త:** సత్యం రామలింగరాజు బాధితులు ఆదివారం ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో పబ్లిక్ హియరింగ్ నిర్వహిస్తున్నారు. ఈ హియరింగ్‌కు ఆలిండియా ప్రొఫేషనల్ కాంగ్రెస్ తెలంగాణ కాంగ్రెస్ కమిటి మద్దతు ప్రకటించింది. సుమారు 3000వేల మంది బాధితులు వారి బాధలు వివరిస్తారని ఆలిండియా ప్రొఫేషనల్ కాంగ్రెస్ చైర్మన్ ప్రవీణ్‌చక్రవర్తి తెలిపారు. ఈ పబ్లిక్ హియరింగ్‌కు ఐటి మంత్రి డి.శ్రీధర్‌బాబు, టిపిసిసి చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్, దీపాదాస్ మున్షికూడా హాజరవుతారు. సాయంత్రం నాలుగు గంటలకు ఈ కార్యక్రమం మొదలవుతుందని ఇంకా ఎవరైనా సత్యం బాధితులు ఉంటేవారు హాజరుకావాలని బ్రైయిన్ ఎంటర్‌ప్రైజ్ నిర్వహుకులు తెలిపారు.

## టిజి సెట్‌లో 7.17 శాతం అర్హత

### ఫలితాలను విడుదల చేసిన ఉన్నత విద్యామండలి చైర్మన్ బాలకిష్టారెడ్డి

**హైదరాబాద్, నవంబరు 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉద్యోగాలకు అవసరమైన తెలంగాణ రాష్ట్ర అర్హత పరీక్ష టీజీ సెట్-2024 లో 7.17 మంది అర్హత సాధించారు. ఇందుకు సంబంధించిన ఫలితాలను తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి శనివారం ఉస్మానియా యూనివర్సిటీలో ఓయూ వీసీ ప్రొఫెసర్ కుమార్ మొలుగారంతో కలిసి విడుదల చేశారు. పరీక్షకు మొత్తం 33,494 మంది దరఖాస్తు చేసుకోగా .. వారిలో 26,294 మంది పరీక్షలకు హాజరయ్యారు. పరీక్షకు హాజరైన వారిలో 1884 మంది అర్హత సాధించారు. పరీక్షకు హాజరైన అభ్యర్థుల్లో 7.17శాతం మంది ఉత్తీర్ణత సాధించారు. వారిలో మహిళా అభ్యర్థులు 49.79శాతం ఉండగా.. పురుషులు 50.21 శాతం మంది అర్హత సాధించారు. ఫలితాలకోసం అభ్యర్థులు టీజీ సెట్ అధికారిక వెబ్‌సైట్‌లో.. దరఖాస్తు నంబర్, పుట్టిన తేదీ ఎంటర్ చేయటం ద్వారా ఫలితాలను చూసుకోవచ్చని ఓయూ వీసీ కుమార్ తెలిపారు. పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు త్వరలోనే వెరిఫికేషన్ ప్రక్రియ చేపడతామని.... ఇందుకు సంబంధించిన సమాచారాన్ని వెబ్ సైట్ నుంచి డౌల్ లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అర్హత పరీక్షలో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు ఉన్నత విద్యామండలి చైర్మన్ బాలకిష్టారెడ్డి, ఓయూ వీసీ కుమార్ శుభాకాంక్షలు తెలిపారు. ఉన్నత విద్యారంగంలో బోధన చేసే అత్యంత నైపుణ్యం కలిగిన వారిని ఎంపిక చేయటంలో ఈ పరీక్షకు ఉన్న ప్రాధాన్యతను నొక్కి చెప్పారు. పరీక్ష నిర్వహణ, మూల్యాంకన ప్రక్రియలో పారదర్శకత ఉండేలా టీజీసెట్ బృందం, ఉస్మానియా విశ్వవిద్యాలయం చేస్తున్న కృషిని ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి అభినందించారు.

# సచివాలయంలో ఫైర్‌సేఫ్టీ ప్రదర్శన

## ఉద్యోగుల్లో చైతన్యానికి అగ్నిమాపక శాఖ నిర్వహణ



సచివాలయంలో ఫైర్ సేఫ్టీ నిర్వహిస్తున్న అగ్నిమాపక సిబ్బంది

**హైదరాబాద్, నవంబరు 16, ప్రభాతవార్త:** రాష్ట్ర సచివాలయంలో అగ్నిమాపక శాఖ అగ్నిప్రమాదాలపై ఉద్యోగుల్లో చైతన్యం తీసుకువచ్చేందుకు ప్రత్యేక కార్యక్రమం చేబట్టింది. శనివారం ఉదయం జరిగిన ఈ కార్యక్రమంలో అగ్నిమాపక శాఖతోపాటు సచివాలయ భద్రతను పర్యవేక్షిస్తున్న ఎస్‌పిఎఫ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనుకోకుండా అగ్ని ప్రమాదాలు జరిగినపుడు, పై అంతస్తుల్లో మంటలు చెలరేగినపుడు ఎలా వ్యవహరించాలనే దానిపై అగ్నిమాపక శాఖ సిబ్బంది ఉద్యోగులకు వివరించారు. ఇందుకు సంబంధించిన డ్రిల్ నిర్వహించారు. ఒకవేళ పై అంతస్తుల్లో మంటలు చెలరేగి ఎవరైనా అక్కడ చిక్కుకుపోతే వారిని ఎలా రక్షించాలనే దానిపై ఉద్యోగుల్లో అవగాహన కలిగించారు. మంటలు చెలరేగితే కంగారు పడకుండా వాటిని స్థానికంగా వున్న ఫైర్ సేఫ్టీ సాధనాలతో ఎలా ఆర్పవచ్చో అగ్ని మాపక సిబ్బంది చూపించారు.

పై అంతస్తుల్లో మంటలు చెలరేగితే వాటిని ఆర్పేందుకు వున్న ప్రత్యేక యంత్రాలను కూడా వాడి నీటిని పైకి చిమ్మారు. ఇలా అనేక కా ర్యక్రమాల ద్వారా అగ్నిమాపక సిబ్బంది సచివాలయ ఉద్యోగులతో పాటు ఆ సమయంలో అక్కడికి వచ్చిన సాధారణ ప్రజానీకానికి కీలక సూచనలు చేసి అనేక వివరా లను తెలిపారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక శాఖ అసిస్టెంట్ ఫైర్ ఆఫీసర్ జివి ప్రసాద్, స్టేషన్ ఫైర్ ఆఫీసర్ యాదయ్యతో పాటు ఎస్‌పిఎఫ్ అధికారులు పలువురు పాల్గొన్నారు.

# సిఎం మూడునెలల చాలెంజ్.. ఒక్కరాత్రి బసతో ముగించడం సిగ్గుచేటు

## బిఆర్ఎస్, బిజెపి కలిసి మూసీ ప్రక్షాళనపై కుట్ర

### ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, భువనగిరి ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డి

**హైదరాబాద్, నవంబరు 16, ప్రభాతవార్త:** మూసీ కంపులో మూడు నెలలు ఉండాలని మా సిఎం రేవంత్‌రెడ్డి బిఆర్ఎస్ నేతలకు చాలెంజ్ విసిరితే కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మూసి బాధితులతో కలిసి ఒక రోజు రాత్రి ఉంటామని ముందుకు రావడం సిగ్గుచేటని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అవహేళన చేశారు. శనివారం సిఎల్‌పిలో విలేఖరులతో మాట్లాడుతూ దోమతెరలు, ఫ్యాన్లు, మానక్కలు లేకుండా ఆరు బయట బిజెపి నాయకులు నిద్రపోవాలని ఆయన డిమాండ్ చేశారు. విధిలేక ప్రజలు అక్కడ మురికంపులో దోమల మధ్య రోగాల బారిన పడుతూ దశాబ్దాలు నివాసం ఉంటున్న వారిని అక్కడే అన్ని అవస్థలతో ఉండాలని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కోరుకుంటున్నారా అని ఆయన ప్రశ్నించారు. కేంద్రమంత్రి బిజెపి నాయకులు ఒక్క రాత్రి షో చేసి మీడియా ప్రచారం కోసం వెళ్ళుతున్నారని ఒక్క రాత్రి అక్కడ ఉండి ఏం సాధిస్తారని విప్ నిలదీశారు. మూసి పునర్జీవనం కావాలని కానీ ఎవరిని అక్కడ నుంచి ఖాళీ చేయించవద్దని కిషన్‌రెడ్డి అర్థంలేకుండా మాట్లాడుతున్నారని ఆయన అన్నారు. బిఆర్ఎస్ బిజెపి రెండు కలిసి మూసీ ప్రక్షాళన చేయకుండా కుట్రలు చేస్తున్నాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేస్తున్న పవిత్ర కార్యక్రమానికి ఎవరు అడ్డం వచ్చినా ఊరుకొనేది లేదని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య హెచ్చరించారు. సబర్మతి నమామి గంగే కార్యక్రమాల కోసం ఎవరిని ఖాళీ చేయించలేదా అని ఆయన ప్రశ్నించారు. గుజరాత్‌లో 40వేల కుటుంబాలను తరలించారు మరెందరికో పునరావసం కల్పించడకుండా మోసం చేసిన ఘనత బిజెపి ప్రభుత్వానిది కాదా అని ఆయన ప్రశ్నించారు. కిషన్‌రెడ్డికి సికింద రాబాద్, హైదరాబాద్‌లపై ప్రేమ ఉంటే మూసీ ప్రక్షాళనకు సహకరించాలని ఆయన అన్నారు. కేంద్రంతో నిధులు తీసుకొని రావాలని డిమాండ్‌చేశారు. బిజెపి పాలిత రాష్ట్రాలలో మాత్రం నదులను ప్రక్షాళన చేయెచ్చు కానీ తెలంగాణలో మాత్రం మూసి ప్రక్షాళన చేయవద్దా ఇదెక్కడి న్యాయం కేవలం రాజకీయాల కోసమే బిజెపి మూసిపై రాద్దంతంచేస్తున్నది అని ఆయన భాష్యం చెప్పారు.

**కిషన్‌రెడ్డి మూసీకి నిధులు కావాలని ఢిల్లీలో మోడీ ఇంటిముందు పడుకో : కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి**

మూసీ ప్రక్షాళనకు నిధులు ఇవ్వాలని ఢిల్లీలో ప్రధాని మోడీ ఇంటి ముందు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పడుకోవాలని కేంద్రం నుంచి నిధులు తీసుకొని రావాలని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి హితవు చెప్పారు. మూసీపై బిఆర్ఎస్ బిజెపి దోస్తి నడుస్తోందని సిఎల్‌పిలో శనివారం మీడియాతో ఆయన వ్యాఖ్యానించారు. బిజెపి, బిఆర్ఎస్ గల్లీలో కుస్తి ఢిల్లీలో దోస్తీ అన్నట్లు నటిస్తున్నారని ఆయన ఎద్దేవాచేశారు. కెటిఆర్‌ను ఢిల్లీకి తీసుకెళ్ళి మీ పెద్దలతో ఎందుకు కల్పించావని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని అనీల్‌కుమార్‌రెడ్డి నిలదీశారు. మూసీని రాజకీయం చేయవద్దు అని ఆయన హితవు చెప్పారు.

# సమగ్రశిక్ష ఉద్యోగుల డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలి

## ఎంపి ఈటల, మాజీ ఎంపి ఆర్.కృష్ణయ్య, ఎమ్మెల్సీ కోదండరామ్

### మహాధర్నాకు జిల్లాల నుండి పెద్దఎత్తున హాజరైన ఉద్యోగులు



సమగ్రశిక్ష ఉద్యోగుల ధర్నానుద్దేశించి ప్రసంగిస్తున్న పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్

**హైదరాబాద్ (ధర్నాచౌక్), నవంబరు 16, ప్రభాతవార్త:** సమగ్ర శిక్షా ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు. శనివారం తెలంగాణ సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఇందిరాపార్కు ధర్నా చౌక్‌లో మహాధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు ముఖ్య అతిధిగా హాజరై ఈటల మాట్లాడుతూ పీజీలు, పీహెచ్‌డీలు వంటి ఉన్నత చదువులు చదివి, ప్రభుత్వం ఎప్పటికైనా పర్మనెంట్ చేస్తుందనే ఆశతో 18 సంవత్సరాలుగా 20 వేల మంది ఉద్యోగులు సమగ్ర శిక్షా విధానంలో పని చేస్తు ఎంపికైన సమగ్ర శిక్షా ఉద్యోగులందరినీ పర్మనెంట్ చేయాలని సూచించారు. ముఖ్యమంత్రి ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలన్నారు. అధికారం రాగానే ఓట్లు వేసిన వారిని మర్చిపోతే ప్రజలే ఆగమాగం చేస్తారని హెచ్చరించారు. మూసీ ప్రక్షాళనకు మేము వ్యతిరేకం కాదని, కానీ పేదల ఇళ్లు కూల్చి వారికి నీడ లేకుండా చేస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, మాజీ రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులందరినీ విద్యాశాఖలో విలీనం చేసి, రెగ్యులర్ చేయాలని, అప్పటి వరకు పేస్కేల్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి ఉద్యోగికి జీవిత బీమా పది లక్షలు, ఆరోగ్య బీమా పది లక్షలు కల్పించాలని, ఎస్ఎస్ఏ ఉద్యోగులకు పదవీవిరమణ చేస్తున్న వారికి బెనిఫిట్స్ కింద పది లక్షలు ఇవ్వాలని, ప్రభుత్వ, విద్యాశాఖ నియామకాలలో వెయిటేజ్ కల్పించాలని కోరారు. ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ కేంద్ర రాష్ట్రాల మధ్య సమన్వయం లేక సమగ్ర శిక్ష ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వంతో మాట్లాడి, సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తెలంగాణ సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దుండిగల్ యాదగిరి, ప్రధాన కార్యదర్శి ఝాన్సీ సౌజన్యల ఆధ్వర్యంలో జరిగిన ఈ మహాధర్నాలో కాంగ్రెస్ అధికార ప్రతినిధి హర్షవర్ధన్‌రెడ్డి, టీఎస్‌యూటీఎఫ్ ప్రధాన కార్యదర్శి చావ రవి, వెంకట్, పీఆర్‌టియూ పింగళి శ్రీపాల్ రెడ్డి, దామోదర్‌రెడ్డి, టీయూపీఎస్ అధ్యక్షులు హనుమంతర్‌రావు, టీఎస్‌టీటీఎఫ్ అధ్యక్షులు లక్ష్మం నాయక్, సమగ్ర శిక్షా ఉద్యోగ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# రేపటి నుంచి బిసి కమిషన్ జిల్లాల పర్యటన

## 26 వరకు ఆయా జిల్లాల్లో బహిరంగ విచారణ

**హైదరాబాద్, నవంబరు 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఈ నెల 18 నుంచి 26 వరకు తెలంగాణ వెనుకబడిన తరగతుల కమిషన్ జిల్లాల్లో పర్యటించనుంది. రాష్ట్రంలో విద్య, ఉద్యోగ పరంగా బీసీల స్థితిగతుల అధ్యయనంలో భాగంగా ప్రజలు, కుల సంఘాలనుండి విజ్ఞాపనలను, వినతులు, సలహాలు, సూచనలను కమిషన్ ఆహ్వానిస్తోంది. అందులో భాగంగా పాత ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో బహిరంగ విచారణలను చేపట్టాలని కమిషన్ నిర్ణయించింది. ఇప్పటికే తొలి విడతలో భాగంగా అక్టోబరు 28 నుండి నవంబరు 2 వరకు ఆదిలాబాదు, నిజామాబాదు, సంగారెడ్డి, కరీంనగర్, హన్మకొండలో కమిషన్ పర్యటించింది. ఇప్పుడు ఈ నెల 18 నుంచి 26 వరకు మిగిలిన 5 పాత ఉమ్మడి జిల్లా కేంద్రాలలో కమిషన్ బహిరంగ విచారణ నిర్వహించనున్నారు. 18న నల్గొండ, 19న ఖమ్మం, 21న రంగారెడ్డి, 22న మహబూబ్‌నగర్, 23న హైదరాబాద్ జిల్లా కలెక్టరు కార్యాలయాలలో బహిరంగ విచారణను నిర్వహించనుంది. జిల్లా కేంద్రాలలో నిర్వహించిన బహిరంగ విచారణకు హాజరు కాలేనివారు ఈ నెల 25, 26 తేదీల్లో ఖైరతాబాద్‌లోని కమిషన్ కార్యాలయంలో జరగనున్న బహిరంగ విచారణకు హాజరు కావచ్చునని బీసీ కమిషన్ పేర్కొంది. బహిరంగ విచారణలకు వ్యక్తిగతంగా హాజరు కాలేనివారు.. పోస్టు ద్వారా తమ విజ్ఞాపనలను ఖైరతాబాద్ లోని కమిషన్ కార్యాలయానికి ఈ నెల 26 సాయంత్రం 5 గంటలలోపు చేరేవిధంగా పంపవచ్చునని... ప్రజలు, సంఘాలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని బీసీ కమిషన్ ప్రజలందరికీ విజ్ఞప్తి చేసింది.

## జహీరాబాద్ బైపాస్‌పై డివైడర్‌ను ఢీకొన్న కారు

### ఇద్దరు మృతి.. మరో ఇద్దరికి తీవ్రగాయాలు

### దైవదర్శనానికి వెళ్లివస్తూ అనంతలోకాలకు..



రోడ్డు ప్రమాదానికి గురైన కారు

**జహీరాబాద్, నవంబరు 16, ప్రభాతవార్త:** దైవదర్శనానికి వెళ్లి తిరిగి వస్తుం డగా రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు అక్కడికి అక్కడే మృతి చెందగా మరో ఇద్దరు తీవ్రగాయాలకు గురైన సంఘటన శనివారం సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణ శివారులోని బైపాస్‌లో చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించి ఎస్ఐ ఎం కాశీనాథ్ కథనం ప్రకారం.. హైదరాబాద్ సూరారం శివాలయం కాలనీకి చెందిన కుటుంబం గురువారం హైద్రాబాద్ నుంచి కర్ణాటకలోని గనగాపూర్ దేవాలయానికి దర్శనానికి కారులో వెళ్లి దర్శనం చేసుకుని తిరిగి స్వగ్రామానికి పయమయ్యారు. శనివారం తెల్లవారు జాము జహీరాబాద్ బైపాస్ రోడ్డు ఇంద్రప్రస్థ వెంచర్ సమీ పంలో డివైడర్‌ను కారు ఢీకొనడంతో ప్రమాదంలో ప్రయాణిస్తున్న నర్సింగ్‌రావు, సురేష్ అక్కడికి అక్కడే మృతి చెందగా శివకుమార్, మనోజ్‌కుమార్ తీవ్రగాయాలకు గురయ్యారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రికి తరలించారు. క్షతగాత్రుల్లో ఒకరి పరిస్థితి విషమంగా ఉందని, ఈ మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కాశీనాథ్ వివరించారు.

## కామన్ స్కూల్ విద్యావిధానాన్ని అమలు చేయాలి

### విద్యాకమిషన్ చైర్మన్‌కు టిపిటిఎఫ్ విజ్ఞప్తి

**హైదరాబాద్, నవంబరు 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కామన్ స్కూల్ విద్యా విధానాన్ని అమలు చేయాలని తెలంగాణ ప్రొగ్రెసీవ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపీటీఎఫ్) డిమాండ్ చేసింది. ఈ మేరకు టీపీటీఎఫ్ నాయకులు శనివారం తెలంగాణ విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళికి విజ్ఞప్తి చేశారు. ఎస్సీఈఆర్టీ కార్యాలయంలో విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళితోపాటు కమిషన్ సభ్యులతో టీపీటీఎఫ్ నాయకులు కలిసి.. విద్యారంగంలో తీసుకరావల్సిన మార్పుల గురించి చర్చించి.. విద్యా విధానంపై కొన్ని ప్రతిపాదనలు చేస్తూ ఒక రిపోర్టును కమిషన్‌కి అందించినట్టు రాష్ట్ర అధ్యక్షులు వై అశోక్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి నాగిరెడ్డి తెలిపారు. రాష్ట్రంలో విద్యారంగం సంక్షోభంలో ఉందని, మంత్రి పిల్లలైనా, అటెండర్ పిల్లలైనా, కలెక్టర్ పిల్లలైనా, కార్మికుల పిల్లలైనా ఒకే పాఠశాలలో చదువుకునే కామన్ స్కూల్ విద్యా విధానాన్ని ప్రవేశపెట్టాలని కోరారు. రాజ్యాంగ లక్ష్యాలకు భిన్నంగా ఉన్న నూతన జాతీయ విద్యా విధానంను రాష్ట్ర ప్రభుత్వం తిరస్కరించాలని కోరారు.

పాఠశాల కరికులంలో శాస్త్రీయ విద్యా విధానానికి అను గుణంగా ఆధునిక శాస్త్ర సాంకేతిక రంగాలలో జరిగిన అభివృద్ధిని పాఠ్యాంశాలలో చేర్చాలని కోరారు. ప్రాథమిక పాఠశాలల్లో ప్రతి తరగతికి ఒక టీచర్‌ను. తరగతికి ఒక గది మరియు ప్రాథమిక పాఠశాలకు ప్రధానోపాధ్యాయుల పోస్ట్‌ను మంజూరు చేయాలని కోరారు. పూర్వ ప్రాథమిక తరగతులను ప్రాథమిక పాఠశాలలకు అనుసంధానం చేస్తూ పూర్వ ప్రాథమిక విద్యపై శిక్షణ పొందిన రెగ్యులర్ టీచర్‌ను నియమించాలని కోరారు.

పాఠశాలలో ఉపాధ్యాయులకు బోధనేతర పనులను అప్ప గించకూడదని, ఆన్‌లైన్ క్లరికల్ వర్క్ లేకుండా చేయాలని కోరారు. రాష్ట్ర బడ్జెట్లో విద్యకు కనీసం 20 శాతం నిధులు కేటాయించాలని, విద్యార్థులకు పాఠ్య పుస్తకాల భారం తగ్గిస్తూ మార్పులు చేయాలని కోరారు.

## అక్రమ అరెస్టులతో విద్యార్థి ఉద్యమాన్ని ఆపలేరు

### ఎబివిపి రాష్ట్ర కార్యదర్శి చింతకాయల ఝాన్సీ

**హైదరాబాద్, నవంబరు 16, ప్రభాతవార్త:** అక్రమ అరెస్టులతో విద్యార్థి ఉద్యమాన్ని ఆపలేరని ఎబివిపి రాష్ట్ర కార్యదర్శి చింతకాయల ఝాన్సి అన్నారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. పేదింటి బిడ్డ బాసర ద్వితీయ సంవత్సరం చదువుతున్న స్వాతిప్రియ ఆత్మహత్య చేసుకొని బలవన్మరణానికి పాల్పడిందన్నారు. తాను ఆత్మహత్య చేసుకోవడానికి గల కారణాలు సీనియర్ల, అధికారుల యొక్క వేధింపులని, ఈ విషయాలపై అనేకసార్లు యూనివర్సిటీ అధికా రులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోని కారణంగా మానసికంగా ఎంతో కృంగిపోయిన విద్యార్థిని నిండు ప్రాణాలు సరస్వతి ఒడిలో కోల్పోయింది. ఆత్మహత్యకు గల కారణాలు తెలుసుకొని నిందితులను కఠినంగా శిక్షించాలన్నారు. స్వాతి ప్రియ ఆత్మహత్యతో పాటు వరుస ఆత్మహత్యలపైన విచారణ జరిపించి బాధ్యులపైన కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ప్రభుత్వ విద్యాసంస్థలకు తక్షణమే తాగునీటి వసతి

## మిషన్‌భగీరథలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులకు ప్రతినెలా వేతనాలు ఇవ్వాలి

### వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి దామోదర రాజనర్సింహా

**సంగారెడ్డి బ్యూరో నవంబరు 16, ప్రభాతవార్త:** జిల్లాలోని ప్రభుత్వ విద్యా సంస్థలు రెసిడెన్షియల్ పాఠశాలలకు, కస్తూరిబా పాఠశాలలో విద్యార్థుల సంఖ్య కు అనుగుణంగా తాగునీటి వసతి కల్పించాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ గ్రామీణ మంచినీటి సరఫరా శాఖ (ఆర్డబ్ల్యూఎస్) అధికారులను ఆదేశించారు. శనివారం ఆర్ డబ్ల్యూ ఎస్ (రూరల్ వాటర్ సప్లై) ఇంజనీర్లతో సంగారెడ్డిలోని తన నివా సంలో, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సమీక్ష సమా వేశాన్ని నిర్వహించారు. మంత్రి మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కాలేజీలు, ఇతర విద్యా సంస్థలకు వెంటనే తాగునీటి సరఫరా కనెక్షన్స్ ఇవ్వాలని అధికారులను ఆదేశిం చారు. ముఖ్యంగా రెసి డెన్షియల్ విద్యాసంస్థలో ప్రస్తుతం ఉన్న వాటర్ కనెక్షన్స్ సరిపోవడం లేదని ఫిర్యా దులు వస్తు న్నాయని, ఆ ఫిర్యా దులను పరిష్కరించాలన్నారు. విద్యార్థుల సంఖ్యను దృష్టిలో పెట్టు కుని తక్షణమే అదనపు కనెక్షన్స్ ఇవ్వాలని మంత్రి సూచించారు. మిషన్ భగీరథ ద్వారా మంచినీటి సరఫరా పూర్తి స్థాయి లో అందించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్స్, వాటర్ సప్లై చేయిన్‌కు సంబంధించి రిపేర్లను, ఎప్పటికప్పుడు చేయించాలన్నారు.

వేసవిలో తాగు నీటి సమస్య రాకుండా ముందు నుంచే జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రణాళిక ప్రకారం రాను న్న వేసవిలో పాల్గొనేటి సమస్య తలెత్తకుండా అవసరమైన ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాల న్నారు. ఆర్ డబ్ల్యూఎస్‌కు సంబంధించిన పెండింగ్ బిల్లులపై కలెక్టర్ వల్లూరు క్రాంతితో ఫోన్‌లో మాట్లాడి బిల్లులు వెంటనే విడుదల చేయాలన్నారు. మిషన్ భగీరథలో పనిచేస్తున్న అవుట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగుల వేతనాలను ప్రతి నెలా చెల్లించాలని, వారిని ఇబ్బంది పెట్టొద్దని అధికారులను ఆదేశించారు. సంబంధిత మ్యాన్ పవర్ ఏజెన్సీలతో సమావేశం నిర్వహించాలని, రెగ్యు లర్‌గా వేతనాలు విడుదల అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

ఈ నెలాఖరులోగా జిల్లాలోని వాటర్ ట్రీట్ మెంట్ ప్లాంట్ల పరిశీలనకు రానున్నట్లు అధికారులకు మంత్రి తెలిపారు. ఈసమావేశంలో ట్రయినింగ్ కలెక్టర్ మనోజ్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ రఘువీర్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు(ఈఈ) విజయలక్ష్మి, నాగభూషణం, సంపత్, పాషా ఇతర అధికారులు పాల్గొన్నారు.

## గ్రేటర్ పరిధిలో వాటర్ ఫిజిబిలిటీ ధ్రువపత్రం జారీ ప్రక్రియ సులభతరం

**హైదరాబాద్, నవంబరు 16, ప్రభాతవార్త:** నూతన భవన నిర్మాణదారులకు జలమండలి శుభవార్త చెప్పింది. కొత్తగా భవనాలు నిర్మించుకునే వారు జిహెచ్ఎంసి అనుమతుల కోసం సమర్పించాల్సిన వాటర్ ఫీజిబిలిటీ ధృవపత్రాన్ని జారీ చేసే ప్రక్రియను జలమండలి సులభతరం చేసింది. గ్రేటర్ పరిధిలోని నూతన భవనం నిర్మించాలంటే జిహెచ్ఎంసి అనుమతి తప్పనిసరి. ఈ అనుమతి కోసం భవన యజమానులు విద్యుత్ ఫీజబిలిటితో పాటు జలమండలి జారీ చేసే వాటర్ ఫీజబిలిటి ధృవపత్రం సమర్పించాలి. గతంలో ఈ సర్టిఫికెట్స్ పొందాలంటే జలమండలి సర్కిల్ కార్యాలయాల్లో సిజిఎం జారీ చేసేవారు. వివిధ కారణాల రీత్యా ఈ ప్రక్రియలో జాప్యం జరిగేది. దీన్ని నివారించి, ఆ ప్రక్రియను సులభతరం చేయడానికి దృవపత్రాల జారీని జలమండలి కేంద్ర కార్యాలయం నుంచే చేపట్టేలా మార్పులు చేశారు. ఇందుకోసం వాటర్ ఫీజబిలిటి దృవపత్రాలు జారీ చేయడానికి జలమండలి ఒక కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ వినియోగదారుల నుంచి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి ధ్రువపత్రాలు జారీ చేస్తుంది. ఈ దృవపత్రాల కోసం వినియోగదారులు ముందుగా సంబంధిత తమ దగ్గర్లోని సిజిఎంలకు దరఖాస్తులు సమర్పించాలి. వారు ఆరు రోజుల పాటు వాటిని పరిశీలించి ఖైరతాబాద్ లోని జలమండలి ప్రధాన కార్యాలయంలో ఉన్న కమిటీకి పంపిస్తుంది. సర్టిఫికెట్ల కోసం దరఖాస్తు చేసుకున్న వినియోగదారులు 30 రోజుల్లోగా సొమ్ము చెల్లించాల్సి ఉంటుంది. దరఖాస్తుల్ని క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం నిర్దేశిత ఐదు రోజుల్లో (పని దినాలు) రెవెన్యూ విభాగ చీఫ్ జనరల్ మేనేజర్ (సీజీఎం) దృవపత్రాల్ని జారీ చేస్తారు. దీని వల్ల భవనాలు నిర్మించుకునే వాళ్లకు పని, దృవపత్రాల విషయంలో ఆలస్యం జరగకుండా ఉంటుంది.

# జనవరి 3న 'ప్రేమ చరిత్ర-కృష్ణ విజయం'



తెలుగు చలనచిత్ర చరిత్రలో చెరగని ముద్ర వేసి, సౌజన్యానికి, సాహసానికి నిలువెత్తు నిర్వచనంగా నిలిచిన సూపర్ స్టార్ కృష్ణ నటించిన చివరి చిత్రం ప్రేమ చరిత్ర కృష్ణ విజయం. అంబుజా మూవీస్ రామ్ ఫిల్మ్స్ బ్యానర్స్‌పై హెచ్.మధుసూదన్ దర్శకనిర్మాతగా రూపొందిన ఈ చిత్రంలో యశ్వంత్ సుహాసిని జంటగా నటించగా, నాగబాబు, ఆలీ తదితరులు ముఖ్య పాత్రలు పోషించారు. నవంబర్ 16, సూపర్ స్టార్ కృష్ణ ద్వితీయ వర్ధంతి సందర్భంగా ఈ చిత్రం విడుదల తేదిని ప్రకటించేందుకు పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నిర్మాతల మండలి అధ్యక్షులు కె.ఎల్.దామోదర్ ప్రసాద్, దర్శకుల సంఘం అధ్యక్షులు వీరశంకర్, ప్రముఖ దర్శక నిర్మాత సునీల్ కుమార్ రెడ్డి, ప్రముఖ నిర్మాత తుమ్మలపల్లి రామ సత్యనారాయణ, హతవిధి చిత్రంతో హీరోయిన్ కమ్ ప్రొడ్యూసర్‌గా పరిచయమవుతున్న డైనమిక్ లేడి లల్లీ మధుమిత, కృష్ణ ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఖాదర్ గోరి, పద్మాలయ శర్మ, సీనియర్ ఫిల్మ్ జర్నలిస్ట్ ధీరజ అప్పాజీ, దర్శకనిర్మాత హెచ్.మధుసూదన్, సహ నిర్మాత బండ్రి నాగరాజ్ గుప్తా పాల్గొన్నారు. సూపర్ స్టార్‌కు ఘన సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పించి, విడుదల తేది ప్రకటించేందుకు పత్రికా సమావేశం నిర్వహించారు. నివాళి అర్పించిన అనంతరం సినిమాను జనవరి 3న సంక్రాంతి కానుకగా విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు. ప్రేమచరిత్ర కృష్ణ విజయం కృష్ణ నటించిన చివరి చిత్రంగా చరిత్రలో నిలిచిపోతుందని, కృష్ణను అభిమానించే ప్రతి ఒక్కరూ ఈ చిత్రాన్ని చూడాలని అతిథులు ఆకాంక్షించారు. సూపర్ స్టార్ కృష్ణకు సంక్రాంతితో గల అనుబంధాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. దర్శకనిర్మాత మధుసూదన్‌ను అభినందించారు. దర్శక నిర్మాత మధుసూదన్ మాట్లాడుతూ, సూపర్ స్టార్ కృష్ణతో సినిమా రూపొందించడం తన అదృష్టంగా భావించానని, ఆయన నటించిన ఆఖరు చిత్రం విడుదల కాని చిత్రాల జాబితాలో ఉండకూడదనే పట్టుదలతో ఎన్నో వ్యయప్రయాసల కోర్చి ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకు వస్తున్నామని తెలిపారు. ఆధునిక సాంకేతిక హంగులన్నీ అద్దుకున్న ఈ చిత్రం కృష్ణ అభిమానులతో పాటు అందరినీ అమితంగా అలరిస్తుందని మధుసూదన్ పేర్కొన్నారు. ఎం.ఎం.శ్రీలేఖ సంగీతం సమకూర్చిన ఈ చిత్రానికి పబ్లిసిటీ డిజైనర్: శ్రీకాంత్, పి.ఆర్.ఒ: ధీరజ్ అప్పాజీ, సహ నిర్మాతలు బండ్రి నాగరాజ్ గుప్తా బి.వెంకటేష్ శెట్టి శ్రీపాద హన్ చాటే, కథ స్క్రీన్ ప్లే మాటలు నిర్మాణం దర్శకత్వం: హెచ్.మధు సూదన్.

# 'కుబేర' స్పెల్‌బైండింగ్ ఫస్ట్ గ్లింప్స్

నేషనల్ అవార్డ్ విన్నింగ్ డైరెక్టర్ శేఖర్ కమ్ముల మచ్ అవైటెడ్ ప్రాజెక్ట్ కుబేరలో ధనుష్, నాగార్జున, రష్మిక మందన్న కంప్లీట్ డిఫరెంట్ పాత్రల్లో కనిపించబోతున్నారు. ఇటీవల విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్‌లు, క్యారెక్టర్ ఇంట్రడక్షన్ వీడియోలు ఇప్పటికే హ్యూజ్ బజ్ క్రియేట్ చేశాయి. సూపర్ స్టార్ మహేష్ బాబు హైలీ యాంటిసిపేటెడ్ కుబేర ఫస్ట్ గ్లింప్స్‌ని లాంచ్ చేశారు. ఫస్ట్ గ్లింప్స్‌ని ప్రతి లీడ్ రోల్‌పై క్యురియాసిటీ క్రియేట్ చేసేలా ప్రజెంట్ చేశారు. ధనుష్ స్లమ్స్‌లో హంబుల్ లైఫ్‌ని గడుపుతున్న వ్యక్తిగా పరిచయం అయ్యారు. ఎలాంటి పరిస్థితులు ఉన్నప్పటికీ అతని ముఖంలో ఆనందంకనిపిస్తోంది. మరో వైపు, నాగార్జున తన కుటుంబంతో ముంబైలో నివసిస్తున్న సక్సెస్ ఫుల్ మ్యాన్‌గా కనిపించారు. జిమ్ సర్భ్ బిలియనీర్ బిజినెస్ మ్యాన్‌గా కనిపిస్తాడు, రష్మిక మందన్న పాత్ర ఆమె మధ్యతరగతి జీవితంలో అసంతృప్తితో పోరాడుతున్నట్లు కనిపిస్తుంది, మరింత ప్రోగ్రెస్ కోసం ఆరాటపడుతుంది. ప్రతి పాత్రని వారి ఎమోషనల్ కాన్ఫ్లిక్ట్‌తో పోరాడుతున్నట్లు ప్రజెంట్ చేశారు, గ్లింప్స్ పవర్ ఫుల్ మూమెంట్స్‌ని అందిస్తోంది, ధనుష్ సంప్రదాయ తెల్లని లుంగీ, చొక్కా ధరించి కనిపించారు. అతని ముఖంలో అసంతృప్తి నోటీస్ చేయొచ్చు. శేఖర్ కమ్ముల క్లవర్ కట్ మనకు సమాధానాల కంటే ఎక్కువ ప్రశ్నలను రేకెత్తిస్తుంది. కథనుఎక్కువగా రివిల్ చేయకుండా పాత్ర పరిచయాలు, వారి ఎమోషనల్ ఆర్క్‌లపై దృష్టి సారిస్తుంది. ధనుష్, నాగార్జున, జిమ్ సర్భ్, రష్మిక మందన్న తమదైన ఎనర్జీని తెరపైకి తెస్తున్నారు. విజువల్‌గా కుబేర కట్టిపడేసింది. నికేత్ బొమ్మి సినిమాటోగ్రఫీ అద్భుతంగా వుంది. రాక్‌స్టార్ దేవి శ్రీ ప్రసాద్ బ్రిలియంట్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ టీజర్‌కు ఇంటెన్స్ అండ్ ఎనర్జిటిక్ లేయర్‌ని యాడ్ చేసింది. అతని మ్యూజిక్ ఎమోషన్‌ని మరింతగా ఎలివేట్ చేసింది. ఈ వీడియో సినిమా యొక్క గ్రాండ్ ప్రొడక్షన్ వాల్యూస్‌ని తెలియజేస్తుంది. మొత్తానికి, కుబేరు ఫస్ట్ గ్లింప్స్ ఎమోషనల్ డెప్త్, విజువల్ గ్రాండియర్‌తో అదరగొట్టింది. బిగ్గెస్ట్ స్టార్ కాస్ట్, గ్రేట్ స్టోరీ టెల్లర్ శేఖర్ కమ్ముల డైరెక్షన్‌లో వస్తున్న కుబేర‌పై ఇప్పటికే భారీ అంచనాలు వున్నాయి. ఆ అంచనాలని ఫస్ట్ గ్లింప్స్ మరింతగా పెంచింది. శేఖర్ కమ్ముల అమిగోస్ క్రియేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌తో కలిసి సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్ మోహన్ రావు ఈ చిత్రాన్ని నిర్మించారు. కుబేర తమిళం, తెలుగుహిందీలలో రూపొందుతున్న మల్టీలింగ్వల్ ప్రాజెక్ట్.



# తెలుగులో 'భైరతి రణగల్' విడుదల



కన్నడ స్టార్ హీరో శివరాజ్ కుమార్ మరో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్నారు. ఆయన హీరోగా నటించిన "భైరతి రణగల్" సినిమా ఈ రోజు థియేటర్స్‌లోకి వచ్చి ఘన విజయాన్ని సొంతం చేసుకుంది. ఈ సినిమాకు భారీ ఓపెనింగ్స్ వస్తున్నాయి. సూపర్ హిట్ మూవీ మఫ్టీకి ప్రీక్వెల్‌గా టాలెంటెడ్ డైరెక్టర్ నర్తన్ ఈ చిత్రాన్ని రూపొందించారు. గీతా పిక్చర్స్ బ్యానర్‌పై గీతా శివరాజ్ కుమార్ భైరతి రణగల్ చిత్రాన్ని నిర్మించారు. త్వరలోనే ఈ సినిమా గ్రాండ్ రిలీజ్‌తో తెలుగు ఆడియెన్స్ ముందుకు రాబోతోంది. ఈ సినిమా బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న సంతోషంలో శివరాజ్ కుమార్ అభిమానులు సినిమాలోని ఆయన మేకోవర్ తో థియేటర్స్ వద్ద సందడి చేస్తున్నారు. భైరతి రణగల్ చిత్రంలో ఇతర కీలక పాత్రల్లో రాహుల్ బోస్, నానా పటేకర్, రుక్మిణి వసంత్, అవినాష్, యోగి బాబు, దేవరాజ్ నటించారు. తెలుగులోనూ పలు క్రేజీ ప్రాజెక్ట్స్ లో నటిస్తున్న శివరాజ్ కుమార్..భైరతి రణగల్ మూవీతో ఇక్కడా మంచి విజయాన్ని అందుకోబోతున్నారు. నటీనటులు శివరాజ్ కుమార్, రాహుల్ బోస్, నానా పటేకర్, రుక్మిణి వసంత్, అవినాష్, యోగి బాబు, దేవరాజ్ , ఛాయా సింగ్, ఉదయ్ మహేశ్, తదితరులు. టెక్నికల్ టీమ్: ఎడిటింగ్ ఆకాష్ హిరేమత్, సినిమాటోగ్రఫీ: ఐ నవీన్ కుమార్, మ్యూజిక్ రవి బస్రూర్, పీఆర్‌ఓ: జీఎస్ కే మీడియా(సురేష్ శ్రీనివాస్), బ్యానర్: గీతా పిక్చర్స్ నిర్మాత: గీతా శివరాజ్ కుమార్, రచన, దర్శకత్వం నర్తన్.


# 'భైరవం' నుంచి పూర్ణిమగా దివ్యా పిళ్లై



లీడ్ యాక్టర్స్ బెల్లంకొండ సాయి శ్రీనివాస్, నారా రోహిత్, మంచు మనోజ్ ఫస్ట్ లుక్ పోస్టర్‌లను రిలీజ్ చేసిన తర్వాత భైరవం మేకర్స్ ఇప్పుడు ఫీమేల్ లీడ్ పాత్రలపై దృష్టి పెట్టారు. విజయ్ కనకమేడల దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని శ్రీ సత్యసాయి ఆర్ట్స్‌పై కెకె రాధామోహన్ నిర్మించారు. ఈ చిత్రాన్ని పెన్ స్టూడియోస్ డాక్టర్ జయంతి లాల్ గదా సమర్పిస్తున్నారు. భైరవం ఇప్పటికే స్ట్రాంగ్ బజ్‌ను క్రియేట్ చేసింది. ఈ మూవీలో ముగ్గురు హీరోయిన్స్ నటిస్తున్నారు. రీసెంట్‌గా వెన్నెల పాత్రలో అదితి శంకర్‌ని పరిచయం చేసిన ఫస్ట్ లుక్‌కి మంచి రెస్పాన్స్ వచ్చింది. మరో ఇద్దరు హీరోయిన్స్ పరిచయం చేశారు. దివ్యా పిళ్లైని బంగారు బొమ్మ పూర్ణిమగా, మరో హీరోయిన్ ఆనందిని తెలుగింటి అందం నీలిమగా పరిచయం చేస్తూ ఫస్ట్ లుక్స్ రిలీజ్ చేశారు. పోస్టర్‌లో దివ్యా పిళ్లై ట్రెడిషనల్ శారీలో బ్యూటీఫుల్‌గా కనిపించారు. ఫస్ట్ లుక్‌లో నిజంగానే బంగారు బొమ్మలా ఆకట్టుకున్నారు. తులసి కోట దగ్గర పూజ చేస్తున్న ఆనంది తెలుగింటి అందంగా మైమరపించారు. ఈ రెండు పోస్టర్స్ ప్రస్తుతం సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతున్నాయి. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ హరి కె వేదాంతం, సంగీతం శ్రీ చరణ్ పాకాల. ఛోటా కె ప్రసాద్ ఎడిటింగ్, బ్రహ్మ కడలి ప్రొడక్షన్ డిజైనర్. సత్యర్షి, తూమ్ వెంకట్ డైలాగ్స్ రాస్తున్నారు. తారాగణం: బెల్లంకొండ సాయి శ్రీనివాస్, మనోజ్ మంచు, నారా రోహిత్, అదితి శంకర్, దివ్యా పిళ్లై, సాంకేతిక సిబ్బంది: స్క్రీన్‌ప్లే దర్శకత్వం: విజయ్ కనక మేడల, నిర్మాత: కేకే రాధామోహన్, సమర్పణ: డా.జయంతిలాల్ గడ (పెన్ స్టూడియోస్), సినిమాటోగ్రాఫర్: హరి కె వేదాంతం, ప్రొడక్షన్ డిజైనర్: బ్రహ్మ కడలి, ఎడిటర్: ఛోటా కె ప్రసాద్ సంగీతం: శ్రీ చరణ్ పాకాల డైలాగ్స్: సత్యర్షి, తూమ్ వెంకట్ సాహిత్యం: భాస్కర భట్ల, కాసర్ల శ్యామ్, చైతన్య ప్రసాద్, బాలాజీ, తిరుపతి.

# రూ.50 కోట్ల కలెక్షన్స్ సాధించిన 'క'

థ్రిల్లర్ జానర్‌లో ప్రేక్షకులకు సరికొత్త సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ ఇచ్చి ఘన విజయాన్ని అందుకుంది కిరణ్ అబ్బవరం క. దీపావళి బాక్సాఫీస్ రేసులో విన్నర్‌గా నిలిచిన ఈ సినిమా వరల్డ్ వైడ్ 50 కోట్ల రూపాయల గ్రాస్ కలెక్షన్స్ సాధించింది. బ్లాక్ బస్టర్ సక్సెస్‌తో సెకండ్ వీక్ కంప్లీట్ చేసుకుని థర్డ్ వీక్ ప్రదర్శితమవుతోంది. రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు ఓవర్సీస్ లోనూ క సినిమాకు మంచి వసూళ్ల దక్కాయి. సినిమా బాగుంటే ప్రేక్షకులు ఎప్పుడైనా, ఎలాంటి పరిస్థితుల్లోనైనా ఆదరిస్తారని చెప్పేందుకు కిరణ్ అబ్బవరం క ది బెస్ట్ ఎగ్జాంపుల్‌గా నిలుస్తోంది. ఈ సినిమాలో నయన్ సారిక, తన్వీ రామ్ హీరోయిన్స్‌గా నటించారు. శ్రీమతి చింతా వరలక్ష్మి సమర్పణలో శ్రీచక్రాస్ ఎంటర్ టైన్ మెంట్స్ తో బ్యానర్‌పై చింతా గోపాలకృష్ణ రెడ్డి భారీ ప్రొడక్షన్ వ్యాల్యూస్‌తో నిర్మించారు. దర్శక ద్వయం సుజీత్, సందీప్ క సినిమాతో తమ ప్రతిభ నిరూపించుకున్నారు. క సినిమాను తెలుగులో ప్రొడ్యూసర్ వంశీ నందిపాటి రిలీజ్ చేయగా.. ఈ నెల 22న మలయాళంలో స్టార్ హీరో దుల్కర్ సల్మాన్ తన వేఫరర్ ఫిలింస్‌పై రిలీజ్ చేయబోతున్నారు. నటీనటులు: కిరణ్ అబ్బవరం, నయన్ సారిక, తన్వీ రామ్, అచ్యుత్ కుమార్, రెడిన్ కింగ్స్ లే, బలగం జయరాం,



తదితరులు. టెక్నికల్ టీమ్: ఎడిటర్ శ్రీ వరప్రసాద్, డీవోపీస్ విశ్వాస్ డానియేల్, సతీష్ రెడ్డి మాసం, మ్యూజిక్: సామ్ సీఎస్, ప్రొడక్షన్ డిజైనర్ సుధీర్ మాచర్ల, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: చవాన్, క్రియేటివ్ ప్రొడ్యూసర్ రితికేష్ గోరక్, లైన్ ప్రొడ్యూసర్ కేఎల్ మదన్, సిఇఒ రహస్య గోరక్ (కేఏ ప్రొడక్షన్స్), కాస్ట్యూమ్స్: అనూష పుంజ్ల, మేకప్: కొవ్వాడ రామకృష్ణ, ఫైట్స్: రియల్ సతీష్, రామ్ కృష్ణన్, ఉయ్యాల శంకర్, కొరియోగ్రఫీ: పొలాకి విజయ్‌వీఎఫ్ఎక్స్.




# 'కంగువ' హాయ్యెస్ట్ కలెక్షన్స్ సాధిస్తోంది

స్టార్ హీరో సూర్య నటించిన ప్రెస్టీజియస్ మూవీ కంగువ. ఈ చిత్రాన్ని భారీ పీరియాడిక్ యాక్షన్ ఫిల్మ్‌గా దర్శకుడు శివ రూపొందించారు. దిశా పటానీ, బాబీ డియోల్ కీలక పాత్రల్లో కనిపించారు. కంగువ సినిమాను హ్యూజ్ బడ్జెట్‌తో ప్రముఖ నిర్మాణ సంస్థలు స్టూడియో గ్రీన్, యూవీ క్రియేషన్స్ బ్యానర్స్ పై కేఈ జ్ఞానవేల్ రాజా, వంశీ, ప్రమోద్ నిర్మించారు. ఈ సినిమాను నైజాం ఏరియాలో మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్ రిలీజ్ చేశారు. కంగువ సినిమా ఈ నెల 14న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు వచ్చి ఘన విజయాన్ని సొంతం చేసుకుంది. ఈ సినిమాకు రిలీజైన ప్రతి ఏరియా నుంచి సూపర్ హిట్ రెస్పాన్స్ వస్తోంది. ఈ నేపథ్యంలో కంగువ సక్సెస్ హ్యాపీనెస్ జరిగిన ఇంటర్వ్యూలో షేర్ చేసుకున్నారు బ్లాక్ బస్టర్ ప్రొడ్యూసర్ కేఈ జ్ఞానవేల్ రాజా. కంగువ సినిమాకు మేము పడిన మూడేళ్ల కష్టానికి ఫలితంగా ప్రేక్షకులు ఘన విజయాన్ని అందించారు. మంచి చిత్రాలను ఆదరించడంలో తెలుగు ఆడియెన్స్ టేస్ట్ మరోసారి వెల్లడైంది. తమిళ్ కంటే తెలుగులో కంగువకు కలెక్షన్స్ వస్తున్నాయి. సూర్య సినిమాల్లో టిల్ డేట్ హాయ్యెస్ట్ కలెక్టెడ్ మూవీగా కంగువ నిలుస్తుంది. తెలుగులో కలెక్షన్స్ బాగా పెరుగుతున్నాయి. మల్టీప్లెక్స్‌లు హౌస్ ఫుల్ అవుతున్నాయి. డిస్ట్రిబ్యూట్ చేసిన మైత్రీ సంస్థ నుంచి మాకు సంతోషాన్నిచ్చేలా కలెక్షన్స్ నెంబర్స్ వస్తున్నాయి. నార్త్ బెల్ట్‌లో కంగువ మంచి నెంబర్స్ చేస్తోంది. వీక్ డేస్‌లో ఈ రేంజ్ కలెక్షన్స్ రావడం గుడ్ సైన్ అంటూ అక్కడి నుంచి బాక్సాఫీస్ రిపోర్ట్స్ వస్తున్నాయి. నార్త్‌లో రిలీజైన అన్ని సౌత్ మూవీస్‌లో కంగువ బిగ్ ఓపెనింగ్స్ దక్కించుకుంటోంది. మా టీమ్ మెంబర్స్ థియేటర్స్ కు వెళ్లి ఆడియెన్స్ రెస్పాన్స్ చూసి హ్యాపీగా ఫీలవుతున్నారు. ఈ మధ్య కాలంలో ఆడియెన్స్ బిగ్ స్కేల్ మూవీస్ చూసేందుకు బాగా ఇష్టపడుతున్నారు. కంగువలో మేము ఒక కొత్త వరల్డ్ బిల్డ్ చేశాం. హ్యూజ్ ప్రొడక్షన్ వ్యాల్యూస్, సీజీ వర్క్ ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటోంది. ప్రొడక్షన్ వైజ్ హై క్వాలిటీతో ఉందనే అప్రిషియేషన్స్ రావడం ప్రొడ్యూసర్‌గా నేను సంతోషించే విషయం. సినిమాను లైవ్ లొకేషన్స్‌తో పాటు సెట్స్ వేసి చేశాం. అయితే టీమ్ అంతా ఒక యూనిటీగా వర్క్ చేయడం వల్ల పర్ఫెక్ట్ ఔట్ పుట్ వచ్చింది. నేను స్క్రీన్ మీద సినిమా చూస్తున్నప్పుడు ఏది సెట్, ఏది సీజీ అనేది గుర్తుపట్టలేకపోయాను. మూవీ ప్రొడక్షన్‌లో దర్శకుడు శివ చాలా సపోర్ట్ చేశారు. ప్రొడక్షన్ టెన్షన్స్ నా మీద పడకుండా కొంత తగ్గించారు. ఆయన మూవీని కథ, పాత్రల్లోని జెన్యూనిటీ తగ్గకుండా, మరోవైపు కమర్షియల్ ఎలిమెంట్స్‌తో మిక్స్ చేస్తూ అద్భుతంగా కంగువను రూపొందించారు. క్లైమాక్స్‌లో వచ్చే గెస్ట్ రోల్‌ను సర్ ప్రైజ్ కోసం రివీల్ చేయలేదు. మేము అలా హైడ్ చేసి ఉంచడం వల్లే థియేటర్స్‌లో ఆడియెన్స్ థ్రిల్ అవుతున్నారు. సూర్య గారు చేసిన రెండు డిఫరెంట్ రోల్స్‌కు మంచి అప్రిషియేషన్స్ వస్తున్నాయి. ఆయన ఈ మూవీ కోసం పడిన హార్డ్ వర్క్ స్క్రీన్ మీద కనిపించింది. సూర్య నటనకు ప్రతి ఒక్కరూ ప్రశంసలు అందిస్తున్నారు. బాబీ డియోల్ పర్ ఫార్మెన్స్ మరో హైలైట్ అని చెబుతున్నారు. బాబీ డియోల్ సెలెక్షన్ డైరెక్టర్ శివ ఛాయిస్. కంగువకు దేవిశ్రీ ప్రసాద్ మంచి మ్యూజిక్ ఇచ్చారు. బీజీఎం కూడా ది బెస్ట్ అందించారు. యోలో, ఫైర్ సాంగ్, నాయకా ..ఇలా ప్రతి సాంగ్‌కు సూపర్బ్ రెస్పాన్స్ వస్తోంది. బీజీఎం కొంత సౌండ్ ఎక్కువగా ఉందనే ఫీడ్ బ్యాక్ వచ్చింది. అది థియేటర్స్‌లో రెండు పాయింట్స్ తగ్గిస్తున్నాం. లౌడ్ సౌండ్ టెక్నికల్‌గా జరిగిన మిస్టేక్ గానీ దేవి తప్పేం లేదు. ఇదే కాదు కంగువకు వస్తున్న ప్రతి ఫీడ్ బ్యాక్ పాజిటివ్‌గా తీసుకుంటున్నాం. కంగువ 2 సినిమాలో దీపిక పదుకోన్‌ను నాయికగా తీసుకుంటున్నామనే విషయంలో నిజం లేదు. ఇంకా ఆ మూవీ వర్క్స్ స్టార్ట్ చేయలేదు. డైరెక్టర్ శివకు అజిత్‌తో ఓ మూవీ చేయాల్సిన కమిట్‌మెంట్‌ఉంది. ఆ ప్రాజెక్ట్ అయ్యాక కంగువ 2 వర్క్స్ బిగిన్ చేస్తాం. ఈ సినిమా ప్రమోషన్ కోసం నెల రోజులకు పైగా నిద్ర లేకుండా వివిధప్రాంతాలకు ట్రావెలింగ్, ఈవెంట్స్‌లో పాల్గొంటున్నాం. నేను చిన్న బ్రేక్‌తీసుకున్న తర్వాత కొత్తస్క్రిప్ట్స్ వింటాను. ప్రస్తుతం కార్తీతో మా స్టూడియో గ్రీన్‌లో చేస్తున్న వా వాతి యర్ జనవరి చివరలో, ఫిబ్రవరిలో రిలీజ్ చేస్తాం.




# 'ది రానా దగ్గుబాటి షో' ట్రైలర్ లాంచ్ ఈవెంట్

స్పిరిట్ మీడియా బ్యానర్‌పై రానా దగ్గుబాటి నిర్మించి, క్రియేట్ చేసి, హోస్ట్ చేస్తున్న ఈ సరికొత్త అన్‌స్క్రిప్టెడ్ ఒరిజినల్ సిరీస్, ఎనిమిది ఎపిసోడ్ల కార్యక్రమంలో ప్రముఖ సెలబ్రిటీలు పాల్గొని, రానాతో అన్ ఫిల్టర్డ్ సంభాషణలు, ఎక్సయిటింగ్ యాక్టివిటీస్‌లో పాల్గొంటారు. నవంబర్ 23 నుంచి 240 దేశాలు, ప్రాదేశిక ప్రాంతాల్లో ప్రసారం కానున్న ది రానా దగ్గుబాటి షో ప్రతి శనివారం ఒక కొత్త ఎపిసోడ్ ఎక్స్‌క్లూజివ్‌గా ప్రైమ్ వీడియోలో విడుదల అవుతుంది. ఇండియాలో అత్యంత ఇష్టపడే ఎంటర్ టైన్మెంట్ డెస్టినేషన్ ప్రైమ్ వీడియోతన ఫస్ట్ ఎవర్ టాక్ షో ది రానా దగ్గుబాటి షో ట్రైలర్‌ని లాంచ్ చేసింది. రానాదగ్గుబాటి స్వయంగా ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తూ హోస్ట్ చేస్తున్న ఈ ఎనిమిది ఎపిసోడ్ సిరీస్‌లో ప్రముఖ సెలబ్రిటీలు పాల్గొంటారు. దుల్కర్ సల్మాన్, నాగచైతన్య, నాని, రిషబ్ శెట్టి, సిద్ధూ జొన్నలగడ్డ, శ్రీలీల, ఎస్.ఎస్. రాజమౌళి, రామ్ గోపాల్ వర్మ వంటి అనేక మంది ప్రత్యేక అతిథులు ఇందులో ఉంటారు. భారతదేశం సహా ప్రపంచ వ్యాప్తంగా 240 దేశాలు, ప్రాదేశిక ప్రాంతాల్లో నవంబర్ 23 నుంచి ది రానా దగ్గుబాటి షో, ప్రతీ శనివారం కొత్త ఎపిసోడ్ ప్రైమ్ వీడియోలో ఎక్స్ క్లూజీవ్‌గా విడుదల కానుంది. రానా దగ్గుబాటి షో ట్రైలర్ సాంప్రదాయ చాట్ షోల మూసని బ్రేక్ చేస్తూ అభిమానులకు వారి అభిమాన తారల జీవితాల్లోకి ప్రత్యేకమైన కోణాల్ని అందించింది. దుల్కర్‌తో కలిసి టీ తాగడం, నాగ చైతన్యతో కార్లలో సూప్ చేయడం, సిద్ధు జొన్నలగడ్డ, శ్రీ లీలతో పిజ్జాలు కాల్చడం, రాజమౌళి అవుట్‌డోర్ షూట్ సర్ ప్రైజ్.. ఇలా అతిథుల మునుపెన్నడూ చూడని కోణాన్ని రివిల్ చేశారు. ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో షో హోస్ట్, క్రియేటర్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ రానా దగ్గుబాటి మాట్లాడుతూ, అందరినీ నమస్కారం. ఇది వరకు నేను కొన్ని టాక్ షోలు చేశాను. కానీ ప్రైమ్ వీడియోలో చేస్తున్న ఈ షో చాలా డిఫరెంట్. అందుకే దీనికి రానా దగ్గుబాటి షో అని పేరుపెట్టాం. ఇది ఆర్డినరీ టాక్ షో కాదు! వెరీ ఆథెంటిక్, అన్ ఫిల్టర్డ్, అన్‌స్క్రిప్టెడ్ షో. షోలో కనిపించే సెలబ్రిటీల రియల్, ఫిల్టర్ చేయని జీవితాల్లోకి హైలీ ఎంటర్‌టైనింగ్, ఇంటరాక్టివ్‌విండో. వారితో, ఇండస్ట్రీతో నా కనెక్షన్ ఫ్యామిలీ లాంటిది. మా మాటలు, మేము పంచుకునే సమయాన్ని మరింత సరదాగా సహజంగా ప్రజెంట్ చేస్తుంది. సెలబ్రిటీలు ఇంట్లో వున్నటుగానేహానెస్ట్‌గా, నేచురల్‌గా ఉండేలా చేసే ఒక రకమైన హ్యాంగ్ అవుట్ స్పాట్. సెలబ్రిటీల రియల్,యూనిక్ పర్సనాలిటీని ప్రజెంట్ చేస్తుంది. సెలబ్రిటీల గురించి చాలా కొత్త విషయాలని డిస్కవరీ చేసేషోఇది. చాలా మెమరబుల్ మూమెంట్స్‌ని అందిస్తుంది.



# మేకప్ వీడియోలతో ఫోర్బ్స్ జాబితాలోకి !



ప్రయత్నించాలన్న తపన, వీక్షకుల అభిరుచి పసిగట్టగల నేర్పు ఉంటే చాలు... సామాజిక మాధ్యమాల్లో కంటెంట్ క్రియేటర్‌గా మారిపోవచ్చు. పేరుతో పాటు డబ్బులూ సంపాదించొచ్చు. అలాంటి వందమందిని ఫోర్బ్స్ 'డిజిటల్ స్టార్స్'గా ఎంపిక చేసింది. వారిలో తెలంగాణకు చెందిన కొమ్మిరెల్లి ఆకాంక్ష ఒకరు. బ్యూటీ, ఫ్యాషన్‌రాణిస్తోన్న ఆమె ఏం చెబుతున్నారంటే. ప్రతిభ ఏ ఒక్కరి సొత్తూ కాదు... మనం దాన్ని నిరూపించుకునే ప్రయత్నం చేస్తే చాలు... గుర్తింపు అదే వస్తుందని నా నమ్మకం. మా స్వస్థలం నార్కట్పల్లికి దగ్గర్లోని యడవెల్లి. నాన్న కొమ్మిరెల్లి అనంతరెడ్డి రియల్‌ఎస్టేట్, ఆటోమొబైల్ రంగంలో పనిచేస్తున్నారు. అమ్మ మమత గృహిణి. వారికి మేం ముగ్గురం కూతుళ్లం. మమ్మల్ని బాగా చదివించి స్థిరపడేలా చేయాలి... పాతికేళ్ల క్రితమే హైదరాబాద్ వలసొచ్చేశారు. ఇక్కడే ఇంటర్ వరకూ చదివా. పుణెలోని సింబయాసిస్‌లో బీటెక్ చేశా. చదువయ్యాక ఓ ప్రముఖ సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఉద్యోగం వచ్చింది. కానీ, నాకు మాత్రం రొటీన్‌గా ఉండే ఉద్యోగాలు కాకుండా కాస్త భిన్నంగా ఉండేదేదైనా ప్రయత్నించాలనిపించేది. దాంతో 2019లో యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్లో వీడియోలు చేయడం ఆరంభించా. ఆరునెలలు ఎవరూ చూడలేదు.. ఆ సమయంలోనే కొందరు విదేశీ బ్యూటీవ్లాగ్స్ నన్ను ఆకర్షించాయి. మనదగ్గర అలాంటివేమైనా ఉన్నాయేమో చూస్తే ఇతర భాషల్లో కొన్ని కనిపించాయి. దాంతో తెలుగులో మేకప్ టిప్స్, ప్రొడక్ట్స్, బ్యూటీకేర్... వంటి విషయాలు చెబుతూ పలు వీడియోలు చేసి అప్‌లోడ్ చేసేదాన్ని. మొదట ఆరునెలల్లో ఇన్నా, యూట్యూబ్ యూనివర్సిటీకీ కలిపి 200 మందిని మించి ఫాలోవర్లు లేరు. ఉన్నవాళ్లు కూడా బంధువులూ, స్నేహితులే వీడియోలకీ పెద్దగా ఆదరణ దక్కలేదు. అయినా నేనేం నిరాశపడలేదు. నెమ్మదిగా వ్యూయర్షిప్ని పెంచుకునే టెక్నిక్స్ తెలుసుకున్నా. వీక్షకులకు నచ్చే కంటెంట్‌ని పెంచా. మరో రెండు నెలలకు ఫాలోవర్లు 30,000లకు పెరిగారు. ఇప్పుడా సంఖ్య రెండింట్లోనూ మూడులక్షలకు పైగానే.

**జీతం కంటే ఎక్కువే...** నా వీడియోలకు వ్యూయర్‌షిప్ పెరగడంతో అమెజాన్, మింత్రా, నైకా, లారియల్ వంటి... ఫ్యాషన్, బ్యూటీ పరిశ్రమలు, ఈకాస్ వెబ్‌సైట్లు తమ ఉత్పత్తులకు ప్రచారకర్తగానూ నియమించుకున్నాయి. వాణిజ్య సంస్థలతోనూ ప్రత్యేక రేషన్ వీడియో చేశా. ఈమధ్య ముంబయిలో గార్నియర్ బ్రాండ్ కోసం బిల్బోర్డ్‌లోనూ కనిపించింది. ఇలా ప్రకటనలు, ప్రచారాలతో ఉద్యోగం చేసి సంపాదించిన దానికంటే ఎక్కువే అందుకుంటున్నా. హీరోయిన్లతోనూ పనిచేశా. అయితే, ఈ ప్రయాణంలో చాలా రోజులు నేనేం చేస్తున్నానో అమ్మానాన్నలకు తెలియదు. ఆ తరవాత తెలిసినా కాదనకుండా ప్రోత్సహించారు. నా అనుభవాల్ని పంచుకునే అవకాశం టెడెక్స్ ఇచ్చింది. ఆ వీడియో చూసి ఎంతోమంది అమ్మాయిలు మీ నుంచి స్ఫూర్తి పొందాం అంటే గర్వంగా అనిపిస్తోంది. తాజాగా ఫోర్బ్స్ డిజిటల్ స్టార్ జాబితాలో 86వ స్థానంలో చోటు దక్కించుకోవడం ఆశ్చర్యంగానూ, ఆనందంగానూ ఉంది. ఫాలోవర్స్ స్పందన ఆధారంగా ఈ జాబితాను సిద్ధం చేస్తారు.మూడులక్షలకు పైగానే.
జీతం కంటే ఎక్కువే... నా వీడియోలకు వ్యూయర్‌షిప్ పెరగడంతో ఆమెజాన్, మింత్రా, నైకా, లారియల్ వంటి... ఫ్యాషన్, బ్యూటీ పరిశమలు, ఈకామర్స్ వెబ్‌సైట్లు తమతులకు రకరగానూ ఉన్నాయి. □

# అమెరికా ఇంటెలిజెన్స్ అధిపతిగా తులసి



**తులసి గబ్బార్డ్.. అమెరికా, భారత్‌లోనే కాదు, ప్రపంచమంతా ఇప్పుడు ఈమె గురించే చర్చ. ఎవరీ తులసీ, ట్రంప్ ఎందుకు ఈమెను అంతలా విశ్వసిస్తున్నారని!**

ఏ రాజకీయ పదవికైనా అర్హతలూ, సమీకరణాలూ అవసరం అవుతాయి. కానీ ఇంటెలిజెన్స్ అధిపతిగా ఎంపికవ్వాలంటే.. అత్యున్నత స్థానంలో ఉన్నవారి విశ్వాసాన్ని పొందాలి. వారి కొద్ది వ్యవధిలోనే ఆ ఘనత సాధించారు తులసి గబ్బార్డ్. ట్రంప్ 2.0 ప్రభుత్వంలో నేషనల్ ఇంటెలిజెన్స్ అధిపతిగా బాధ్యతలు స్వీకరించనున్నారామె. ఒక హిందువు ఈ పదవిని దక్కించుకోవడం ఆ దేశ చరిత్రలో ఇదే తొలిసారి. పేరుసుబట్టి ఈమె భారత మూలాలున్న మహిళ అనుకుంటే పొరపాటే. ఈమె తల్లి కరోల్ పోర్టర్ గబ్బార్డ్. హిందూ మతం స్వీకరించారు. తన పిల్లలకు భక్తి, జయ్, ఆర్యన్ తులసి, బృందావన్.. అని పేర్లు పెట్టారు. ఆవిడ దారిలోనే కొనసాగిన తన పెళ్లిని హిందూ పద్ధతిలో వేదమంత్రాల సాక్షిగానే చేసుకున్నారు. ప్రస్తుతం డైరెక్టర్ ఆఫ్ నేషనల్ ఇంటెలిజెన్స్ హోదాలో అమెరికా, కట్లు చెప్పటా తులసిని కానున్నారు. అ మెరికాలోని మొత్తం 18 నిఘా సంస్థలు ఆమె పర్యవేక్షణలో పనిచేస్తాయి. కీలకమైన సిఐఎ అధిపతి కూడా ఆమెకు రిపోర్టు చేస్తారు. నిఘా సమాచారాన్ని క్రోడీకరించి రోజువారీ సమాచారాన్ని అధ్యక్షుడికి అందిస్తారు. 43 ఏళ్ల తులసి... 21 ఏళ్లకే 2002లో హవాయి రాష్ట్ర చట్టసభకు ఎన్నికయ్యారు. ఆ తర్వాత ఏడాదికి హవాయి నేషనల్ ఆర్మీగార్డ్స్‌లో చేరారు. 2004-05లో ఇరాక్ యుద్ధ క్షేత్రంలో మెడికల్ యూనిట్‌లో, ఆపై కువైట్‌లో ఉగ్రవాద వ్యతిరేక శిక్షణ యూనిట్‌లో పనిచేశారు. 2012లో హవాయి నుంచి డెమొక్రటిక్ పార్టీ తరఫున హౌస్ ఆఫ్ రిప్రజెంటేటివ్స్‌కు ఎన్నికయ్యారు. ప్రతినిధుల సభకు ఎన్నికైన తొలి హిందువుగా రికార్డు సృష్టించారు. భగవద్గీత సాక్షిగా ప్రమాణం చేసి సభలో అడుగుపెట్టారు. 2019లో డెమొక్రటిక్ పార్టీ అధ్యక్ష అభ్యర్థిత్వం కోసం పోటీపడ్డారు. కానీ తర్వాత బైడెన్ మద్దతు పలికారు. రష్యా ఉక్రెయిన్ యుద్ధంలో అమెరికా వరోక్షంగా తలదూర్చడాన్ని తప్పుబట్టారు. దీనితో పార్టీ పెద్దలు ఆమెను దూరం పెట్టారు 2022లో డెమొక్రటిక్ పార్టీపై ఘాటుగా విమర్శలు రాజీనామా చేసిన తులసి.. ఆపై టీవీలో రాజకీయ విశ్లేషకురాలిగా మారారు 2004 ఎన్నికల్లో ట్రంప్‌కు మద్దతు ప్రకటించారు. పోలింగ్‌కు కొన్ని వారాల ముందు రిపబ్లికన్ పార్టీలో చేరారు. భారతీను అమితంగా అభిమానించే తులసిది.. ఉగ్రవాదాన్ని ఏమాత్రం ఉపేక్షించని నైజం. పుల్వామా దాడి వేళ సంతాపం తెలిపారు. ఉగ్రవాదులకు ఆశ్రయం ఇవ్వడం పాక్ మానుకోవాలని అన్నారు. 2021లో బంగ్లాదేశ్‌లో హిందూ మైనార్టీల సంరక్షణ గురించి అమెరికా కాంగ్రెస్‌లో తీర్మానం ప్రవేశపెట్టారు.

**నేను కర్మయోగిని :** 'అమెరికా దేశీ పాలసీల్లో చాలా మార్పులు రావాలి. ఆరోగ్యసంరక్షణపై ప్రత్యేక దృష్టిపెట్టాలి. ఇక్క ధరలు అందుబాటులోకి రావాలి. పర్యావరణంపైనా దృష్టి పెట్టాలి. 2019లో డెమొక్రటిక్ పార్టీ తరఫున క్యాంపెయిన్‌లోభాగంగా ఇలా మాట్లాడుతున్నారు తులసి. లోపల ఆమె మాటలకు



తులసి..తులసి అంటూ నినాదాలు పోటెత్తాయి. వేదిక బయట కొందరు ఆమెకు వ్యతిరేకంగా ప్లకార్డులు పట్టుకుని మరీ నినాదాలు చేస్తున్నారు. వాళ్లు ఆమె సూచించిన పాలసీల గురించో.. అమెరికా యుద్ధాలపై ఆమె మాట్లాడిన తీరుకో వ్యతిరేకత చూపట్లేదు. ఆర్ఎస్ఎస్‌కు అనుకూలంగా ఉంటున్నారని ఆ వ్యతిరేకత. ఆమెను 'ఆర్ఎస్ఎస్ యువరాణి'గానూ సంబోధించారు వాళ్లు. ఆమె మాత్రం నేను సైనికురాలిని. శాంతికైపు నిల్చున్నాను. నమ్మిన ధర్మాన్ని పాటిస్తున్నాను. అని బహిరంగంగానే ఒప్పుకొన్నారు. ప్రధాని మోదీతో ఆవిడకు స్నేహముంది. మోదీ అమెరికాకు వెళ్లినప్పుడే కాదు.. తులసి భారత్‌కి వచ్చినప్పుడూ ఆయన్ని కలిశారు. చిన్నప్పట్నుంచీ తన దగ్గర దాచుకున్న భగవద్గీతను ఆయనకు కానుకగా కూడా ఇచ్చారు. అమెరికాలో నిర్వహించే 'సంఘ్ పరివార్' కార్యక్రమాల్లో తప్పక పాల్గొంటారు తులసి. నేను కర్మయోగిని. కర్మ సిద్ధాంతాన్ని నమ్ముతాను. అందరినీ కలుపుకొని వెళ్లాలి. ద్వేషానికి వ్యతిరేకంగా పోరాడాలి అన్నదే నా తత్వం. అలాగని నేను భారతీయ మహిళను కాదు. కాని హిందువు అంటూ తన నమ్మిన ధర్మం గురించి బహిరంగానే చెబుతూ అభిమానులనీ పెంచుకున్నారు తులసి. □

# చింతగింజలతో ఎన్నో లాభాలు!



పడేస్తుంటారు. అయితే, చింతగింజల్లోనూ అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. చింతగింజల పొడి నోటి ఆరోగ్యాన్ని కాపాడుతుంది. సాఫ్ట్ డ్రింక్స్ ఎక్కువగా తాగడం వల్ల దంతాల మీద ఒక రకమైన పొర ఏర్పడుతుంది. చింత గింజల పొడితో పళ్ల మీద రుద్దడం వల్ల ఈ పొర తొలగిపోతుంది. చిగుళ్లు ఆరోగ్యంగా మారుతాయి. అజీర్ణాన్ని తగ్గించడంలో చింతగింజల రసం దివ్యౌషధమే! ఇందులోని డైటరీ ఫైబర్.. కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. జీర్ణ వ్యవస్థను మెరుగు పరుస్తుంది. పాంక్రియాస్‌ని రక్షించే గుణం చింతగింజల్లో ఉంది. ఈ పొడి నీరు తాగితే రక్తంలో చక్కెర స్థాయిలు నియంత్రణలో ఉంటాయి. ఇందులోని పొటాషియం.. అధిక రక్తపోటు, ఇతర గుండె సంబంధిత వ్యాధుల నుంచి రక్షణ కల్పిస్తుంది. చింతగింజల్లో యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు ఎక్కువ. ఇవి చర్మ సమస్యలను తగ్గిస్తాయి. అయితే, చింత గింజల పొడి ఎలా వాడాలో నిపుణు ల సలహా తీసుకోవ డం అవసరం. □

చింతపండు.. రెగ్యులర్‌గా వంటల్లో వాడేస్తుంటాం. పులుసు తీసి చారుల్లో, కూరల్లో ఉపయోగించినా.. గింజల్ని మాత్రం

## ఉల్లిపాయ కదలదిక..



కాపింగ్ బోర్డు మీద వాటితో ఉల్లి పాయలు, కూరగాయలు కోస్తున్నప్పుడు ఒక్కోసారి ఎగిరి చుట్టుపక్కల చెల్లాచెదురుగా పడుతుంటాయి. అలా కిందపడ్డ వాటిని పారేయడంతో వృథా కూడా ఎక్కువగానే ఉంటుంది. ఇలాంటి ఇబ్బందులేవీ లేకుండా చేస్తుంది హోల్డర్. దీన్ని ఉల్లిపాయలకు గట్టిగా గుచ్చి పట్టుకోవడంతో ఎటూ కదలకుండా ఉంటాయి. అలాగే నిమ్మకాయలు, కీరలనూ పలుచగా, చక్రాల్లా కోసుకోవచ్చు కూడా. □

## దేవుడు తోడుగా ఉన్నాడు..



'నిబ్బరముగలిగి ధైర్యముగా నుండుము, దిగులుపడకుము జడియకుము. నీవు నడుచు మార్గమంతటిలో నీ దేవుడైన యెహోవా నీకు తోడైయుండును' (యెహోషువ 1:9). ఈలోకంలో మనకెన్నో భయాలున్నాయి. నిత్యం ఏదో ఒక భయం మనల్ని వెంటాడుతూనే ఉంటుంది. లోకంలో పాపం రోజురోజుకు పెరిగిపోతున్నది. ఈ పాపపు లోకంలో మనల్ని మనం పరిశుద్ధపరచుకుంటూ జీవించడం నిజంగా ఒక సవాలుతో కూడిన విషయమే. ఎక్కడ చూసినా అవినీతి, అన్యాయం, మోసం, నేరాలు, ఘోరాలు, ప్రకృతి విపత్తులు, యుద్ధాలు, పోరాటాలు..ఇలా ఒక్కటేమిటి నెమ్మదిగా జీవించే పరిస్థితులు కనిపించడం లేదు. అయినా మన దృష్టి దానిపై కాకుండా, మనల్ని పిలిచిన నమ్మదగిన దేవుడిపైపు ఉంచి, విశ్వాసంలో ముందుకు సాగిపోవాలి. మన దృష్టి అంతా భక్తిలో ఎదిగే విషయంలో తప్ప మరెందులోనూ ఉండకూడదు. ఎందుకంటే దేవుడే మనకు వాగ్దానం ఇచ్చాడు కదా! 'భయపడవద్దు', 'నిబ్బరంగా ఉండు', 'నేను నీకు తోడై ఉన్నాను' అని. దేవుడు ఎప్పుడు మనకు తోడై ఉంటాడు? మనం మన ఇష్టానుసారంగా జీవిస్తూ, దేవుడికి ఏమాత్రం ప్రాధాన్యత ఇవ్వకుండా ఉండే దేవుడు మనకు తోడుగా ఉండడు. మనం దేవుడిపై ఆధారపడి, ఆయన చిత్తానుసారంగా, దేవుడితో సహవాసం కలిగి జీవిస్తున్నప్పుడు తప్పకుండా దేవుడు మనకు తోడై ఉంటాడు. ఆయన తోడుగా లేకపోతే మనం చేస్తున్న ఏ పనిలోనూ విజయాన్ని సాధించలేం. లోకంలో మనకంటే జ్ఞానులు, ధన వంతులు, అందమైనవారు, గొప్ప వారెందరో ఉన్నారు. దేవుడు మనల్ని రక్షించాడు అంటే అది ఆయన కృప, కనికరం తప్ప మరొకటి లేదు. కాబట్టి విశ్వాసంగా జీవిస్తున్నవారు, దేవునివిషయంలోనూ గర్వించకుండా, అందరిగురించి ప్రార్థించాలి. పరిస్థితులను బట్టి అధైర్యపడకుండా, తోడుగా ఉండే దేవుడికే మన విన్నపాలను తెలుపుతూ, పరిశుద్ధంగా జీవించేందుకు పోరాడాలి. మన పోరాటం బాహ్యమైనవాటి గురించి కాదుకానీ, ఉన్నత విలువలుగల ఆధ్యాత్మిక జీవితాన్ని కొనసాగించేందుకు పోరాడేవారంగా ఉండాలి. అట్టి కృపను దేవుడు మనకు అనుగ్రహించుగాక..

-పి.వాణిపుష్ప

అంతర్వాణి

# మరమరాల రుచులు

కొంచెం కారంగా.. కొంచెం పుల్లగా కాస్త పుల్లగా ఉన్నవి ఏమైనా తింటుంటే భలే ఉంటుంది కదా.. అలాగని వాటిని తయారుచేయడానికి ఎక్కువ సమయం పట్టకుండా వెంటనే చేసుకోగలాలి. రుచి మాత్రం అదిరిపోవాలనుకుంటున్నారా? అయితే ఓ సారి ఈ మరమరాల రుచులను ప్రయత్నించండి

## స్వీట్ ..



**కావలసినవి:** మరమరాలు రెండు కప్పులు, బెల్లం పొడి కప్పు, కాచి చల్లార్చిన పాలు ఒక గ్లాసు, జీడిపప్పు, పల్లీలు గుప్పెడు చొప్పున, నెయ్యి రెండు టీస్పూన్లు, యాలకుల పొడి చిటికెడు.

**తయారీ:** వెడల్పాటి పాత్రలో మరమరాలు జీడిపప్పు, పల్లీలను వేయించుకోవాలి. చల్లారిన తర్వాత మిక్సీలో వేసి పిండి చేయాలి. పాలల్లో బెల్లం పొడివేసి కరగనివ్వాలి. తర్వాత మరమరాలు, యాలకుల పొడి వేసి ఉండలు లేకుండా గట్టిగా కలపాలి. ఈ మిశ్రమాన్ని నెయ్యి రాసిన గిన్నెలో వేసుకుని ముక్కలు కోసుకోవాలి. ఈ స్వీటు చేసుకునేటప్పుడు కొంచెం పిండిని పక్కన పెట్టుకుంటే మంచిది. మిశ్రమం పల్చగా అయితే దాన్ని కలపొచ్చు. పిండి అయితే బాగా పాలు పోసుకోవచ్చు. కొబ్బరి తురుము వేసుకున్నా రుచిగా ఉంటుంది. బెల్లంతోనే కాకుండా పంచదార పొడితోనూ చేసుకోవచ్చు..

## ముంత మసాలా ..



**కావలసినవి:** మరమరాలు రెండు కప్పులు, కార్న్ ఫ్లేక్స్ అరకప్పు, పల్లీలు పావుకప్పు, ఉల్లిపాయ ఒకటి, టొమాటో ఒకటి, పచ్చిమిర్చి రెండు, కొత్తిమీర తురుము రెండు టేబుల్ స్పూన్లు, కారం రెండు టీస్పూన్లు, ధనియాల పొడి టీస్పూన్, వేయించిన జీలకర్ర పొడి టీస్పూన్ , చాట్ మసాలా టీస్పూన్, నూనె వేయించడానికి సరిపడా, ఉప్పు తగినంత, నిమ్మరసం టీస్పూన్.

**తయారీ:** ఉల్లిపాయ, టొమాటోలను సన్నగా తరిగి పక్కన పెట్టుకోవాలి. కడాయిలో మరమరాలు వేసి మంటను మధ్యస్థంగా ఉంచి.. రెండు నిమిషాలపాటు వేయించి పక్కన ఉంచాలి. ఇలాచేస్తే మరమరాలు కరకరలాడుతూ ఉంటాయి. కడాయిలో నూనె పోసి వేడిచేసి కార్న్ ఫ్లేక్స్ వేయించి టిష్యూ పేపర్ మీద పెట్టుకోవాలి. బాగా వేడెక్కిన తర్వాత నూనెను వేయించాలి. సరిగ్గా కాకపోతే ఎక్కువ నూనె పీల్చేస్తాయి. ఇప్పుడు పల్లీలు కూడా వేసి వేయించాలి. వేయించి పెట్టుకున్న మరమరాలలో కార్న్ ఫ్లేక్స్, పల్లీలు, ఉల్లిపాయలు, టొమాటో ముక్కలు కలపాలి. తర్వాత పచ్చిమిర్చి, కొత్తిమీర తరుగు, ధనియాల పొడి, వేయించిన జీలకర్ర పొడి, కారం, ఉప్పు, కొద్దిగా నూనె వేయించి పెట్టుకున్న పల్లీలు వేయాలి. చివరగా ఉల్లిపాయ ముక్కలు, కొద్దిగా కొత్తిమీర తరుగు వేసి బాగా కలిపి పైననిమ్మరసం చల్లుకుంటే చాలా బాగుంటుంది. చట్నీతో తింటే ఇవి చాలా బాగుంటాయి.


## దోశ ..



**కావలసినవి:** మరమరాలు రెండు కప్పులు, బొంబాయి రవ్వ కప్పు, పెరుగు అరకప్పు, బేకింగ్ పౌడర్ అర టీస్పూన్, ఉప్పు రుచికి సరిపడా, నూనె తగినంత.

**తయారీ:** మరమరాలను నీళ్లలో, బొంబాయి రవ్వను పెరుగులో పదినిమిషాల చొప్పున నానబెట్టాలి. తర్వాత మరమరాలను పిల్టర్‌లో వేసి నీళ్లు లేకుండా వడకట్టాలి. ఇప్పుడు మరమ రాలు, పెరుగులో నానబెట్టిన బొంబాయి రవ్వలో కొన్ని నీళ్లు పోసి మిక్సీలో వేసి మెత్తగా పిండి పట్టాలి. దీంట్లో ఉప్పు, బేకింగ్ పౌడర్ వేసి బాగా కలపాలి. బేకింగ్ పౌడర్ లేకపోతే బేకింగ్ సోడానైనా తీసుకోవచ్చు. బేకింగ్ పౌడర్ను నీళ్లలో కలిపితే పిండిలో బాగా కలుపుతుంది. ఇప్పుడు పెనానికి నూనె రాసి గరిటెడు పిండితో దోశ పోసి పైన మూత పెట్టాలి. ఒకవైపు ఎర్రగా వేగిన తర్వాత తీసేయాలి. దోశ కరకరలాడుతూ ఉండాలంటే పిండిని మరింత పల్చగా చేసుకోవాలి. ఈ పిండితో స్పాంజి లా మెత్తగా లేదా కరకరలాడేలా దోశ వేసుకోవచ్చు. ముందు రోజు మిన పప్పు, బియ్యం నానబెట్ట డం లాంటివి ఏమీ లేకుండా ఇలా సులువుగా దోశలు ను సిద్ధం చేసు కోవచ్చు. పల్లీ లేదా కొబ్బరి చట్నీతో

## మిక్చర్ ..



**కావలసినవి:** మరమరాలు రెండు కప్పులు, పసుపు పావు టీస్పూన్, పల్లీలు అరకప్పు, నూనె వేయించడానికి సరిపడా, ఉప్పు తగినంత, కారం టేబుల్ స్పూన్, కరివేపాకు నాలుగు రెబ్బలు, వేయించిన జీలకర్ర పొడి అరటీస్పూన్, నిమ్మరసం టేబుల్ స్పూన్, =ది పంచదారపొడి పావుటీస్పూన్ ,

**తయారీ:** కడాయిలో నూనె పోసి వేడిచేసి పసుపు తర్వాత మరమరాలు వేసి ఎక్కువ మంట మీద కరకరలాడేలా వేయించాలి. వీటిని తీసి పక్కన పెట్టుకుని అదే నూనెలో పల్లీలు వేసి వేయించాలి. ఇప్పుడు కరివేపాకును వేయించి పక్కన పెట్టుకోవాలి. వెడల్పాటి గిన్నెలో మరమరాలు, పల్లీలు, జీలకర్ర, కారం, ఉప్పు, నిమ్మరసం, కరివేపాకు, పంచదార పొడి వేసి బాగా కలపాలి. వేయించిన జీలకర్ర పొడి, పంచదార పొడుల వల్ల సరికొత్త రుచి వస్తుంది. ఇష్టమైతే దీంట్లో వేయించిన కొబ్బరి ముక్కలను కూడా కలపొచ్చు. గాలిచొరబడని డబ్బాలో పెట్టుకుంటే వారం రోజుల వరకూ నిల్వ ఉంటుంది.

## ఉగ్గాని..



**కావలసినవి:** మరమరాలు పావుకేజీ, ఉప్పు తగినంత, పచ్చిమిర్చి మూడు, కరివేపాకు రెండు రెబ్బలు. పోపు కోసం: మూడు ఎండుమిర్చి, వేయించిన సెనగపప్పు పావుకప్పు, ఎండుకొబ్బరిపొడి రెండు టేబులస్పూన్లు. తాలింపు కోసం: ఆవాలు, జీలకర్ర రెండు టీస్పూన్ల చొప్పున, ఎండుమిర్చి మూడు, ఉల్లిపాయలు తరుగు పావు కప్పు, టొమాటో తరుగు అరకప్పు, కారం అర టీస్పూన్, కరివేపాకు రెబ్బ ఒకటి, కొత్తిమీర తరుగు గుప్పెడు.

**తయారీ:** మరమరాలను నీళ్లలో వేసి నిమిషం తర్వాత పిండి పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడే ఉప్పు కలిపితే మర మరలకు బాగా పడుతుంది. ఎండు మిర్చి, సెనగపప్పు, ఎండుకొబ్బరిపొడి మిక్సీలో వేసి మెత్తగా పొడి చేసుకోవాలి. పచ్చిమిర్చి, కరివేపాకును కచ్చాపచ్చాగా దంచుకోవాలి. పచ్చిమిర్చిని చిన్నముక్కల్లా కోయకుండా దంచితే రుచిగా ఉంటుంది. కడాయిలో నూనె పోసి వేడిచేసి ఆవాలు, జీలకర్ర, ఎండుమిర్చి వేసి వేయించాలి. తర్వాత ఉల్లిపాయ తరుగు, కరివేపాకు జతచేసి రెండు నిమిషాలు వేయించాలి. ఇప్పుడు టొమాటో తరుగు, పసుపు వేయాలి. టొమాటో తరుగు మెత్తబడి, నూనె పైకి తేలేంతవరకూ వేయించి కారం కలపాలి. నానబెట్టిన మరమరాలు, తయారుచేసి పెట్టుకున్న పొడి, కొత్తిమీర తరుము ఉప్పు కలిపి కాసేపు వేయించాలి. చివరిగా మిర్చి లేదా అరటికాయబజ్జిని చిన్న ముక్కల్లా కోసుకుని కలిపితే రాయలసీమవాసులు ఎంతో ఇష్టంగా తినే ఉగ్గాని సిద్ధమవు తుంది. □

## చెలి చిట్కాలు

★ బలహీనత మూలా పున్నవారు రాత్రిపూట వేడి అన్నములో వేడిపాలు పోసి తెల్లపాయలు ముక్కలుగాకోసి వేసి తోడుపోసి ఉదయాన్నే తినవలెను.

★ మజ్జిగ లో కల కండ మిరియాల మార్గము కలిపి పుచ్చుకొనిన ఉదర రోగములు తగ్గును.

★ వేడి ఎక్కువగా వున్నవారు ఖర్జూరపుకాయ (ఎండినవి) కొట్టి దొరికేవి ప్రతిరాత్రి కాయలను ఒక్కొక్కడు నీటిలో నానబెట్టి ఉదయమునవే ఆ నీరు త్రాగితే వేడి తగ్గును గుజ్జు తినండి.

★ వెల్లుల్లిపాయల రసమును ఒక పెద్ద ఉల్లిపాయను మెత్తగానూరి తేనెతో తాగించిన ఉబ్బరి గొట్టునొప్పి తగ్గును.

# ఛాంపియన్స్ ట్రోఫీ టూర్ రద్దు



## పాకిస్థాన్ వక్రబుద్ధికి దిమ్మతిరిగే షాక్

### భారత్ అభ్యంతరంతో ఐసిసి కీలక నిర్ణయం

**న్యూఢిల్లీ:** వచ్చే ఏడాది జరగాల్సిన ఛాంపియన్స్ ట్రోఫీలో విషయంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఛాంపియన్స్ ట్రోఫీ టూర్ విషయంలో పాకిస్థాన్‌కు ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసిసి) దిమ్మతిరిగే షాకిచ్చింది. భారత్ అభ్యతరాలతో పాక్ కుటిల యత్నాలకు చెక్ పెట్టింది. పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ (పీఓకే) లో పాక్ క్రికెట్ బోర్డు (పిసిబి) నిర్వహించ తలపెట్టిన ఛాంపియన్స్ ట్రోఫీ టూర్‌ను క్యాన్సిల్ చేసింది. పాకిస్తాన్ వక్రబుద్ధిపై భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) సంప్రదించడంతో ఐసిసి కీలక నిర్ణయం తీసుకుంది. కాగా ఛాంపియన్స్ ట్రోఫీ అధికారిక షెడ్యూల్‌ను ఐసిసి ఇంకా ప్రకటించనప్పటికీ ఈ ట్రోఫీకి సంబంధించిన టూర్‌ను మాత్రం పాకిస్థాన్ మొదలు పెట్టింది.

ఈ క్రమంలోనే ట్రోఫీని ముందుగా పాకిస్తాన్‌కు పంపగా, పాక్ క్రికెట్ బోర్డు దేశ వ్యాప్త టూర్ షెడ్యూల్‌ను ప్రకటించింది. శనివారం (ఈ నెల 16వ తేదీ) నుండి ఇస్లామాబాద్‌లో ట్రోఫీ టూర్ ప్రారంభం కానున్నట్లు ప్రకటించింది. అయితే ఈ టూర్ షెడ్యూల్‌లో పాకిస్థాన్ ఆక్రమిత కాశ్మీర్‌లోని స్కర్దు, హుంజా, ముజఫరాబాద్ ప్రాంతాలను పాక్ చేర్చడం వివాదానికి దారి తీసింది. భారత్‌ను కవ్వించేందుకే ఈ పిఒకె ప్రాంతంలో ట్రోఫీ టూర్‌ను నిర్వహిస్తోందనే అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి.

కాగా ఛాంపియన్స్ ట్రోఫీ నిమిత్తం దాయాది దేశంలో టీమిండియా పర్యటించేది లేదని బిసిసిఐ ఇప్పటికే స్పష్టం చేసిన నేపథ్యంలో పాకిస్థాన్ ఈ రూపంలో తన వక్రబుద్ధిని బయటపెట్టింది. దీంతో పాకిస్థాన్ కుటిల యత్నాలపై భారత్ అలెర్ట్ అయింది. పాక్ దుర్బిద్ధిని గుర్తించిన భారత్ సత్వరమే స్పందించి ఐసిసి ముందు అభ్యంతరాలను వ్యక్తం చేసింది.

దీనికిపై వెంటనే రియాక్ట్ అయిన ఐసిసి ఛాంపియన్స్ ట్రోఫీ టూర్‌ను రద్దు చేసింది. దాంతో అంతర్జాతీయ వేదికలపై పాకిస్థాన్ పరువు పోయినట్లయింది. ఛాంపియన్స్ ట్రోఫీ మ్యాచ్‌లను పాకిస్థాన్‌లోని లాహోర్, రావల్పిండడి, కరాచీ వేదికగా నిర్వహించాల్సి ఉంది. అయితే సరిహద్దు తగాదాలు, ఘర్షణ వాతావరణ నేపథ్యంలో భారత్ ప్రభుత్వం పాక్ పర్యటనకు అనుమతి నిరాకరించడంతో ఈ టోర్నీ కోసం పాకిస్థాన్‌కు వెళ్లేదే లేదని ఐసిసికి బిసిసిఐ తేల్చి చెప్పింది. అదే సమయంలో హైబ్రిడ్ పద్ధతిలో నిర్వహిస్తే టోర్నీలో పాల్గొనేందుకు సిద్ధంగా ఉన్నామని బిసిసిఐ స్పష్టం చేసింది.

అయితే పాకిస్థాన్ ప్రభుత్వ సలహాతో హైబ్రిడ్ పద్ధతి అంగీకరించేది లేదని పిసిబి మొండిగా వ్యవహరిస్తోంది.

ఫలితంగా ఛాంపియన్స్ ట్రోఫీ షెడ్యూల్ ప్రకటనలో జాప్యం జరుగుతోంది.



# చిత్తుగా ఓడిన పాకిస్థాన్

### మరో మ్యాచ్ ఉండగానే టి20 సిరీస్ ఆస్ట్రేలియా కైవసం

**న్యూఢిల్లీ:** పాకిస్థాన్‌తో మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ను ఆస్ట్రేలియా మరో మ్యాచ్ మిగిలి ఉండగానే కైవసం చేసుకుంది. తొలిమ్యాచ్‌లో నెగ్గిన ఆసిస్ శనివారం జరిగిన రెండో మ్యాచ్‌లోనూ గెలుపొందింది. సిడ్నీ వేదికగా జరిగిన ఈ రెండో టీ20లో ఆస్ట్రేలియా 13 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 147 పరుగులు చేసింది. మాథ్యూ షార్ట్ 32 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలువగా, జేక్ ఫ్రేజర్ 20 పరుగులు, మ్యాక్స్‌వెల్ 21 పరుగులు, స్టోయినిస్ 14 పరుగులు, టీమ్ డేవిడ్ 18 పరుగులు, ఆరోన్ హార్డీ 28 పరుగులతో రెండంకెల స్కోర్లు చేశారు. పాక్ బౌలర్లలో హారీస్ రౌఫ్ 4/22, అబ్బాస్ అఫ్రిది 3/17, సూఫియాన్ ముఖీమ్ 2/21తో ఆసిస్ పతనాన్ని శాసించారు. అనంతరం నామమాత్రపు లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన పాకిస్థాన్ 19.4 ఓవర్లలో 134 పరుగులకు ఆలౌటై లక్ష్యానికి 14 పరుగుల దూరంలో నిలిచిపోయింది. ఆసిస్ బౌలర్ స్పెన్సర్ జాన్సన్ 5 వికెట్లు తీసి పాక్ ఇన్నింగ్స్‌ను కుప్పకూల్చాడు. మరో ఎండ్‌లో జంపా 4 ఓవర్లలో కేవలం 19 పరుగులు మాత్రమే ఇచ్చాడు. బార్ట్‌లెట్ 4 ఓవర్లలో 18 పరుగులిచ్చి ఓ వికెట్ తీశాడు. ఇక పాకిస్థాన్ ఇన్నింగ్స్‌లో ఉస్మాన్ ఖాన్ 52 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలువగా, ఇర్ఫాన్ ఖాన్ 37తో నాటౌట్‌గాను, మొహమ్మద్ రిజ్వాన్ 16 రుగులు మాత్రమే రెండంకెల స్కోర్లు చేశారు. బాబర్ అజమ్ 3 పరుగులు, ఫర్హాన్ 5 పరుగులు, అబ్బాస్ అఫ్రిది 4 పరుగులు, హారీస్ రోఫ్ 2 పరుగులకే ఔట్‌కాగా, నసీం షా, అఘా సల్మాన్, షాహీన్ అఫ్రిది, నసీం షా, సుఫియాన్ ముఖీమ్‌లు ఒక్కటి కూడా చేయకుండా ఔటయ్యారు. ఈ గెలుపుతో ఆస్ట్రేలియా 2-0 తేడాతో సిరీస్‌ను కైవసం చేసుకుంది. ఇక నామమాత్రపు మూడో టీ20 హోబర్ట్ వేదికగా ఈ నెల 18న జరగనుంది.

### చివరి లీగ్‌లో గెలిచిన

# బోపన్న, ఎబ్డెన్ జోడీ



**న్యూఢిల్లీ:** భారత్ టెన్నిస్ దిగ్గజం రోహన్ బోపన్న 2024 సీజన్‌ను విజయంతో ముగించాడు. సీజన్ ముగింపు టోర్నమెంట్ అసోసియేషన్ ఆఫ్ టెన్నిస్ ప్రొఫెషనల్స్ (ఎటిపి) ఫైనల్స్‌లో బోపన్న- ఆస్ట్రేలియాకు చెందిన మాథ్యూ ఎబ్డెన్ జోడీ తమ చివరి లీగ్ మ్యాచ్‌లో గెలిచింది. బాబ్ బ్రయాన్ గ్రూప్‌లో వరుసగా 2 మ్యాచ్‌ల్లో ఓడి సెమీ ఫైనల్స్ రేసు నుండి నిష్క్రమించిన బోపన్న-ఎబ్డెన్ ద్వయం ఈ మ్యాచ్‌లో 7-5, 6-7 (6/8), 10-7తో సూపర్ టైబ్రేక్‌లో జర్మనీకి చెందిన కెవిన్ క్రావిట్జ్-టిమ్ ప్యూట్జ్ జంటను ఓడించింది. ఈ క్రమంలో బోపన్న ఎటిపి ఫైనల్స్ టోర్నీలో విజయం సాధించిన అతి పెద్ద వయస్కుడిగా (44 ఏళ్ల 8 నెలలు) రికార్డు నెలకొల్పాడు. వరుసగా రెండు మ్యాచ్‌ల్లో నెగ్గిన క్రావిట్జ్-వ్యూట్జ్ జోడీ ఇప్పటికే సెమీ ఫైనల్‌కు చేరుకుంది.

### బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ..

## టీమిండియా తుది జట్టు ఖరారు

**న్యూఢిల్లీ:** బోర్డర్ గావస్కర్ ట్రోఫీలో భాగంగా ఆస్ట్రేలియాతో భారత్ ఈ నెల 22 నుండి తొలి టెస్టు ఆడనుంది. పెర్త్ వేదికగా జరగనున్న ఈ టెస్టు మ్యాచ్‌కు భారీ హైప్ నెలకొంది. విదేశాల్లో కుర్రాళ్లతో మ్యాచ్ ఆడుతుండటంతో భారత్ మాజీ హెడ్‌కోచ్ రవి శాస్త్రి తన ప్లేయింగ్ 11ను ప్రకటించాడు. రోహిత్ శర్మ తొలి టెస్టుకు దూరం కావడంతో ఓపెనర్లుగా శుభమాన్ గిల్, యశస్వి జైస్వాల్‌ను ఎంపిక చేశాడు. ఫాస్ట్ బౌలర్లుగా బుమ్రా, ఆకాశ్‌దీప్, సిరాజ్‌లను ఎంపిక చేశాడు. కాగా ఆస్ట్రేలియాతో తలపడే టీమిండియా తుది జట్టులో శుభమన్ గిల్, యశస్వీ జైస్వాల్, కేఎల్ రాహుల్, విరాట్ కోహ్లీ, రిషబ్ పంత్, ధ్రువ్ జురెల్, రవీంద్ర జడేజా/ వాషింగ్టన్ సుందర్, నితీశ్‌రెడ్డి, జస్ప్రిత్ బుమ్రా, ఆకాశ్‌దీప్, మహ్మద్ సిరాజ్ ఉన్నారు.

# చెస్ టోర్నీలో రన్నరప్‌గా ప్రజ్ఞానంద



**న్యూఢిల్లీ:** టాటా స్టీల్ చెస్ ఇండియా ర్యాపిడ్ టోర్నమెంట్ ఓపెన్ విభాగంలో భారత్ గ్రాండ్ మాస్టర్ ఆర్ ప్రజ్ఞానంద రన్నరప్‌గా నిలిచాడు. 10 మంది గ్రాండ్ మాస్టర్ల మధ్య 9 రౌండ్ల పాటు జరిగిన ఈ టోర్నీలో ప్రజ్ఞానంద, అమెరికాకు చెందిన సో వెస్లీ 5.5 పాయింట్లతో సంయుక్తంగా రెండో స్థానంలో నిలిచారు. అయితే మెరుగైన టైబ్రేక్ స్కోరు ఆధారంగా ర్యాంకింగ్స్‌ను వర్గీకరించగా, ప్రజ్ఞానందకు 2వ స్థానం, సో వెస్లీకి 3వ స్థానం లభించాయి. నార్వే దిగ్గజం మాగ్నస్ కార్లసన్ 7.5 పాయింట్లతో ర్యాపిడ్ టోర్నీ ఛాంపియన్‌గా నిలిచాడు. అలాగే భారత్ గ్రాండ్ మాస్టర్లు నిహాల్ సరీన్ 4 పాయింట్లుతో 6వ ర్యాంక్‌లో, ఇరిగేసి అర్జున్ 3.5 పాయింట్లతో ఎనిమిదో ర్యాంక్‌లో, విదిత 3 పాయింట్లతో 9వ ర్యాంక్‌లో, ఎస్ఎల్ నారాయణన్ 3 పాయింట్లుతో చివరిదైన 10వ ర్యాంక్‌లో నిలిచారు. ఇక ఇదే టోర్నమెంట్ మహిళల ర్యాపిడ్ విభాగంలో భారత్ యువ క్రీడాకారిణి వంతిక అగస్వాల్ 5 పాయింట్లతో 3వ స్థానంలో నిలిచింది. 7.5 పాయింట్లతో రష్యాకు చెందిన అలెక్సాంద్రా గొర్యాక్‌చినా ఛాంపియన్‌గా అవతరించింది. 5.5 పాయింట్లతో జార్జియాకు చెందిన నానా జాగ్ నిడ్జే 5.5 పాయింట్లతో రన్నరప్‌గా నిలిచింది. భారత్‌కే చెందిన ద్రోణవల్లి హారిక 4.5 పాయింట్లుతో 5వ ర్యాంక్‌లోను, దివ్యవ దేశ్‌ముఖ్ 3.5 పాయింట్లతో 7వ ర్యాంక్‌లో, వైశాలి 3.5 పాయింట్లతో 8వ ర్యాంక్‌లోను, కోనేరు హంపి 3 పాయింట్లతో చివరిదైన 10వ ర్యాంక్‌లో నిలిచారు.

# గంటకు రూ.225 కోట్ల పన్ను వసూళ్లు


**న్యూఢిల్లీ, నవంబరు 16:** దేశంలోని పన్ను చెల్లింపుదారులందరూ తమ బాధ్యతను చక్కగా నిర్వర్తిస్తున్నారు. ప్రతి సంవత్సరం పన్ను చెల్లింపు దారులు పన్నులు చెల్లించే విషయంలో నిరంతరం రికార్డులు సృష్టిస్తున్నారు. లెక్కల విషయానికొస్తే, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 224రోజుల్లో ప్రతి గంటకు సగటున 225 కోట్ల రూపాయలు జమ అయ్యాయి. అలా ఆ 7నెలల 10రోజుల్లో 12 లక్షల కోట్లకుపైగా పన్ను జమ అయింది. ఇందులో రూ.5 లక్షల కోట్లకు పైగా కార్పొరేట్ పన్ను, రూ.6.50 లక్షల కోట్లకు పైగా నాన్‌కార్పొరేట్ పన్నులు ఉన్నాయి. ఈ సంవత్సరం ప్రభుత్వ ఖజానాలో ఎన్ని రూపాయలు జమ అయ్యాయో తెలుసుకుందాం. ఈయేడాది పన్ను వసూళ్లు 15శాతానికిపైగా పెరిగాయి. ఈ సంవత్సరం ఏప్రిల్ 1, నవంబర్ 10మధ్య, భారతదేశంలో నికర ప్రత్యక్షపన్ను వసూళ్లు 15.41శాతం పెరిగాయి. అంటే, ఇది 12.11 లక్షల కోట్ల రూపాయలకు చేరుకుంది. సెంట్రల్‌బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ టాక్సెస్ (సిబిడిటి) అందించిన సమాచారం ప్రకారం, ఇందులో నికర కార్పొరేట్ పన్ను రూ. 5.10 లక్షల కోట్లు. అలాగే నాన్‌కార్పొరేట్ పన్ను రూ. 6.62 లక్షల కోట్లు. అంటే వ్యక్తులు, హెచ్‌యుఎఫ్‌లు, సంస్థలు చెల్లించే




పన్నులు ఉన్నాయి. గణాంకాల ప్రకారం, ఏప్రిల్ నుండి నవంబర్ 10 వరకు స్థూల ప్రత్యక్ష పన్ను వసూళ్లు 21.20 శాతం పెరిగి రూ.15.02 లక్షల కోట్లకు చేరుకున్నాయి. ఈ కాలంలో రూ.2.92 లక్షల కోట్ల రీఫండ్‌లను ప్రకటించారు. ఇది ఏడాది క్రితం కంటే 53 శాతం ఎక్కువ. రీఫండ్‌ల కోసం సర్దుబాటు చేసిన తర్వాత, నికర ప్రత్యక్ష పన్ను వసూళ్లు (కార్పొరేట్, నాన్‌కార్పొరేట్, ఇతర పన్నులతో కలిపి) దాదాపు రూ. 12.11 లక్షల కోట్లు. 10.49 లక్షల కోట్లు అంటే గత ఆర్థిక సంవత్సరం కంటే 15.41 శాతం ఎక్కువ. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వం రూ. 22.12 లక్షల కోట్లు వసూలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. గత ఆర్థిక సంవత్సరం కంటే ఇది 13 శాతం ఎక్కువ. 2024 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కేంద్రం మొత్తం పన్ను ఆదాయాన్ని రూ.34.4 లక్షల కోట్లకు ప్రభుత్వం సవరించింది. ఇది 2024 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్ అంచనా కంటే దాదాపు 1 లక్ష కోట్ల రూపాయలు ఎక్కువ. 2025 ఆర్థిక సంవత్సరానికిగాను ప్రభుత్వం 11.7 శాతం పెరుగుదలతో 38.4 లక్షల కోట్ల బడ్జెట్‌ను రూపొందించింది. పన్నుల ద్వారా రాబడి లక్ష్యం ఆదాయపు పన్నులో 16.1 శాతం పెరుగుదలను నమోదు చేసింది.

# ఎలక్ట్రిక్ వాహనాల సేల్స్ రయ్..రయ్


**ముంబై, నవంబరు 16:** ఎలక్ట్రిక్ వాహనాలు భారత్‌మార్కెట్లో తమదైన ముద్ర వేయడం ప్రారంభించాయి. గత అక్టోబరులో పండుగ సీజన్‌లో ఎలక్ట్రిక్ వాహనాలు రికార్డుస్థాయిలో అమ్మకాలు జరిగాయి. ఎలక్ట్రిక్ స్కూటర్ లేదా మోటార్ సైకిల్ ఎలక్ట్రిక్ వాహనాలు భారత మార్కెట్లో తమదైన ముద్ర వేయటం ప్రారంభించాయి. గత అక్టోబర్‌లో పండుగ సీజన్‌లో ఎలక్ట్రిక్ వాహనాలు రికార్డుస్థాయిలో అమ్మకాలు, ఎలక్ట్రిక్ కార్ లేదా ట్రైసైకిల్, ఎలక్ట్రిక్ కమర్షియల్ బ్యాటరీతో నడిచే వాహనాలు విస్తృతంగా కొనుగోలు చేస్తున్నారు. అందుకే గత నెలలో దాదాపు 2.18 లక్షల ఎలక్ట్రిక్ వాహనాలు అమ్ముడయ్యాయి. గత నెలలో 1.39 లక్షల ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలు అమ్మకాలు అక్టోబర్ 2024లో, భారతదేశంలో ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాల విభాగంలో 1,39,159 వాహనాలు విక్రయాలు జరిగాయి. యేడాది క్రితం అక్టోబర్ 2023 లో విక్రయించిన 75,165 యూనిట్లతో పోలిస్తే ఇది 85 శాతం పెరిగింది. అదే సమయంలో సెప్టెంబర్ 2024లో భారత మార్కెట్లో 90 వేల ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలు విక్రయించారు. అంటే వారి విక్రయాల్లో నెలవారీ 55 శాతం పెరుగుదల భారతదేశంలో అత్యధిక సంఖ్యలో ఎలక్ట్రిక్ స్కూటర్లను విక్రయిస్తున్నాయి కంపెనీలు. గత నెలలో పండుగ సీజన్‌లో భారత మార్కెట్‌లో 67,171 ఎలక్ట్రిక్ త్రీవీలర్లు అమ్ముడయ్యాయి. ఇది ఏటా దాదాపు 18 శాతం పెరగడం గమనార్హం. అదే సమయంలో, నెలవారీ అమ్మకాలు దాదాపు 7 శాతం పెరిగాయి. ఈ యేడాది సెప్టెంబర్‌లో 62,899 ఎలక్ట్రిక్ త్రీవీలర్లు విక్రయించబడ్డాయి. గత అక్టోబర్‌లో భారతదేశంలో 864 ఎలక్ట్రిక్ వాణిజ్య వాహనాలు విక్రయాలు జరిగాయి. ఇది ఏటా 50 శాతం పెరుగుదల. అదే సమయంలో, నెలవారీ అమ్మకాలు 1 శాతం పెరిగాయి. గత నెలలో భారత మార్కెట్లో 10,609 ఎలక్ట్రిక్ కార్లు అమ్ముడయ్యాయి. అక్టోబర్ 2023లో 7626 యూనిట్ల కంటే ఇది 39 శాతం ఎక్కువ. అదే సమయంలో సెప్టెంబర్‌లో కేవలం 5,873 ఎలక్ట్రిక్ కార్లు విక్రయించగా, గత నెలలో ఎలక్ట్రిక్ కార్ల అమ్మకాలు దాదాపు 81 శాతం పెరిగాయి.




## వాణిజ్యం

# వెయ్యి మందికి జనరల్ మోటార్స్ ఉద్వాసన

**న్యూఢిల్లీ, నవంబరు 16:** ప్రముఖ కార్ల తయారీ సంస్థ జనరల్ మోటార్స్ ప్రపంచవ్యాప్తంగా దాదాపు 1,000 మంది ఉద్యోగుల నుండి తొలగించబడింది. ఉద్యోగాల కోటను ధ్రువ పరుస్తూ జనరల్ మోటార్స్ ప్రకటన విడుదల చేసింది. కంపెనీ కార్యకలాపాలను క్రమబద్ధీకరించేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఉంది. విద్యుత్ వాహనాల వృద్ధి కొనసాగుతుండడంతో ఈ అదనపు పెట్టుబడులు అవసరం. ఈ నేపథ్యంలో ఖర్చులు తగ్గించేందుకు కంపెనీ ప్రయత్నించిందని స్పష్టం చేసింది. భవిష్యత్తులో విద్యుత్ వాహనాలకు భారీ గిరాకీ ఏర్పడనుంది. వాటి తయారీ, వాడే సాఫ్ట్‌వేర్‌కు అధికంగా ఖర్చు చేయాల్సి ఉంటుంది. వచ్చే ఏడాదిలోపు కంపెనీ వ్యయాలను రెండు బిలియన్ డాలర్లు (రూ.16,884 కోట్లు) నుంచి నాలుగు బిలియన్ డాలర్లు(రూ.33,768 కోట్లు) వరకు తగ్గించుకోవాలని నిర్ణయించుకున్నాం. ఈ పోటీలో గెలవాలంటే వేగంగా వాటిని అమలు చేయాలి. నిర్వహణ వ్యయాలను తగ్గించుకుని, సామర్థ్యాల వినియోగాన్ని పెంచుకోవాలి. ఖర్చుల తగ్గింపులో భాగంగానే ఉద్యోగుల తొలగింపు నిర్ణయం తీసుకున్నాం అని కంపెనీ ప్రకటనలో విడుదల చేసింది. ఆగస్టులో ఉద్యోగుల క్రమబద్ధీకరణ పేరుతో సాఫ్ట్‌వేర్‌తో పనిచేసే 1,000 కంటే ఎక్కువ మంది సిబ్బందిని గతంలో జనరల్ మోటార్లు తొలగించారు. సెప్టెంబర్‌లో కాన్సాస్ తయారీ కర్మాగారంలో దాదాపు 1,700 మంది ఉద్యోగులకు లేఆఫ్స్ ప్రకటించింది. 2023లో దాదాపు ఐదుమంది ఉద్యోగులను తొలగించారు.



**వాషింగ్టన్, నవంబరు 16:** చాటీపీటీని మాతృసంస్థ ఓపెన్ ఏఐ (ఓపెన్ అల్) సీఈఓ శామ్ ఆల్ట్‌మన్ (సామ్ ఆల్ట్‌మన్)పై దావా వేసిన టెస్లా అధినేత ఎలాన్ మాస్క్ తాజాగా అందులోకి మైక్రోసాఫ్ట్‌ను లాగారు. గతంలో దావా వేసి

# మైక్రోసాఫ్ట్‌ను టార్గెట్ చేసిన మస్క్..

ఉపసంహరించుకున్న ఆయన తాజాగా మైక్రోసాఫ్ట్ పేరు కూడా జోడించి మరోసారి దావావేసినట్లు. ఈ మేరకు కథనాలు వెలువడుతున్నాయి. ఏఐ మార్కెట్లో గుత్తాధిపత్యం సాధించేందుకు మైక్రోసాఫ్ట్, ఓపెన్ ఏఐ రెండు కంపెనీలు ప్రయత్నిస్తున్నాయి. మైక్రోసాఫ్ట్‌తో పాటు లింక్ సహ వ్యవస్థాపకుడు రీడ్ హాఫ్‌మన్, ఓపెన్ ఉఐ మాజీ బోర్డ్ మెంబర్, మైక్రోసాఫ్ట్ పీవీ డీ టెంపుల్‌టన్ పేర్లు చూపిస్తున్నాయి. 2022 నవంబరులో వచ్చిన ఓపెన్ ఏఐకి చెందిన చాట్‌జీపీటీ ఆరు నెలల్లోనే ప్రపంచవ్యాప్తంగా అత్యంత ఆదరణ సంపాదించిన సంగతి తెలిసిందే. అయితే, 2015లో ఓపెన్ ఏఐను శామ్ అలమన్ బృందం స్థాపించినప్పుడు మాస్క్ అందులో పెట్టుబడులు పెట్టారు. 2018లో కంపెనీని వీడారు. ఆ తర్వాత 2019లో మైక్రోసాఫ్ట్ ఓపెన్ ఏఐలో 14 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టింది. ఈ మార్చి యేడాదిలో తొలిసారిగా శామ్ ఆల్ట్‌మాన్‌పై మాస్క్ దావా వేశారు. కంపెనీ స్థాపించినప్పుడు రాసుకున్న ఒప్పందాలను ఉల్లంఘిస్తున్నారంటూ అందులో భాగంగా జూన్‌లో ఆ దావాను ఉపసంహరించుకున్నారు. తాజాగా మరోసారి ఆ దావాను ప్రారంభించారు. మైక్రోసాఫ్ట్ పేరును కూడా చేర్చారు. ఈ రెండు కంపెనీలు పరస్పర ఒప్పందాలతో ఏఐ రంగంలో పోటీ లేకుండా చేయాలని చూస్తున్నాయి. దీంతో ఇతర కంపెనీలకు నిధులు కూడా రావడం లేదని తెలుస్తోంది. తన సొంత ఏఐ సంస్థ ఎక్స్‌ప్రెస్‌ఏఐకి కూడా నిధులు లభించడం కష్టంగా మారిందని తెలిసింది. ఈ యేడాది అక్టోబర్‌లో ఓపెన్ ఏఐ 6.6 బిలియన్ డాలర్ల నిధులు అందుకోగా మాస్క్ తన ఎక్స్ ఏఐకు ఈ యేడాది మార్చిలో 6 బిలియన్ డాలర్ల సొంత నిధులను సమకూర్చారు.



**న్యూఢిల్లీ, నవంబరు 16:** అంతర్జాతీయ బ్రోకరేజీసంస్థ సీఎల్ఎస్ఏ భారత్‌లో పెట్టుబడులు పెంచేందుకు ఆసక్తి చూపుతోంది. అక్టోబర్‌లో చైనా మార్కెట్లో దాదాపు ఐదు శాతం ఇన్వెస్ట్‌మెంట్ పెంచినట్లు కంపెనీ ప్రకటించింది. అదే సమయంలో భారత్‌లో 20 శాతంగా ఉన్న పెట్టుబడు

# భారత్‌లో సిఎల్ఎస్ఎ పెట్టుబడులు

లను 10 శాతం తగ్గించింది. కానీ రానున్న రోజుల్లో భారత్‌లో తిరిగి పెట్టుబడులను పెంచబోతున్నట్లు సీఎల్ఎస్ఏ ఊహించింది. అమెరికాఅధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ విజయం సాధించడంతో అమెరికాచైనా వాణిజ్య సంబంధాలు పరిమితంగానే ఉంటాయని సీఎస్ఎస్ఏ అంచనా వేస్తుంది. దాంతో చైనాకు ఇబ్బందులు తప్పవనే వాదనలున్నాయి. కాబట్టి చైనాలో పెట్టుబడులు పెట్టడానికి అంతగా ఆసక్తి చూపించడం లేదు. చైనా ఆర్థిక వృద్ధిలో ఎగుమతులే ప్రధానపాత్ర పోషిస్తాయి. అలాంటిది ట్రంప్ రాకతో వీటిపై తీవ్ర ప్రభావం పడుతుందని సీఎల్ఎస్ఏఏ విశ్లేషిస్తుంది. అమెరికా-చైనాల మధ్య వాణిజ్య యుద్ధం తీవ్రతరం కావొచ్చనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. దానితో అక్కడి కంటే మెరుగైన ఆర్థిక వాతావరణ పరిస్థితులు భారత్వపు సీఎల్ఎస్ఏ మొగ్గు చూపుతుంది. ఇటీవలి కాలంలో విదేశీ మదుపర్లు భారత స్టాక్ మార్కెట్ల నుంచి రోజు సరాసరి రూ.3000 కోట్లు ఉపసంహరించుకుంటున్నారు. గత నెల నుంచి దాదాపు రూ.1.14 లక్షల కోట్ల పెట్టుబడులను వెనక్కి తీసుకున్నారు. ఈ నేపథ్యంలో భారత మార్కెట్లు కొంత ఆకర్షణీయంగా కనిపిస్తున్నాయి. ఇది సీఎల్ఎస్ఏ వంటి పెట్టుబడిదారులు భారత మార్కెట్ పై ఆసక్తి చూపేందుకు అవకాశం కల్పిస్తారని నిపుణులు అంచనా వేస్తున్నారు.



**ముంబై, నవంబరు 16:** దేశవ్యాప్తంగా పండుగల సీజన్‌లో వాహనాల అమ్మకాలు జోరుగా సాగాయి. ఈ యేడాది 42 రోజులపాటు సాగిన ఫెస్టివల్ పీరియడ్‌లో అన్ని విభాగాల్లో కలిపి ఏకంగా 11.76శాతం వృద్ధితో 42,88,248 యూనిట్లు రోడ్డెక్కాయి. పండుగల సీజన్‌లో కస్టమర్లకు చేరిన వాహనాల సంఖ్య 3837,040 యూనిట్లు, పెడరేషన్ ఆఫ్ ఆటోమొబైల్ డీలర్స్ అసోసియేషన్స్ (ఎస్ఏడీఏ) ప్రకారం, ఒడిశాలో తుఫాను, దక్షిణాదిన

# పండుగల్లో 42,88,248 వెహికిల్ సేల్స్

అకాల వర్షాలతో పరిశ్రమల అంచనాలను చేరుకోలేక పోయింది. అన్నీ అనుకూలిస్తే పండుగల సీజన్‌లో పరిశ్రమ 45 లక్షల యూనిట్ల మార్కును చేరుకుంటుందని భావించింది. కాగా, ఈ ఏడాది పండుగల సీజన్‌లో సాక్షియంజర్ వాహనాల రిటైల్ విక్రయాలు 7 శాతం పెరిగి 6,03,009 యూనిట్లు నమోదయ్యాయి. బలమైన గ్రామీణ డిమాండ్ నేపథ్యంలో టూవీలర్స్ అమ్మకాలు 14 శాతం దూసుకెళ్లి 33,11,325 యూనిట్లను తాకాయి. వాణిజ్య వాహనాల రిటైల్ సేల్స్ ఒకశాతం పెరిగి 1,28,738 యూనిట్లు, త్రిచక్ర వాహనాలు 7 శాతం అధికమై 1,59,960 యూనిట్లకు ఎగశాయి. ట్రాక్టర్ల విక్రయాలు 2 కాలం క్షీణించి 85,216 యూనిట్లకు పడిపోయాయి అని ఫెడరేషన్ వివరించింది. క్యాలెండర్ సంవత్సరం ముగియడానికి ఇంకా ఒకటిన్నర నెలలు మిగిలి ఉన్నందున 2024 స్టాకు విక్రయించడంపై దృష్టి పెట్టాలని తయారీ సంస్థలను ఏడీఏ కోరింది.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.